




తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త








epaper.vaartha.com WWW.VAARTHA.COM గుంటూరు fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

15-2-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 15 పేజీలు: 12 వెల: 6.50



కరోనా కలవరపెట్టినా.. వరదలు వణికించినా.. ఎక్కడా తలొగ్గక.. ఆదివారమైనా, పండగైనా, సెలవైనా తొలి కోడి కూయకముందే, తూర్పు తెలవారకముందే, చిక్కటి చిరునవ్వుతో అవ్వా తాతలను, అక్క చెల్లెమ్మలను, అన్నదమ్ములను ఆప్యాయంగా పలకరించి, ఠంఛన్‌గా పెన్షన్లు అందించడంతో పాటు.. జగనన్న ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలబడి లంచాలు, వివక్షకు తావులేకుండా ప్రభుత్వ సేవలందిస్తున్న నిస్వార్థ సేవా సైనికులైన వాలంటీర్లను అభినందిస్తూ, ఇదే స్ఫూర్తితో నిరంతరం వారు సేవలు కొనసాగించేలా ప్రోత్సహిస్తూ అందిస్తున్న చిరు సత్కారం..

వరుసగా 4వ ఏడాది..

## వాలంటీర్లకు అభినందన..

ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డుల ప్రదానం.. రాష్ట్రవ్యాప్తంగా 7 రోజులపాటు జరిగే ఈ పురస్కారాల ప్రదాన కార్యక్రమాన్ని నేడు గుంటూరు జిల్లా, ఫిరంగిపురం లో లాంఛనంగా ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

పేదలకు మంచి చేసే యజ్ఞంలో వాలంటీర్ల సేవలు చిరకాలం కొనసాగేలా వారిని మరింతగా ప్రోత్సహిస్తూ ఇప్పటివరకు ఇస్తున్న నగదు పురస్కారాల మొత్తాన్ని మరింత పెంచి అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..

| కేటగిరీ | ఇప్పటివరకు మనం అందించింది (రూ.లలో) | ఇప్పుడు పెంచి ఇస్తున్నది (రూ.లలో) |
|---|---|---|
| సేవా వజ్ర | 30,000 | 45,000 |
| సేవా రత్న | 20,000 | 30,000 |
| సేవా మిత్ర | 10,000 | 15,000 |



రాష్ట్రవ్యాప్తంగా
2,55,464 మందికి
మొత్తంగా రూ.392.05 కోట్లు
నగదు పురస్కారాలు..

దీంతో పాటు.. వైఎస్సార్ పెన్షన్ కానుక, ఆసరా తదితర పథకాల లబ్ధిదారుల మనోభావాల సేకరణలో ప్రతిభ కనబర్చిన 997 మంది వాలంటీర్లకు జిల్లా కలెక్టర్ల నేతృత్వంలోని కమిటీల ద్వారా పారదర్శకంగా ఎంపిక చేసి ప్రత్యేకంగా నగదు బహుమతులు.. మండల/పట్టణ/మున్సిపల్ కార్పొరేషన్ స్థాయిలో ఒక్కొక్కరికి రూ. 15వేలు, నియోజకవర్గ స్థాయిలో రూ. 20వేలు, జిల్లా స్థాయిలో రూ. 25వేలు చొప్పున మొత్తంగా రూ.1.61 కోట్లు ప్రత్యేక నగదు పురస్కారాలు అందజేత..








### శభాష్ వాలంటీర్

పేదల పక్షాన నిలబడి వారి ముఖాల్లో చిరునవ్వులు కలకాలం నిలిచేలా పునరంకితమవుతూ..

- లంచాలకు, వివక్షకు తావు లేకుండా డెలివరీ మెకానిజంలో భాగమైనందుకు, వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు పారదర్శకంగా ఎంపికైన లబ్ధిదారులకు తోడుగా ఉంటూ, సహాయకారిగా వ్యవహరిస్తున్నందుకు..
- తమ పరిధిలోని 50/100 కుటుంబాలకు చేదోడు వాదోడుగా నిలుస్తున్నందుకు.. గ్రామ/వార్డు సచివాలయాలకు, ప్రజలకు మధ్య మంచి సంధానకర్తలుగా వ్యవహరిస్తున్నందుకు..
- కోడి కూయకముందే ఇంటి తలుపు తట్టి, చిరునవ్వుతో గుడ్ మార్నింగ్ చెప్పి మరీ ఠంఛన్ గా పింఛన్లు ప్రతి నెల ఒకటో తారీఖునే అందిస్తున్నందుకు..
- పెన్షన్లతో పాటు రేషన్ డెలివరీ, రైస్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, ఇళ్ళ పట్టాలతో సహా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులందరికీ గ్రామ, వార్డు సచివాలయాల సహకారంతో నిర్దిష్ట కాల పరిమితిలో అందేందుకు సహాయపడుతున్నందుకు..
- వరదలు, విపత్తులు, ప్రమాదాల సమయంలో సహాయ కార్యక్రమాలలో పాల్గొని ప్రజలను ఆదుకోవడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు మరియు 'దిశ' వంటి ముఖ్యమైన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించినందుకు..
- జగనన్న సంక్షేమ క్యాలెండర్ ను అనుసరించి ఎప్పుడు ఏ పథకం అమలవుతుందో ప్రజల దగ్గరకు వెళ్లి వివరించి అవసరమైతే దగ్గరుండి మరీ దరఖాస్తు చేయించే సేవా సైనికులైనందుకు..

### సేవా సైన్యానికి సలాం..

కవిడ్ పంచవత్సర కాలంగా నిరంతరాయంగా సేవలందిస్తున్న వాలంటీర్లకు, వారు అందించిన సేవల ఆధారంగా 3 కేటగిరీల్లో పురస్కారాలు..

అవినీతికి తావులేకపోవడం, సచ్ఛీలత, ఇంటింటి సర్వే, హాజరు ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్నామని తెలియజేయడం, యాప్‌ల వినియోగం, నవరత్నాల అమల్లో భాగస్వామ్యం, రేషన్ డెలివరీ, పెన్షన్ / రైస్ / ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు చేయించడం, ప్రజలకు అన్ని రకాలుగా సహాయం అందించడం తదితర అంశాల్లో పనితీరు ప్రామాణికంగా అవార్డులకు ఎంపిక..



**'సేవా వజ్ర'**

సర్టిఫికెట్, శాలువా, బ్యాడ్జ్, మెడల్‌తో పాటు రూ. 45,000 నగదు బహుమతి..

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అత్యుత్తమ ర్యాంకు సాధించిన మొదటి ఐదుగురు వాలంటీర్లకు..
175 నియోజకవర్గాలలో 875 మంది వాలంటీర్లకు "సేవా వజ్ర" పురస్కారాల ప్రదానం..



**'సేవా రత్న'**

సర్టిఫికెట్, శాలువా, బ్యాడ్జ్, మెడల్‌తో పాటు రూ. 30,000 నగదు బహుమతి..

ప్రతి మండలం/మున్సిపాలిటీ పరిధిలో 5 మంది చొప్పున, మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో 10 మంది చొప్పున టాప్ 1 ర్యాంకు సాధించిన వాలంటీర్లకు..
మొత్తంగా 4,150 మందికి "సేవా రత్న" పురస్కారాల ప్రదానం..



**'సేవా మిత్ర'**

సర్టిఫికెట్, శాలువా, బ్యాడ్జ్ తో పాటు రూ.15,000 నగదు బహుమతి..

రాష్ట్రవ్యాప్తంగా ఏడాది పాటు ఎటువంటి ఫిర్యాదులు, వివాదాలు లేకుండా పని చేసిన 2,50,439 మంది వాలంటీర్లకు.. "సేవా మిత్ర" పురస్కారాల ప్రదానం..

శ్రీ. ఆదిమూలపు సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి

శ్రీ. బూడి ముత్యాల నాయుడు, ఉప ముఖ్య మంత్రి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి

గమనిక : గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి "వాలంటీర్లకు అభినందన" కార్యక్రమాన్ని 15 ఫిబ్రవరి, 2024 సాయంత్రం 3 గంటలకు గుంటూరు జిల్లా, ఫిరంగిపురంలో లాంఛనంగా ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు.

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



బుధవారం రాజ్యసభకు నామినేషన్ పత్రాలు దాఖలు చేస్తున్న సోనియాగాంధీ

## సినిమా పిచ్చి జగన్‌కి బాగా ఎక్కువైంది..

>> పరిస్థితి లేదని, కలుషిత నీరు తాగి ఇద్దరు మృతి చెందడంతో పాటు వందలాది అస్వస్థతు పాలయ్యారని వ్యాఖ్యానించారు. అయినా దున్నపోతు లాంటి జగన్ ప్రభుత్వం స్పందించలేదని, ఇప్పటి వరకు దీనిపై సమీక్ష నిర్వహించలేదని విమర్శించారు. చంద్రబాబు నాటిన తులసి మొక్క అని సాక్షాత్తు గతంలో జగనే మహా నాడులో ప్రకటించిన ఇప్పటి ఆరోగ్యశాఖా మంత్రి సురేశ్ జగన్ పెంచిన గంజాయి మొక్కగా ఎలా మారారో చెప్పాలని లోకేష్ డిమాండ్ చేశారు. ఐపీఎల్ టీమ్ పెడతామని జగన్ అంటున్నారని, దాని పేరు కోడికత్తి వారియర్స్ అని సెటైర్ వేశారు. ఈ టీమ్‌లో ప్లేయర్లుగా ఆల్ రౌండర్ అవినాష్ రెడ్డి, బెట్టింగ్ స్టార్ అనిల్ యాదవ్, అర గంట స్టార్ అంబటి రాంబాబు, గంట స్టార్ అవంతి శ్రీనివాస్, సీనియర్ బ్యాట్స్ మెన్ గోరంట్ల మాధవ్, రీల్ స్టార్ మార్గాని భరత్, బూతుల స్టార్ కొడాలి నాని, కమెడియన్ బియ్యపు మధుసూదన్ రెడ్డి ఉంటారని ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. 31 మంది ఎంపీలున్నప్పటికీ ప్రత్యేక హోదా గురించి జగన్ అండ్ కో వత్తిడి తీసుకు రాలేదు సరికదా కేంద్రం వద్ద రాష్ట్రం పరువు తీసేశారని విమర్శించారు. సాధికార యాత్ర చేస్తున్న వైసీపీలోనే సామాజిక న్యాయం లేదని ఆక్షేపించారు. ఇప్పటి వరకు 63 మంది ఎమ్మెల్యేలను మార్చారని 16 మంది ఎంపీలను ట్రాన్స్ ఫర్ చేశారని వ్యాఖ్యానిస్తూ వీరిలో 90 శాతం మంది ఎస్సీలు, బీసీలే ఉన్నారని లోకేష్ ఉదహరించారు. ఈ నేపథ్యంలో జయహో నినాదంతో బీసీలంతా ఏకమై జగన్‌ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. ప్రజల కష్టాలను తీర్చే బాధ్యత టీడీపీ-జనసేన కూటమి తీసుకుంటుందని, కాబట్టే చంద్రబాబు-పవన్ ఉమ్మడిగా సూపర్ సిక్స్ ప్రకటించారని పేర్కొన్నారు. అధికారంలోకి రాగానే యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, అప్పటి వరకు మూడు వేల రూపాయలు భృతిగా ఇస్తామని లోకేష్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. జగన్‌ని ఉత్తరాంధ్రకి పట్టిన దరిద్రంగా లోకేష్ అభివర్ణించారు. విశాఖలో ఐదు వందల కోట్లతో ప్యాలెస్ కట్టుకున్న జగన్ విశాఖ రైల్వే జోన్‌కి కావాల్సిన భూముల్ని కేటాయించలేదని అని ప్రశ్నించారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తు ంటే జగన్ సర్కార్ చోద్యం చూస్తోందని ఆక్షేపిస్తూ అధికారంలోకి రాగానే తమ ప్రభుత్వం విశాఖ ఉక్కును కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్ పోర్ట్, రామతీర్థ సాగర్ ప్రాజెక్ట్ పూర్తి చేస్తామని పాదయాత్రలో హామీ ఇచ్చిన జగన్ వాటిని ఎందుకు పూర్తి చెయ్యలేకపోయారని ప్రశ్నించారు. జిల్లాలోని ఒక్క సాగునీటి ప్రాజెక్టును కూడా పూర్తి చెయ్యలేదు సరికదా నదుల అనుసంధానం కూడా చెయ్యలేకపోయారని విమర్శించారు. పార్వతీపురాన్ని అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా చేర్చారని వ్యాఖ్యానిస్తూ ఎమ్మెల్యే అలజంగి జోగారావుకి అవినీతి జోగారావు అనే పేరు పెట్టాలేమోనని సెటైర్ వేశారు. జోగారావు ఎక్కడ భూమి కనిపించినా కబ్జా చేయడమే కాకుండా ఎక్కడ చెరువు కనిపిస్తే దానికి పత్రాలు సృష్టిస్తున్నారని, బెట్ సోర్టింగ్ ఉద్యోగాలను కూడా అమ్ముకుంటున్నారని ఆరోపించారు. అలజంగి జోగారావు చిన్న సైకో అని అభివర్ణించారు. ఏకంగా ఎమ్మెల్యో సంతకాన్నే జోగారావు ఫోర్జరీ చేస్తున్నారని ఆరోపిస్తూ, ఇలాంటి ఎమ్మెల్యేని తానెప్పుడూ చూడలేదని, అధికారంలోకి రాగానే విచారణ జరిపించి ఆ యా భూములను స్వాధీనం చేసుకోవడంతో పాటు పేద ప్రజలకు ఇస్తామని పేర్కొన్నారు. చట్టాన్ని అతిక్రమించిన వారి పేర్లు రెడ్ బుక్‌లో రాసుకున్నానని, వారిని జైలుకి పంపడం ఖాయమని లోకేష్ ఈ సందర్భంగా హెచ్చరించారు. టీడీపీ నాయకులు ద్వారపురెడ్డి జగదీష్, బోనెల విజయచంద్ర, జనసేన సమన్వయకర్త మోహన్‌రావు, గుమ్మిడి సంధ్యా రాణి, జనసేన నాయకురాలు లోకం మాధవితో పాటు పలువురు టీడీపీ-జనసేన నాయకులు, కార్యక ర్తలు కూడా ఈ సభల్లో పాల్గొన్నారు.

# సహకార వ్యవస్థ పటిష్టం

>> బ్యాంకుల పోటీని తట్టుకునే స్థితిలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు, సహకార సంఘాలుండాలన్నారు. నాణ్యమైన రుణ సదుపాయం ఉంటే బ్యాంకులు బాగా వృద్ధి చెందుతాయన్నారు. మంచి ఎస్ఓపీలను పాటించే విధంగా చూడాలన్నారు. డీసీసీబీలు ఆర్థిక పరిపుష్ట ంగా ఉండటంతో పాటుగా తగిన రీతిలో అడ్వాన్సులు ఇచ్చ ్చ,రాబట్టుకునే దిశలో చర్యలు ఉండాలన్నారు. డీసీసీబీలు పటిష్టంగా ఉంటే, రైతులు మేలు పొందుతున్నారన్నారు. రుణాలపై కచ్చితమైన భద్రత ఉన్నందున మంచి మేలు జరుగుతుందన్నారు. డీసీసీబీలు లాభాల బాట పట్టేలా చూడాలన్నారు. బంగారంపై రుణాలపై కచ్చితంగా సహకార బ్యాంకులో భద్రత ఉంటుందనే నమ్మకం రైతుల్లో ఉండాలన్నారు. రైతులు, సహకార బ్యాంకులు పరస్పరం సమన్వయంతో వ్యవహరించాలన్నారు. రైతులు సహకార బ్యాంకులను ఓన్‌చేసుకుంటే అవి లాభాలు సాధిస్తాయన్నారు, రైతులకు మంచి అండగా ఉంటాయన్నారు. బంగారం రుణాలకు కీలకంగా వ్యవసాయ అవసరాలకు తీసుకునే లోన్లుకు సహకార బ్యాంకులు ఇవ్వాలన్నారు. తక్కువ వడ్డీకి బంగారు రుణాలు, గ్యారంటీ ఇస్తే రైతులు తమ ఇళ్ళకు అందుబాటులో ఉండే సహకార బ్యాంకులనే వినియోగించుకుంటారన్నారు. వ్యవసాయ రంగంలో మనం విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు. వీటి ద్వారా రైతులకు గతంలో ఎన్నడులేనిరీతిలో ప్రయోజనం జరుగుతుందన్నారు. ఈ కేంద్రాలతో సహకార వాణిజ్యం, అనుసంధానం కావాలన్నారు. అవినీతికి, సిఫార్సులకు ఆస్కారం లేకుండా కేంద్ర సహకార బ్యాంకుల కార్యకలపాలు జరగాలన్నారు. ఈ బ్యాంకులు నిబంధనలు పాటిస్తున్నారా ?,లేదా? అన్నది చాలా ముఖ్యమన్నారు. గత ప్రభుత్వాలు సహకార బ్యాంకింగ్ వ్యవస్థను నిర్వీర్యం చేసారన్నారు. మన ప్రభుత్వం ఆ పరిసి ్ధతుల్లో మార్పులు తీసుకుని వచ్చిం దన్నారు. పీఏసీఎస్‌లను మ్యాపింగ్ చేసి ఆ పపరిధిలోకి వచ్చే రైతు భరోసా కేంద్రాలను నిర్ణయించాలన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో బ్యాంకింగ్ కార్యకలాపాలను ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలతో నిర్వహించాలన్నారు. ఇప్పటికే రైతు భరోసా కేంద్రాలో ్ల బ్యాంకింగ్ కరస్పాండెంట్లు ఉన్నారన్నారు. వారు రైతులకు బ్యాంకులకు, రైతులకు మధ్య అనుసంధానకర్తలుగా ఉండాలన్నారు. అంతిమంగా ఆర్బీకెలు, రైతు భరోసా కేంద్రాల్లోని బ్యాంకింగ్ కరస్పాండెంట్లు రైతులకు మధ్య కీలక ప్రతినిధులుగా వ్యవహ రిస్తారన్నారు. ఈ వ్యవస్థ ఎలా ఉండాలనే దానిపై అధికారులు బ్యాంకింగ్ నిపుణులతో మాట్లాడి ఒక విధానాన్ని రూపొందించాలన్నారు. వ్యవసాయం ,అనుబంధ రంగాల్లో చేపడుతున్న కార్యక్రమాలకు దను ్నగా నిలిచే విధంగా పలుమార్గదర్శకాలను అధికారుల సమాచారాన్ని అనుసరించి ఈ సమావేశంలో సీఎం జగన్ సూచించారు. రైతు భరోసా కేంద్రాల కార్యక్రమాలకు ఆర్థికంగా అండగా నిలిచేలా డీసీసీబీల రుణప్రణాళికలు తయారు చేయాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ చేసే ఎంఎస్‌ఎంఈలకు దన్నుగా ఉండేలా రుణ కార్యక్రమాలు అమలు చేయాలన్నారు. వాణిజ్య బ్యాంకుల దీటుగా సహకార బ్యాం కులుండాలన్నారు. అడ్వాన్సులపై వడ్డీ రైతులకు అనుకూలరీతిలో ఉండే రీతిలో చర్యలు తీసుకోవా లన్నారు. ఇదే సందర్భంలో డిపాజిట్లుపై వాణిజ్యబ్యాంకులకన్నా అధిక వడ్డీ ఇస్తున్న అంశాన్ని బ్యాంకు ఖాతాదారులకు తెలియాలన్నారు.

## ఆటో, కారు ఢీ: ముగ్గురు మృతి

>> కూలి పనులకు పోయి సాయంత్ర తిరిగి ఇంటికి వస్తుండగా వెనుక నుండి వస్తున్న కారు ఢీకొట్టడంతో రోడ్డు మార్జిన్‌లోకి ఫల్టీలు కొట్టుకుంటూ కాలువపై ఆటో పడిపోగా అందులో ప్రయాణిస్తున ఆటో డ్రైవర్‌తో సహా ముగ్గరు మృతి చెందగా మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. అద్దంకి-నార్కెట్‌పల్లి రహదారిలో బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం ఏల్చూరు సమీపంలో బుధవారం సాయంత్రం ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ షేక్ అబ్దుల్ (50), గండుమల్లి వెంకాయమ్మ(62), షేక్ మౌలమ్మ(70) మృత్యువాత బడ్డారు. వివరాలలోకి వెళితే ఏల్చూరు గ్రామానికి చెందిన షేక్ అబ్దుల్లా తన ఆటోలో 8 మంది మహిళలను మిర్చికోతలకు ఉదయం కొమ్మాలపాడు తీసుకుని పోయి సాయంత్రం 5.30 గంటల వరకు పనులు చేసి తిరిగి కూలీలను ఇంటికి తీసుకు వస్తుండగా చెన్నై నుండి పిడుగురాళ్ల వస్తున్న వాహనం ఏల్చూరు సమీపంలో ఆటోను వెనుకనుండి బలంగా ఢీకొట్టడంతో ఆటో సినీ పక్కిలో ఫల్టీలు కొట్టి ప్రమాదానికి గురైంది. ఆటోలోని కూలీలు రోడ్డు మార్జిన్ లో చెల్లా చెదురుగా పడిపోయారు. ఆటోలో ఏల్చూరు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ అబ్దుల్, కూలీలు గండుమల్లి వెంకాయమ్మ, మౌలమ్మ, సన్నెగంటి అంజమ్మ, తిరుపతమ్మ, నాదెండ్ల సీతారత్నం, పరిటాల సాంబులు, మార్టూరు లక్ష్మి ప్రమాదానికి గురికాగా క్షతగాత్రులను నరసరావుపేట వైద్యశాలకు తరలిస్తుండగా ఆటో డ్రైవర్ షేక్ అబ్దుల్, కూలీలు వెంకాయమ్మ, మౌలమ్మ కన్నుమూశారు. బాదిత కుటుంభ సభ్యుల పిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని ప్రమాదానికి కారణమైన కారును అదుపులోకి తీసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ నరసింహా రావు తెలిపారు.

గ్రామ, వార్డు సచివాలయ

సిబ్బంది ఎన్నికల విధులకు

## సిఇసి ఓకే

>> ఇందుకు సంబంధించి ఈసీ లేక రాసింది. బీఎల్‌వోలుగా పనిచేసిన సిబ్బందిని మాత్రం పోలింగ్ విధుల్లోకి తీసుకోవద్దని తెలిపింది. వారికి పోలింగ్‌రోజున ఇతర పనులు అప్పగించేలా ఉత్తర్వులు ఇవ్వాలని పేర్కొంది. వాలం టీర్లకు ఎట్టి పరిస్థితులలో అభ్యర్థులకు పోలింగ్ ఏజెంట్లుగాను అనుమతించవద్దని తెలిపింది. ఈసీ ఆదేశాలను ఉటంకిస్తూ సీఈవో జిల్లా కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులకు లేఖ రాసారు.

## రెబల్ ఎమ్మెల్యేలకు మళ్లీ స్పీకర్ నోటీసులు

>> రావాలని టీడీపీ రెబల్ ఎమ్మెల్యేలు వల్లభనేని వంశీ మోహన్ కరణం బలరాం. వాసుపల్లి గణేష్ మద్దాలి గిరికి నోటీసులు ఇచ్చారు. విచారణకు పిలిచినట్లు పిటిషనర్ టీడీఎల్పీవిప్ స్వామికి ఇంటిమేట్ చేసింది. స్పీకర్ పేషీ విచారణ సమయంలో హాజరు కావాలని స్వామికి సూచించారు. మరో వైపు టీడీపీ రెబెల్ ఎమ్మెల్యేలను మూడోసారి విచారణకు పిలిచారు స్పీకర్ తమ్మినేని ఇక వైసీపీ రెబెల్ ఎమ్మెల్యేల అనర్హతపై ఇప్పటికే మూడు సార్లు విచారణ కొనసాగింది. మరోవైపు ఇప్పటికే రెండు సార్లు స్పీకర్ ఎదుట హాజరయ్యారు వైసీపీ రెబెల్ ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి ఒక్కసారి హాజరయ్యారు. రెబెల్ ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్, ఉండవల్లి శ్రీదేవి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి అసలు ఇప్పటి వరకు విచారణకు హాజరుకాలేదు. వల్లభనేని వంశీ మోహన్ కరణం బలరాం, మద్దాలి గిరి కాగా, ఈ నెల 12న విచారణకు రావాలని ఇంతకు ముందు స్పీకర్ నోటీసులు జారీ చేయగా వ్యక్తిగత కారణాలతో హాజరు కాలేకపోతున్నామని స్పీకర్‌కు వైసీపీ రెబల్ ఎమ్మెల్యేలు లేఖ పంపిన విషయం విదితమే కాగా రేపు స్పీకర్ ఎదుట హాజరు కావాలని ఫిరాయింపు ఎమ్మెల్యేలకు అసెంబ్లీ అధికారులు లేఖలు పంపారు.

### వారం - వర్జ్యం

తేది : 15-02-2024, గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
షష్టి ఉ.10.13, అశ్విని ఉ.9.25
వ.సా.6.45-8.19, దు.ఉ.10.34-11.20
2) మ.3.11-3.57, ధనిష్ఠ కార్తె
శుభసమయం ఉ.5.00-6.10
రాహుకాలం-మ.1.30-3.00 వరకు

### వారఫలం

మేషం : ఉద్యోగులకు అనుకూలంగా వుంటుంది. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

వృషభం : ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

మిథునం : ఉద్యోగులకు మంచి గుర్తింపు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

కర్కాటకం : కొత్త వ్యక్తులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

సింహం : బంధువులలో ఏర్పడిన మాట పట్టింపులు తొలగుతాయి. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.

కన్య : ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుంటుంది. ఉద్యోగాలలో ఏర్పడిన చికాకులు తొలగును.

తుల : కొత్త పనులు ప్రారంభించి సకాలంలో పూర్తి చేస్తారు. సంఘంలో ఆదరణ పొందుతారు.

వృశ్చికం : పాత బాకీలు వసూలవుతాయి. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

ధనుస్సు : ముఖ్యమైన వ్యవహారాలు నిదానంగా సాగుతాయి. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

మకరం : అంతా అనుకూలంగా వుంటుంది. శ్రమ పెరుగుతుంది. వాహనయోగం.

కుంభం : సేవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

మీనం : సంతానం నుండి సహాయ సహకారాలు అందుతాయి. ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కొం. హైదరాబాద్

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:14/02/24

DAY - SINGAM SERIES Dr No:226
1st Prize Rs.100000/- 254349
2nd Prize Rs.7000/- 02324
3rd Prize Rs.3500/-
03121 11070 34354 41346 68928
72857 76839 78171 91086 98251
4th Prize Rs.200/-
0875 1329 2150 2600 4025 5687 8029
9016 9101 9342
5th Prize Rs.100/-
2159 2644 3364 3836 4442 4598 5021
5796 6053 9020
6th Prize Rs.50/-
0127 1646 2925 4172 5849 7318 8740
0142 1683 2927 4181 5885 7077 8850
0233 1849 3098 4221 5993 7352 9329
0373 1886 3433 4288 6136 7400 9334
0792 1933 3498 4472 6198 7446 9588
1037 2005 3589 4500 6350 7483 9781
1247 2058 3599 4505 6387 7618 9810
1250 2097 3640 4808 6567 7677 9859
1275 2101 3900 4943 6759 7715 9863
1276 2119 3947 5488 6774 7731 9971
1372 2214 3959 5513 6795 7810
1421 2416 3969 5516 6869 7821
1446 2573 3970 5827 6935 8072
1531 2607 3979 5834 6980 8201
1607 2706 4101 5836 6986 8438

DAY - KUIL SERIES Dr No:226
1st Prize Rs.100000/- 533608
2nd Prize Rs.7000/- 98610
3rd Prize Rs.3500/-
02590 21101 26440 44375 45190
52932 62789 63091 71265 80795
4th Prize Rs.200/-
0122 0613 0938 4276 4498 4632 5245
5880 7142 7198
5th Prize Rs.100/-
1732 1786 2843 5080 5125 5660 7971
8135 8186 9367
6th Prize Rs.50/-
0172 2078 4268 5481 6693 8117 9316
0336 2101 4269 5497 6971 8245 9471
0356 2158 4419 5616 7057 8317 9486
0451 2220 4438 5728 7149 8350 9499
0458 2251 4552 5776 7155 8384 9535
0579 2372 4669 5782 7258 8528 9550
0793 2452 4752 6210 7328 8573 9666
1056 2681 5048 6227 7435 8623 9753
1212 3016 5069 6340 7529 8694 9899
1426 3174 5115 6378 7617 8772 9910
1533 3345 5139 6406 7692 8822
1576 3459 5191 6470 7717 8825
1708 3706 5357 6530 7776 8917
1710 3724 5453 6642 7876 9070
1730 4213 5469 6652 8098 9113

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:14/02/24

DAY - ROSA SERIES Dr No:226
1st Prize Rs.100000/- 898865
2nd Prize Rs.7000/- 87418
3rd Prize Rs.3500/-
03257 10603 23228 31329 36043
50723 55144 69577 84856 98243
4th Prize Rs.200/-
0579 1012 3638 4491 4650 4988 5453
7675 7823 8066
5th Prize Rs.100/-
1341 1526 2540 3037 3377 3963 4834
6471 7519 8749
6th Prize Rs.50/-
0180 1844 3495 4509 6713 7751 8972
0179 2260 3589 4772 6729 7977 9250
0338 2302 3665 4839 6793 8008 9261
0429 2413 3693 5108 6795 8077 9378
0686 2421 3779 5181 6811 8146 9500
0776 2470 3808 5325 6834 8237 9605
0816 2691 3879 5392 6905 8517 9606
1094 2742 3942 5575 7006 8562 9696
1117 2964 4024 5940 7097 8671 9762
1121 3002 4035 6118 7168 8708 9772
1505 3023 4044 6393 7180 8781
1589 3053 4059 6399 7215 8936
1616 3110 4236 6407 7339 8937
1671 3221 4446 6512 7669 8963
1722 3344 4498 6553 7703 8971

DAY - DEAR SERIES Dr No:226
1st Prize Rs.100000/- 986519
2nd Prize Rs.7000/- 08079
3rd Prize Rs.3500/-
21266 31350 41999 64579 72587
75705 78690 87264 94993 98056
4th Prize Rs.200/-
0392 1484 2604 3290 4041 4551 7086
7479 7914 9025
5th Prize Rs.100/-
1469 2423 3991 4152 4870 5924 6466
8200 8560 9683
6th Prize Rs.50/-
0045 1304 3284 4737 6394 7774 8889
0056 1381 3425 4739 6461 7822 9029
0246 1705 3550 4751 6491 7830 9187
0359 1836 3621 4856 6522 8050 9194
0362 1915 3693 4883 6788 8143 9208
0387 2072 3708 5202 6799 8286 9627
0450 2079 3861 5518 6946 8263 9743
0509 2227 4024 5530 7033 8273 9744
0628 2237 4093 5535 7177 8282 9865
0768 2277 4132 5853 7262 8483 9903
0814 2342 4138 5866 7308 8547
1026 2351 4409 6160 7519 8708
1032 2453 4471 6185 7559 8714
1055 2813 4587 6210 7635 8753
1133 2840 4727 6377 7710 8848

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:14/02/24

DAY - THANGAM SERIES Dr No:226
1st Prize Rs.100000/- 367172
2nd Prize Rs.7000/- 61386
3rd Prize Rs.3500/-
07487 27235 31231 39866 47632
48751 50059 51517 54926 72501
[illegible]

DAY - VAIRAM SERIES Dr No:85
1st Prize Rs.50000/- 725465
2nd Prize Rs.7000/- 65449
3rd Prize Rs.3500/-
13352 18544 24991 28284 35168
36295 47023 51864 65063 96859
[illegible]

VALLAKEERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:14/02/24

DAY - VALLAKEERAM SERIES Dr No:226
1st Prize Rs.50000/- 417415
2nd Prize Rs.7000/- 18608
3rd Prize Rs.3500/-
17542 20613 31598 48917 56838
72194 76640 80615 85816 98692
[illegible]

DAY - MANI SERIES Dr No:85
1st Prize Rs.50000/- 169872
2nd Prize Rs.7000/- 08199
3rd Prize Rs.3500/-
19074 25279 31313 55242 57484
58909 71159 86534 96197 98873
[illegible]

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:14/02/24

DAY - KUMARAN SERIES Dr No:226
1st Prize Rs.50000/- 624993
2nd Prize Rs.7000/- 74701
[illegible]

DAY - VISHNU SERIES Dr No:226
1st Prize Rs.50000/- 236132
2nd Prize Rs.7000/- 63984
[illegible]

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:14/02/24

DAY - SWARNALAXMI SERIES Dr No:226
1st Prize Rs.50000/- 940641
2nd Prize Rs.7000/- 61322
[illegible]

DAY - LION SERIES Dr No:85
1st Prize Rs.50000/- 725814
2nd Prize Rs.7000/- 58766
[illegible]

## మహా' మందిరం

**అబూదాబి, ఫిబ్రవరి 14:** ఎమిరేట్స్ రాజధాని అబూదాబిలో 27 ఎకరాల విస్తీర్ణంలో 700 కోట్ల వ్యయంతో నిర్మించిన బిఏపిఎస్ హిందూ మందిర్‌ను ప్రధానిమోడీ బుధవారం ప్రారంభించారు. బోచాసన్వాసి అక్షర్‌పురుషోత్తం స్వామినారాయణ్ సంస్థ (బిఏపిఎస్) మందిరం పరంగా ప్రపంచంలోనే మూడో అతిపెద్ద హిందూ దేవాలయంగా నిలిచింది. మందిరంలో మొట్టమొదటి గ్లోబల్ హారతిని ఇవ్వడంద్వారా ప్రధానమంత్రి ఈప్రాంతంలోని హిందూ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించేందుకు కట్టుబడి ఉన్నామన్న సంకేతాలిచ్చారు. 2017లో భూమిపూజ నిర్వహించిన ఈ మందిరనిర్మాణానికి యుఎఇ అధ్యక్షుడు షేక్ మహ్మద్‌బిన్ జాయేద్ అల్‌నహ్యాన్ కూడా పూర్తి సహకారం అందించారని ప్రధాని కృతజ్ఞుతలు తెలిపారు. ప్రధాని మోడీ పాల్గొన్న గ్లోబల్ హారతి సమయంలోనే ప్రపంచంలో ఉన్న మొత్తం 1200 బిఏపిఎస్ హిందూమందిరాల్లో ఏకకాలంలో హారతినిచ్చారు. ఆలయ మందిరం ప్రారంభోత్సవంలో బిఏపిఎస్ సంస్థాన్ మతగురువులు పీఠాధిపతులు పాల్గొన్నారు. గులాబిరంగు సిల్క్‌ధోతి కుర్తాతోపాటు జాకెట్‌రంగుకూడా పింక్‌శాండ్ కలర్‌లోనే ధరించిననప్రధానిమోడీ దేవాలయ ప్రారంభోత్సవానికి సంబంధించిన అన్ని పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అంతకుముందు ప్రధానిమోడీ వివిధ ఆధ్యాత్మికమతగురువులను కలుసుకుని మందిర నిర్మాణంలో వారు అందించిన సహకారానికి కృతజ్ఞుతలు తెలిపారు. మందిరం ప్రారంభోత్సవానికి ముందు పవిత్ర గంగా, యమునా నదీ జలాలను తెచ్చి మందిరంలో పూజలు నిర్వహించారు. ఈసందర్భంగానే సంస్థాన్ ప్రధాన అధిపతి ప్రధానికి తిలకం దిద్ది చేతికి కంకణం ధరింపచేసారు. అనంతరం జరిగిన గ్లోబల్ హారితో సంస్థాన్ అధిపతులతోకలిసి ప్రధానిమోడీ పాల్గొన్నారు. ఈసందర్భంగా మందిర అధిపతులు నిర్మాణ వివరాలనుఅందచేసారు. 700 కోట్లవ్యయంతో 27 ఎకరాల విస్తీర్ణంలో ఈ దేవాలయ నిర్మాణంచేసారు. మందిర నిర్మాణమేనేజర్ మధుసూధన్ పటేల్‌మాట్లాడుతూ శాస్త్రీయపరిజ్ఞానాన్ని జోడించి నానో టైల్స్, హెవీగ్లాస్ ప్యానెళ్లను వినియోగించామన్నారు. 18 లక్షల ఇటుకలు, ఏడు లక్షల పనిగంటలతో 1.8 లక్షల క్యూబిక్ మీటర్ల శాండ్‌స్టోన్‌వినియోగించామన్నారు. నగారా శైలిలో దేవాలయాలు నిర్మించామన్నారు. దేవాలయంలోని వలంటీర్ ఉమేష్‌రాజా మాట్లాడుతూ 20 వేల టన్నుల శాండ్‌స్టోన్ రాజస్థాన్‌నుంచి వచ్చాయని, 700 కంటై నర్లలో రప్పించామన్నారు. అలాగే ఇటలీనుంచి తెచ్చిన తెల్ల నాపరాయిని నేరుగా రాజస్థాన్‌కు పంపించి అక్కడ చెక్కించిన తర్వాత నేరుగా యుఎఇకి రప్పించినట్లు తెలిపాడు.

## అన్ని స్కూళ్లలో టోఫెల్' క్లాసులు

>> రమైన ఆడియో విజువల్ మెటీరియల్‌ను ఎస్ సీఈఆర్ టీ అందిస్తుందని తెలిపారు. ఇటీవలి కాలంలో తాను జిల్లాల పర్యటనలకు వెళ్లినప్పుడు కొన్ని పాఠశా లల్లో రోజువారి టోఫెల్ తరగతులు నిర్వహించడం లేదన్న అంశాన్ని గమనించానని ప్రవీణ్ ప్రకాష్ అన్నారు. సదరు పాఠశాలల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశానని తెలిపారు. ప్రతి పాఠశాలలో, ప్రతి తరగతిలో తప్పనిసరిగా టోఫెల్ తరగతులు నిర్వహించేలా డీఈవోలు భాధ్యత తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో టోఫెల్ తరగతులు సక్రమంగా నిర్వహించేలా డీఈవోలు నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. అవసరమైతే భాగస్వామ్యుల (స్టేక్ హోల్డర్స్) నుండి అభిప్రాయాలు సేకరించాలన్నారు. టోఫెల్ తరగతులు నిర్వహించడంలో విఫలమైతే డీఈవోలే జవాబుదారీగా వ్యవహరించాలన్నారు.

# పెట్టుబడుల వెల్లువ

>> గస్వామ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా రూ.118 కోట్లుతో నిర్వ హించనున్న క్యాంపు కార్యక్రమాన్ని ప్రారంభిం చుకోవడం జరుగుతుందన్నారు. వీటికి వర్చువల్‌గా శ్రీకారం చుట్టే అవకాశం తనకు కల్పించిన సీఎం జగన్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర పరిశ్రమల శాఖా కార్యదర్శి యువరాజ్, కమీషనర్ సిహెచ్ రాజేశ్వరరెడ్డి, ఏపీఐఐసి ఎండి ప్రవీణ కుమార్, ఏపీ ఎంఎస్‌ఎంఈ అభివృద్ధి సంస్థ సీఇవో సేధుమాధవన్, ఆదిత్యా బిర్లా సంస్థ హెడ్ రాచిట్, రిలయన్ బయో ఎనర్జీకి చెందిన వివేక్ తనేజా .హెల్లా ఇన్ఫ్రా కెండి హెడ్ కెఆర్ రఘు నాథ్, వెసువిస్‌కు చెందిన రోహిత్ బహేటి, జగ్గయ్యపేట గోల్డు క్లస్టర్ ఎండి రామకృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పలువురు ఐఏఎస్ అధికారులు బదలీ

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేసారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న సుమిత్‌కుమార్‌ను పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేసారు. అక్కడి కలెక్టర్ పి.ప్రశాంతిని ఏపీ మార్కెటింగ్ డైరెక్టర్‌గా బదిలీ చేసారు. అక్కడ పనిచేస్తూన్న రాహుల్‌పాండే(ఐఎఫ్ఎస్) ఏపీ సాధారణపరిపాలన విభాగంలో రిపోర్టు చేయమన్నారు. పౌరసరఫరాల శాఖ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఎం.విజయసునీతను అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేసారు. ఏపీ పౌరసరఫరాల శాఖ వి.సి, ఎండీ వీరపాండియన్ సివిల్ సప్లయిస్ డైరెక్టర్ తిరిగి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు అదనపుబాధ్యతలపై నియమించారు. రాష్ట్ర ప్రభుత్వ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ఆదేశాలకు అనుగుణంగా ఈ అధికారుల బదిలీ ఉత్తర్వులను ప్రభుత్వ ప్రధానకార్యదర్శి జారీ చేసారు. ఉత్తర్వులు తక్షణం అమలులోకి వస్తాయి.

## మేడారం మహాజాతరకు అంకురార్పణ !

**మేడారం, ప్రభాతవార్త :** మహాజాతరకు అంకురార్పణ చేశారు. మేడారంలోని సమ్మక్క పూజార్లు మండెమెలిగే పండుగను బుధవారం రోజున అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయాన్నే భక్తులెవ్వరూ గద్దెలకు రాకముందే గద్దెలను మంచినీటితో శుద్ధి చేశారు. ఆ తరువాత గద్దెలకు గేట్లను మూసి వేశారు. సమ్మక్క ప్రధాన పూజారి ఇంటి నుండి ధూప దీప నైవేధ్యాన్ని సిద్ధం చేసి సమ్మక్క పూజార్లంతా ఈ పండుగ తరువాత జరగబోయే మహాఘట్టాన్ని ఎలా చేద్దామని నిర్ణయించుకున్నారు. ఆ తరువాత మామిడి తోరణాలతో అలంకరించిన తోరణాన్ని డోలు వాయిద్యాలతో గ్రామ పొలిమేరలోకి తీసుకుని వెళ్ళి బూరకచెట్లను ధ్వజస్థంభాలుగా ప్రతిష్ట చేశారు. బురకచెట్లకు పసుపు, కుంకుమలు పెట్టి సారాను ఆరబోశారు. ఆ తరువాత గ్రామదేవతలకు మొక్కులు సమర్పించారు. గ్రామదేవతల్లో భాగంగా పోతురాజు, మహాలక్ష్మి, ముత్యాలమ్మ దేవతలకు నూతన వస్త్రాలను అలంకరించి వేడుకున్నారు. గ్రామస్తులంతా రెండు సంవత్సరాల కాలం పాటు చల్లగా ఉండాలని దీవించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పూజారులుమునేందర్, ముక్కెర కృష్ణ, మట్టం సమ్మయ్య, సిద్ధబోయిన సమ్మయ్య, సిద్దబోయిన బోజారావు, వసంతరావు, దశరథం, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## దేవతలకు ఆడపడుచుల మంగళహారతులు

దేవతలకు పూజార్ల ఇండ్లలోని మహిళలంతా ముత్తైదువులు సమ్మక్క ప్రధాన పూజారి మునేందర్ ఇంటి నుండి పూజార్ల ఇండ్లలోని మహిళలంతా మంగళ హారతులతో పయనం అయ్యారు. డోలు వాయిద్యాలతో కదిలి సమ్మక్క గుడికి చేరుకున్నారు. ఊరిలోని సమ్మక్క గుడిలో పసుపుకుంకుమలు పెట్టి దేవత ప్రతిమకు మంగళహారుతులు, దీపాలు అలంకరించి మొక్కులు సమర్పించారు. ఇంటిల్లిపాదిని చల్లంగా చూడాలని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క పూజారులు, ఎండోమెంట్ అధికారులు, గ్రామపెద్దలు, అభ్యుదయ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం
e-Procurement Tender
NIT NO. P/COE/58/2024, Dt: 17-01-2024
దేవాలయ పునః నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
సం: ధర్మకర్త

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
NOTICE INVITNG TENDER (NIT)
REQUEST FOR PROPOSAL (RFP)
Tender Notice No.03/2023-24/CE(GVMC)/SE(P-I)/EE(PD-II)/Dt: 13-02-2024 (Item No.2)
GVMC desires to invite RFP for "Selection of The Vendor for Procurement of Horses and Development of Amenity Building with Changing Rooms, Toilets, Waiting, Cafe and Fitness Room at Mudasarlova Park, Visakhapatnam, Andhra Pradesh." The details can be downloaded from website of www.apeprocurement.gov.in
1. Download starting date : 15/02/2024 @ 5:00 PM
2. Download ending date : 22/02/2024 @ 3:00 PM
3. Last date of submission of bids : 22/02/2024 @ 4:00 PM
email : eepd2_gvmc@yahoo.co.in
Mobile No : 85019 49467
Sd/- Commissioner, GVMC

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు : fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

15-2-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 15 పేజీలు: 12 వెల: 6.50

కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పిన మాజీ ప్రధాని మనవడు

ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు ఆరోసారి ఇడి సమన్లు 9లో






## అబుదాబిలో అద్భుతమైన 'మహా' మందిరం

### ప్రారంభించిన ప్రధాని మోడీ

2లో

1200 ఆలయాల్లో ఏకకాలంలో నిర్వహించిన 'ప్రపంచ హారతి'లో పాల్గొన్న ప్రధాని, 27 ఎకరాల్లో రూ.700 కోట్లతో నిర్మించిన స్వామినారాయణ్ మందిర్

# సహకార వ్యవస్థ పటిష్టం

### జాతీయ బ్యాంకుల కన్నా డిపాజిట్లపై అధిక వడ్డీలు

### మల్టీపర్పస్ కేంద్రాలకు రూ.12వేల కోట్లు

### పిఎసిఎస్‌లో నాన్ క్రెడిట్ సేవలు అందుబాటులోకి: సిఎం జగన్



**విజయవాడ.ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టం చేసేందుకు సహకార వ్యవస్థ పటిష్టం చేసే దిశలో పలు సంస్కరణలను తీసుకుని వచ్చినట్లు సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఈ వ్యవస్థలో ఇంచుమించు గత అయిదేళ్ళకాలంలో తీసుకుని వచ్చిన సంస్కరణలు రైతాంగానికి అత్యంత ప్రయోజనకరంగా మారాయని సీఎం జగన్ పేర్కొన్నారు. వ్యవసాయ, మార్కెటింగ్ రంగాల్లో సహకార వ్యవస్థ ద్వారా అనుసరించిన విధానాలపై సీఎం జగన్ అధికారులతో గుణాత్మకంగా చర్చించి,అప్డేట్ సమాచారం తీసుకున్నారు.ఈ సందర్భంలో సహకార బ్యాంకింగ్ వ్యవస్థలో వచ్చి మార్పులు, కం ప్యూటీకరణ,రైతులకు గతంలో కన్నా మెరుగైన సేవలు తది తరంశాలపై వారి మార్గనిర్దేశం చేసారు.ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల నుంచి కోఆపరేటివ్ బ్యాంకింగ్ వ్యవస్థ వరకు కంప్యూటీకరణ,డిజిటలైజేషన్ అందుబాటులోకి తీసుకుని వస్తోంది. ఆప్కాబ్,డీసీసీబీలనుంచి పీఏసీఎస్‌ల వరకు కంప్యూ టీకరణ చేయడం వలన రైతులు పరపతి,ముదుపు తదితరం శాల్లోసేవలు సులభతరం అవుతాయి.ఆ దిశలో సహకార వ్యవస్థ బలోపేతం కావాలని సీఎం జగన్ అధికారిక ఆదేశాలు జారీ చేసారు. సహకార గ్రామీణ సహకార సంఘాల్లో అత్యాధునీక మార్పులు ఏపీ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని వస్తోంది.ఇదే సందర్భంలో నష్టాల్లో ఉన్న సహకార బ్యాంకులకు ప్రభుత్వం ఊతం అందిస్తుంది. రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ ద్వారా లభించిన సమా చారాని న్న అనసరించి సీఎం అధికారులకు జారీ చేసిన మార్గదర్శకాలను అనుసరించి పంట రుణాలకు మాత్రమే పరిమితయ్యే స్థితి నుంచి అన్ని రకాల అడ్వాన్సులు ఇచ్చే దిశకు తీసుకుని రావాలనా న్నరు.సహకార వ్యవస్థ పటిష్టంగా ఉంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టం ఉంటుందన్నారు.ఆ దిశలో ఆయన అధికారులకు కీలకాదేశాలు ఇచ్చారు. కోపరేటివ్ వ్యవస్థలో చోటు చేసుకున్న అవినీతి, అలసత్వం వంటి పరిస్థితుల్లో పూర్తి మార్పును తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు.గత ప్రభుత్వాలు తమ ప్రయోజనాల కోసం సహకార వ్యవస్థను బలహీన పర్చిందన్నారు.మన ప్రభుత్వం ఈ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వస్తోంది.ఆప్కాబ్‌ను రైతులకు అత్యంత ప్రయోజనం కలిగించే దిశలో పటిష్టం చేయాలన్నారు.లాభాలల్లో ఉన్న జిల్లా సహకార బ్యాంకులు అనుసరిస్తున్న విధానాలపై నష్టాల్లోవున్న డీసీసీబీలకు అవగాహన కలిగించాలన్నారు.రాష్ట్రంలోడీసీసీబీ (జిల్లా కేంద్ర సహకారబ్యాంకుల) సమర్ధత పెరగాలన్నారు.మంచి యాజమాన్య పద్ధతులు రావాలన్నారు.పీఏసీఎస్‌లలో నిర్దిష్ట సమయంలోగా కంప్యూటరీకరణ చేయాలనా న్నరు.ఇందుకు వీలుగాదాకంప్యూటీకరణ కు ప్రణాళికను రూపొందించాలన్నారు, వచ్చే ఆర్థిక సంవత్స రంలోగా స్థిరీకరణ చేయాలనా న్నరు.చక్కెరకర్మగారాల్లో ఇథనాల్ ఉత్ప త్తిపై దృష్టిసారించాలన్నారు. బ్యాంకింగ్ రంగంలో వాణిజ్య >>2

## రెబల్ ఎమ్మెల్యేలకు మళ్లీ స్పీకర్ నోటీసులు

**విజయవాడ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త ప్రతినిధి :** రాజ్యసభ ఎన్నికల వేళ ఆంధ్రప్రదేశ్‌లో రెబల్ ఎమ్మెల్యేల వ్యవహారంపై ఉత్కంఠ కొనసాగుతోంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రెబల్ ఎమ్మెల్యేలతో పాటు టీడీపీ రెబల్ ఎమ్మెల్యేలపై స్పీకర్ తమ్మినేని సీతారాం ఎలాంటి చర్యలు తీసుకుంటారు. అనేది ఆసక్తికరంగా మారింది. రేపు విచారణకు హాజరు కావాల్సిందిగా మరోసారి రెబల్ ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. రేపు ఉదయం విచారణకు రావాలని టీడీపీ రెబల్ ఎమ్మె ల్యేలకు నోటీసులు పంపారు స్పీకర్, ఇక రేపు మధ్యాహ్నం విచారణకు >>2

## గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఎన్నికల విధులకు సిఇసి ఓకే

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల విధుల్లో గ్రామ,వార్డు సచివాలయ పాత్రపై అందిన పలు ఫిర్యాదులపై కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) స్పందించింది. వారిని ఎన్నికల విధుల్లోకి తీసుకోవడానికి అభ్యంతరంలేదని స్పష్టం చేసింది.వారికి ఓటర్ల వేలుకు ఇంకు పూసే విధులు మాత్రమే వారికి అప్పగించాలని స్పష్టం చేసింది. ముఖ్యమైన ఎన్నికల పనులేవీ వారికి ఇవ్వొద్దని స్పష్టం చేసింది. ఎన్నికల విధుల్లో గ్రామ,వార్డు సచివాలయ సిబ్బందిని తీసుకునేందుకు అభ్యంతరం లేదంటూ వారు నిర్వహించాల్సినపాత్రను ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.రాష్ట్ర సీఈవోకు >>2



కారు ఢీకొనడంతో కాలువలోకి పల్టీ కొట్టిన ఆటో

## ఆటో, కారు ఢీ ముగ్గురు మృతి

### బాపట్ల జిల్లాలో దుర్ఘటన

**సంతమాగులూరు (అద్దంకి రూరల్) జనవరి 14 ప్రభాతవార్త:** పొట్ట కూటికోసం పొలంపనులకు ప్రమాదమని తెలిసి కూడావిధిలేని పరిస్థితుల్లో ఆటోలో >>2

# పెట్టుబడుల వెల్లువ

### రూ.4178 కోట్లతో నిర్మిస్తున్న 8 పరిశ్రమలకు శంకుస్థాపన చేసిన మంత్రి అమర్నాథ్



బుధవారం 8 పరిశ్రమలను వర్చువల్‌గా ప్రారంభిస్తున్న మంత్రి గుడివాడ అమర్నాథ్

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ పారిశ్రామికంగా అనుహ్యంగా అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్పష్టం చేసారు.రాష్ట్రంలో రూ.4178కోట్లుతో ఏర్పాటయ్యే పరిశ్రమల శంకుస్థాపన సందర్భంగా ఆయన ప్రజలను ప్రకటనా పూర్వకంగా ప్రత్యేక సందేశం ఇచ్చారు.ఈ రోజు భారీ స్థాయిలో పరిశ్రమల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చూడుతుందన్నారు.గ్రీన్ ఎనర్జీ,పర్యాటక, ఆహా రశుద్ధి, ఇతర రంగాల్లో రూ.లక్షలకోట్లు పెట్టు బడులు మన రాష్ట్రానికి వస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అనుహ్యంగా పారిశ్రామిక రంగంలో భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. బుధవారం సీఎం జగన్ మజిలీ కార్యాలయం నుంచి పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమ ర్నాథ్ పరిశ్రమలకు వర్చువల్ భూమిపూజలు (శంకుస్థాపనలు), కొన్ని పరిశ్రమలను ప్రారంభించారు. మొత్తంగా రాష్ట్రంలో రూ.4,178కోట్లు పెట్టుబడితో ఏర్పాటు చేసే పరిశ్రమలకు ఆయన భూమి పూజ చేసారు.ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్లును రూ.655కోట్లుతో ఏర్పాటు చేయగా వాటిని పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ వర్చువల్‌గా ప్రారంభించారు. మొత్తం 10కంపెనీ లకు రూ 4,883 కోట్లు పెట్టుబడులు వస్తు న్నాయి.వీటిలో 4,046కు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు. రిలయన్స్ బయో ఎనర్జీ రాష్ట్రంలోని 8చోట్ల వ్యవసాయ వ్యర్థాల నుంచి బయో గ్యాస్ ప్లాంట్లును ఏర్పాటు చేస్తోంది.ఇందు కోసం రూ.1,024 కోట్లు పెట్టుబడిని రిలయన్స్ పెడు తుంది.మొత్తం 8 ప్లాంట్లులో తొలి దశలో కాకినాడ,రాజమండ్రి, విజయవాడ, కర్నూలు, నెల్లూరులో రిలయన్స్ ఏర్పాటు చేస్తుంది.తిరుపతి జిల్లా నాయుడు పేటలో ఆదిత్యా బిర్లా మాన్యు ఫాక్చరింగ్ ఆఫ్ కార్బన్ బ్లాక్‌ను రూ.1700కోట్లు పెట్టుబడితో ఏర్పాటు చేస్తుంది..హెల్లా ఇన్‌ఫ్రా, వెసువియస్ ఇండియా లిమిటెడ్,ఏపిఐఐసీ,ఏపీ ఎంఎస్ఎం కార్పోరేషన్. అనోలియో ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన కంపెనీలకు గుడివాడ అమర్నాథ్ వర్చువల్‌గా శంకుస్థాపనతో పాటు ప్రారంభోత్స వాలు చేసారు.ఏపీ ఎంఎస్ఎఇ ఒన్ వెబ్‌సైట్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 11 పారిశ్రామిక కారిడార్లు ఏర్పాటు అవుతున్నాయన్నారు.అందులో మూడు మనవేనన్నారు. తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి స్టార్ట్ ఏరియాలో రూ.423కోట్లు అనకాపల్లి నక్కపల్లి స్టార్టప్ ఏరియాలో రూ.395కోట్లుతో యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఎన్టీఆర్ జిల్లా ఎపి ఎంఎస్ఎంఇ కార్పోరేషన్ ఆధ్వర్యంలో రూ.8కోట్లుతో ఏర్పాటు చేసిన గోల్డు క్లస్టర్ కామన్ ఫెసిలిటీ కేంద్రాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు.కేంద్ర ప్రభుత్వం,ఏపీఎంఎస్ఎంఇ సంయుక్త భా >>2

# రాజ్యసభకు పోటీ చేయం

### అధికార పార్టీ నేతలు చాలామంది మాతో టచ్‌లో ఉన్నారు: చంద్రబాబు



**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యసభ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేసేది లేదని ఆ పార్టీ అధినేత చంద్రబాబు స్పష్టం చేసారు.మరో రెండు నెలల్లోపే రాష్ట్రంలో ఎన్నికలు జరిగే అవసరం ఉన్నందున ఆ దిశలో పార్టీ కేడర్ సన్నద్ధం కావాలని ఆదేశించారు.వచ్చే ఎన్నికల్లో మనం జనసేనతో కలిసి పొత్తులో ముందుకు వెళ్తున్నందున వైకాంగ్రెస్ పార్టీ తుడిచిపెట్టుకుని పోయే అవకాశాలున్నాయని స్పష్టం చేసారు..ఈ విషయంలో అన్ని అవకాశాలను వినియోగించుకుందామన్నారు.అధికార వైకాంగ్రెస్ పార్టీ నుంచి మంత్రులతో సహా అనేకమంది మన టచ్‌లో ఉన్నారన్నారు.అయితే అందరిని పార్టీలో చేర్చుకునే పరిస్థితుల్లో మనం ఉన్నామన్నారు.పార్టీలో శక్తివంతమైన నాయకులు ఆయా నియోజకవర్గాల్లో ఉన్నారన్నారు.వారికి ఎవ్వరిని ప్రత్యామ్నయం చేయమన్నారు.పొత్తులో సైతం మన మిత్ర పార్టీలకు కేటాయించే సీట్లు విషయంలో కార్యకర్తల అభిప్రాయాలను గౌరవిస్తామని తెలిపారు.విజయవాడ సమీపంలోని ఉండవల్లిలోని తన నివాసగృహంలో చంద్రబాబు పార్టీ ముఖ్య నేతలు,ఇతర క్యాడర్‌తో సుదీర్ఘంగా చర్చించారు."రా కదిలిరా", లోకేష్ శంఖారావంతో సహా పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంలో చంద్రబాబు రాజ్యసభ ఎన్నిక లకు మనం దూరంగా ఉం దామని వ్యాఖ్యానించారు. మనం పూర్తి ఎలక్షన్ మూడ్‌లోకి రావాలని చంద్రబాబు ఈ సమావేశంలో ఆదేశించారు.వైకాంగ్రెస్ నుంచి ముఖ్య నేతలు మన టచ్‌లోకి వస్తున్న మాటలో వాస్తవం ఉందని నిర్ధారించారు.వైకాంగ్రెస్ నుంచి మన పార్టీలోకి వచ్చే వారిని అందరిని తీసుకోలేమన్నారు.వారిని తీసుకోవడం వల్ల పార్టీ ప్రతిష్టకు భంగం కలిగే అంశంపై ఆలోచన చేస్తున్నామన్నారు.మళ్ళీ,మళ్ళీ చెబుతున్నానన్నారు. వైకాంగ్రెస్ నుంచి వచ్చిన ఎంఎల్ఏలకు సైతం టిక్కెట్లు ఇస్తానని అనుకోవద్దు.పొత్తుల విషయంలోను పార్టీలో బలీయంగా ఉన్న నేతలను వదులుకోనన్నారు.కొత్త చేరికల వల్ల పార్టీలో ఎప్పటి నుంచో కష్టపడిన నేతల రాజకీయ భవిష్యత్తు దెబ్బతీయనన్నారు.

# జగన్‌కి సినిమా పిచ్చి బాగా ఎక్కువైంది..

### 'శంఖారావం' సభల్లో నారా లోకేష్



**పార్వతీపురం, సాలూరు (మన్యం జిల్లా) ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** జగన్‌కి సినిమా పిచ్చి బాగా ఎక్కువైందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎద్దేవా చేశారు.ఒక వైపు వ్యూహం, మరో వైపు యాత్ర అంటూ సినిమాలు తీస్తున్నారని, ఈ సినిమాలు తీసేందుకు రెండెకరాల భూమిని కూడా అన్యులకు అప్పనంగా కట్టబెట్టారని విమర్శించారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని పార్వతీపురం, సాలూరు నియోజకవర్గాల్లో బుధవారం జరిగిన శంఖారావం సభల్లో నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీసే సినిమాల్లో జగన్ నటించి ఉంటే కాస్తో, కూస్తో హిట్ అయ్యేవని ఆక్షేపించారు. ఫ్రీగా టిక్కెట్లు ఇచ్చినా స్వంత పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలే జగన్ తీయించే సినిమాలు చూడడడం లేదని, పైగా ఈ సినిమాలన్నీ అట్టర్ ఫ్లాప్ అంటున్నారని లోకేష్ అపహాస్యం చేశారు. గుంటూరులో సురక్షితమైన నీరు ఇచ్చే >>2

# అన్ని స్కూళ్లలో 'టోఫెల్' క్లాసులు

### 3-9 విద్యార్థులకు నైపుణ్యాలపై దృష్టి పెట్టాలి

### ప్రపంచస్థాయి పౌరులుగా వారిని తీర్చిదిద్దాలి: ప్రవీణ్ ప్రకాష్

**విజయవాడ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రపంచ స్థాయి పౌరులుగా రాష్ట్ర విద్యార్థులను తీర్చిదిద్దేందుకు, ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థుల్లో స్పోకెన్ ఇంగ్లీష్ నైపుణ్యాలను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన టోఫెల్ తరగతులను అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తప్పనిసరిగా నిర్వహించాలని డీఈవోలు ఆర్డేడీలను పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ఆదేశించారు. ఈ మేరకు అంతర్జాతీయ ప్రమాణాలకనుగుణంగా టోఫెల్ సర్టిఫికేషన్ కోసం ఈటీఎస్, ప్రిన్స్‌టన్ యుఎస్ఎ మరియు ఎస్‌సిఈఆర్‌టి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మధ్య జరిగే సంయుక్త మూల్యాంకన (రెడీనెస్ సర్టిఫికేషన్) అంశాలను వివరిస్తూ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రపంచవ్యాప్తంగా మొట్టమొదటి సారిగా ఎడ్యుకేషన్ టెస్టింగ్ సర్వీసెస్(ఈటీయస్) ప్రిన్స్‌టన్ యూనిర్సిటీ(యుఎస్ఎ) మరియు ఒక రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా విద్యార్థుల ప్రధాన పరీక్షకు సన్నద్ధతను (స్టూడెంట్స్ ప్రిపేర్డ్ నెస్) అంచనా వేస్తుండటం గమనార్హమని పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా 3వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఉన్న విద్యార్థులకు రోజువారీ టోఫెల్ తరగతులను నిర్వహించడం, ఆ విద్యార్థులకు రోజువారీ టోఫెల్ తరగతులను నిర్వహించడం, ఆ విద్యార్థులకు వినే, మాట్లాడే నైపుణ్యాలను మెరుగుపరచడంపై దృష్టి పెట్టాలని డీఈవోలకు సూచించారు. ఇప్పటికే నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం 3వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులకు ఏప్రిల్ 10(బుధవారం)న 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 12 (శుక్రవారం)న మూల్యాంకనం జరుగుతుందని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలకు ఇప్పటికే ఎస్ సీఈఆర్ టీ ఆడియో విజువల్ కంటెంట్‌ను అందించిందని, తద్వారా విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు ఆ కంటెంట్ తోడ్పడుతుందన్నారు. ఎప్పటికప్పుడు విద్యార్థులకు అవసరమైన ఆడియో విజువల్ ఎప్పటికప్పుడు విద్యార్థులకు అవసర >>2



వార్త

ఒక మంచి పని చేసి ఊరుకో! దాని బాగోగుల గురించి, చర్చించుకోవలసింది ఇతరులు. నీవు కాదు.

-పైథాగరస్

# ప్రమాదాలకు అంతం లేదా?

ఒకరు కాదు, ఇద్దరు కాదు, పదులు, వందల్లో కాదు. వేల సంఖ్యలో రోడ్డు ప్రమాదాల్లో ప్రజలు అసువులు బాస్తున్నారు. ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని ప్రభుత్వం ఎంత చెబుతున్నా ఎన్ని సమీక్షా సమావేశాలు జరుపుతున్నా ప్రమాదాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. ఏమాత్రం తగ్గడం లేదు. రోడ్డెక్కిన మనిషి సురక్షితంగా ఇంటికి తిరిగివస్తాడన్న భరోసా లేదు. అభివృద్ధికి సోపానాలుగా వర్ధిల్లాల్సిన రహదారులు, వికలాంగమో, వీరస్వర్గమో అన్నట్లుగా దాపురిస్తున్నాయి. దేశవ్యాప్తంగా చూసినా ప్రమాదాలు భారీగానే జరుగుతున్నాయి. కేంద్ర రోడ్డురవాణా రహదారుల మంత్రిత్వశాఖ ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం 2022లో దేశవ్యాప్తంగా నాలుగు లక్షల అరవైఒక్కవేల రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఆ ప్రమాదాల్లో లక్షా అరవైఎనిమిదివేల మంది ప్రాణాలు కోల్పోయారు. మరో నాలుగు లక్షల నలభైమూడువేల మంది గాయపడ్డారు. అంతకుముందు యేడాది 2021తో పోలిస్తే 2022లో రోడ్డు ప్రమాదాలు దాదాపు పన్నెండు శాతం,మరణాలు తొమ్మిదిన్నర శాతం మేర పెరిగాయి. క్షతగాత్రుల సంఖ్య పదిహేను శాతం అధికమైంది. కేంద్రప్రభుత్వ లెక్కల ప్రకారం సగటున రోజూ పన్నెండు వందలకుపైగా రహదారి ప్రమాదాలు చోటుచేసుకుంటుంటే వాటిలో రోజూ నాలుగువందల అరవై రెండుమంది ప్రాణాలు వదులుతున్నారు. 2022లో 33శాతం రహదారి ప్రమాదాలు జాతీయ రహదారులపైనే జరుగుతున్నాయి. వాటిలో 36 శాతం మరణాలు ఆ రహదారులపైనే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. 2022లో 72శాతం రహదారి దుర్ఘటనలు జరగ్గా వాటిలో 75శాతం వ్యక్తుల మరణాలకు అతివేగమే కారణమని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న వారిలో అరవైశాతం వరకు 35ఏళ్లలోపు వయసు వారే. ఇక ప్రమాదాలకు గురవుతున్న వాటిలో మూడోవంతు ద్విచక్రవాహనాలే కారణం కావడం, హెల్మెట్లు ధరించకపోవడం వల్ల మరణించేవారే ఎక్కువ మందిఉంటున్నారు.ఆటోరిక్షాల కారణంగా కూడా సంభవిస్తున్న ప్రమాదాల్లో పాతికశాతంపైగా ప్రాణాలు కోల్పోతున్నారు. ఇక తెలుగు రాష్ట్రాలకు సంబంధించి యేటా పదిహేనువేల మందికిపైగా మరణిస్తుండగా అరవై వేల మంది గాయపడుతున్నట్లు రికార్డులు చెబుతున్నాయి. గత పదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లో యాభైవేల మందికి పైగా ప్రాణాలు కోల్పోగా మూడు లక్షల మంది క్షతగాత్రులయ్యారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే వచ్చే ఐదేళ్లలో ఆసంఖ్య రెట్టింపయ్యే అవకాశం ఉంది. భర్తలను కోల్పోయిన భార్యలు, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు, పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులు ఇలా ఒక్కరేమిటి పదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లోనే లక్షకుపైగా కుటుంబాలు పడిన, పడుతున్న మానసిక వేదన వర్ణనాతీతం. ప్రమాదాల్లో కుటుంబ సభ్యులను కోల్పోయిన ఆ అభాగ్యులకు ఏమిచ్చినా, మాటలతో ఎంత ఊరట కల్పించినా ఆ లోటును తీర్చలేం, పూడ్చలేం. ప్రమాదాలకు గురై అసువులు బాసిన వారి శవాలను స్వగ్రామాలకు తీసుకువెళ్లే ఆర్థిక స్తోమత లేక బంధువులు అక్కడికక్కడే ఖననం చేసిన సంఘటనలు కూడా ఎన్నో ఉన్నాయి. తమ ఆప్తులను కడసారి చూడడానికి కూడా నోచుకోనివారు ఎందరో ఉన్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే బయటకు వెళ్లిన మనిషి తిరిగి వచ్చేవరకు నమ్మకంలేని పరిస్థితులు దాపురించాయి. పెరుగుతున్న ఈ ప్రమాదాల్లో బలైపోతున్న అమాయకుల విషయం పాలకులకు తెలియంది కాదు. వేలాది మందిని పొట్టన పెట్టుకుంటున్న ఈ ప్రమాదాల నివారణకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం జరగడం లేదనిపిస్తున్నది. సమీక్షలు,సమావేశాలకు కొరతలేదు. అధ్యయన కమిటీలు, నివేదికలు పరిశీలించి నిర్దిష్టమైన చర్యలకు ప్రతిపాదనలు సిద్ధం చేసినా కానీ అవి అమలుకు నోచుకోవడం లేదు. ఇలా ఎన్నో ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఇప్పుడే కాదు ఎన్నో ఏళ్ల నుంచి అటు రాష్ట్ర ప్రభుత్వాలు, ఇటు కేంద్ర ప్రభుత్వం ఈ ప్రమాదాల నివారణకు ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్తున్నాయి. దేశస్థాయిలో రోడ్డు భద్రత ట్రాఫిక్ నిర్వహణపై ఉపరితల రవాణామంత్రిత్వ శాఖ కార్యదర్శి అధ్యక్షతన 2005లో కమిటీని ఏర్పాటు చేశారు. జాతీయ రోడ్డు భద్రతా ట్రాఫిక్ నియంత్రణ బోర్డును, జాతీయ రోడ్డు భద్రతా నిధిని ఏర్పాటు చేయాలని సిఫారసు చేస్తూ 2007 ఫిబ్రవరిలో ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించింది. ఆ మేరకు కేంద్ర కేబినెట్ 2010 జాతీయ రోడ్డు భద్రతా విధానాన్ని ఆమోదించింది. రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ప్రజలను చైతన్యవంతులను చేయాలని ఇటీవల కేంద్రం నిర్ణయించింది. రోడ్ల డిజైన్, నిర్మాణ ప్రణాళికలో భద్రతను అంతర్భాగం చేయాలని నిబంధనలను అతిక్రమించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. వాస్తవంగా 2024 నాటికే రోడ్డు ప్రమాదాల మరణాలను సగానికి తగ్గించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్నా అది సాధ్యంకాదనే వాస్తవాన్ని గ్రహించి లక్ష్యాన్ని 2030 నాటికి పొడిగించింది.అప్పటికీ లక్ష్యాన్ని చేరుకునే పరిస్థితులు కన్పించడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు తీసుకోకపోతే మృతుల సంఖ్య ఊహించని రీతిలో పెరిగే అవకాశాలున్నాయి. ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్సు ఇచ్చే విధానంలో సమగ్ర మార్పులు తేవాలి.మద్యం సేవించి మరణాలకు కారకులైన వాహన చోదకులను జీవితంలో స్టీరింగ్ పట్టుకునే అవకాశం లేకుండా చేయడం లాంటి చర్యలు చేపట్టాలి.

ఈ ప్రపంచంలో సాధ్యం కానిదంటూ ఏదీ ఉండదు. అయితే అందుకు అవలంబించే విధానం లోపభూయిష్టంగా ఉండరాదు.



ఎలెన్ గ్లాస్గో

మనకు ఉన్న సంపదతో సంతృప్తి పడటం ఉత్తమం. మనకి ఉన్న జ్ఞానం సరిపోతుందనుకోవడం అజ్ఞానం.



సర్వేపల్లి రాధాకృష్ణన్

## ప్రజావాక్కు



### కేన్సర్ మందుల్లో కూడా కల్తీలేనా!

**అనేక రకాల** రోగాలతో కార్పొరేట్ వైద్యం చేయించుకునే స్తోమత లేక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతుండగా, కొంత మంది మాత్రమే ఆరోగ్యశ్రీ లాంటి పథకాలను ఉపయోగించుకొని ఒడ్డున పడుతున్నారు. మనిషికి ప్రాణం కన్నా విలువైనది మరేదీ ఉండదు. పేషెంట్ ప్రాణాలు కాపాడుకోవడానికి ఆ కుటుంబ సభ్యులు పడే బాధ వర్ణనాతీతం. ముఖ్యంగా కేన్సర్ బారినపడిన వ్యక్తులు కేన్సర్ వ్యాధి వచ్చిందని తెలియగానే మృత్యు ముఖంలోనికి వెళ్లినట్లే ఆందోళన చెందుతున్నారు. ట్రీట్‌మెంట్ భరించలేక కృంగిపోయేవారు ట్రీట్‌మెంట్ చేయించవద్దని బతిమిలాడుకుంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కూడా ధనార్జకోసం మానవత్వాన్ని మరుగు పరచి రాక్షసుల్లా నకిలీ మందులు తయారు చేయడం. వాటిని దళారుల ద్వారా మార్కెట్‌లోకి ప్రవేశపెట్టడం దారుణం.

-ఎన్.రాజేష్‌కుమార్, నల్గొండ

### ట్రాఫిక్ స్నిగల్ ఏర్పాటు చేయాలి

**హన్మకొండ** జిల్లా గోపాల్‌పూర్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జంక్షన్‌లో నాలుగు బాటల మధ్య ట్రాఫిక్ స్నిగల్ లేకపోవడం చేత నిత్యం అనేక ప్రమాదాలు జరిగి అనేక మంది ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఈరోడ్డుగుండా వేలాది స్కూల్ బస్సులు నడుస్తాయి. ఎవరు ఎలా వస్తారో తెలియదు. ఎటు పోతారో తెలియదు. విపరీతమైన వేగంతో రావడం అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి అనేక మంది క్షతగాత్రులు అవుతూ ఉన్నారు. పోలీసు ట్రాఫిక్ శాఖ స్పందించి తక్షణమే ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలి.

-కె.సతీష్‌రెడ్డి, హన్మకొండ జిల్లా

### గెలుపోటములు

**పాలకులు** ఎంత మంచివారయినా ప్రజలకు ఉపయోగపడే పనులు ఎన్ని చేసినా ఓడటం అనేది సహజం. ఓడిన వారు మరోసారి గెలవటమూ సహజమే. కొన్ని రాష్ట్రాల్లో ప్రతి ఐదు సంవత్సరాలకి ఇలా జరుగుతూ ఉంది. అధికారమార్పిడి అనివార్యమవుతుంది. 2018లో ఐదు రాష్ట్రాలలో జరిగిన ఎన్నికల్లో కనీసం ఒక్క రాష్ట్రంలోనైనా గెలవలేకపోయిన బిజెపి 2023లో అవే ఐదు రాష్ట్రాల్లో మూడింట్లో గెలిచి అధికారంలోకి రాగలిగింది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### పథకం అమలులో జాప్యమెందుకు?

**కేంద్ర ప్రభుత్వం** అట్టహాసంగా ప్రారంభించిన పిఎం మిత్ర పథకం ఆచరణలో కార్యరూపం దాల్చడం లేదు. మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్,గుజరాత్ తెలంగాణ,మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడుల్లో ఏడుపార్కుల ఏర్పాటుచేస్తున్నట్టు ప్రకటించినా అవేవీ కార్యరూపం దాల్చలేదు. దేశంలో 35 లక్షల చేనేత కార్మికులు జీడీపీలో నాలుగు శాతం వాటా కలిగి ఉన్న ఈ రంగంపైన మరింత శ్రద్ధతో పని చేయవలసి ఉంది. అంతేకాదు ఈ పార్కుల ఏర్పాటు ప్రారంభం అయితే దేశం ప్రపంచ టెక్స్‌టైల్ హబ్‌గా మారే అవకాశం ఉన్నది. అంతేకాదు ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే 70వేల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి.

-జి. వేణుగోపాల్, హైదరాబాద్

### 'మహాలక్ష్మి'తో ఇబ్బందులు

**తెలంగాణ** రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం 'మహాలక్ష్మి' పేరిట ఆర్టీసీ బస్సులలో మహిళలకు వయస్సుతో నిమిత్తం లేకుండా ఉచిత ప్రయాణం కల్పించడంలో మహిళలు ఆనందం వ్యక్తపరుస్తున్నారు. నగరాల్లో పనిచేసే మహిళలు, విద్యార్థులు ఈసౌకర్యాన్ని విరివిగా ఉపయోగించుకుంటున్నారు. గ్రామాలలో గత ప్రభుత్వం నుంచి రోడ్లు నిర్మించినను, ఆదాయంరావడం లేదని ఆర్టీసీ బస్సులను రద్దు చేయడం జరిగింది. దీనివలన గ్రామీణ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతూ మండల కేంద్రాలకు, జిల్లా కేంద్రాలకు వెళ్లాలంటే అధిక రేట్లు చెల్లించి ప్రయాణం కొనసాగించారు. కావున నూతన రాష్ట్ర ప్రభుత్వం రద్దు కాబడిన బస్సులను నడిపితే గ్రామీణ మహిళలు, విద్యార్థినిలు ఉచితంగా బస్సు ప్రయాణం చేయడం వలన మహాలక్ష్మి పథకానికి పరిపూర్ణత ఏర్పడుతుంది.

–అనుపమా, హైదరాబాద్

### నాణ్యమైన మందులు ఇవ్వండి

**గంపెడు** ఆశతో పేదలు అనారోగ్యంతో ప్రభుత్వ ఆస్పత్రికిపోతే మరణపు కోరల్లో చిక్కుకుంటున్నారు. నాణ్యమైన మందులు లేకపోవడం, అరకొర సౌకర్యాలు, సమయానికి డాక్టర్లు అందుబాటులో లేకపోవడం దీనికి ప్రధాన కారణం. ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పుకొనే ప్రభుత్వంనాణ్యమైన మందులు సరఫరా చేసి పేదల ప్రాణాలు కాపాడగలరు. నాణ్యమైన మందులను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

-రంగు శశిగౌడ్, సిద్ధిపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# నాణ్యమైన విద్య అందని ద్రాక్షేనా?

**ప్రపంచంలోనే అత్యధిక జనాభా, యువ జనాభా కలిగిన దేశంగా భారత్ వర్ధిల్లుతుంది. కావున విద్యార్థులకు సరైన భవిష్యత్తు నిర్మించడంలో అవసరమైన నాణ్యమైన విద్యానైపుణ్యాలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ భారతదేశాన్ని పురోగమింప చేయడానికి నాణ్యమైన విద్యను అందించడం ఒక్కటే సరైన మార్గం. యువత సామర్థ్యాన్ని అన్‌లాక్ చేయడం, యువతలో నాయకత్వ లక్షణాలు, అభివృద్ధి, ఆరోగ్యం, సామాజికంగా అభివృద్ధి చెందేవిధంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వాలపై ఉంది.**



మేకిరి దామోదర్

భారతదేశంలో అందరికీ నాణ్యమైన ఉచిత విద్యను అందించడం ప్రభుత్వాల బాధ్యత. దశాబ్దాలు గడిచిపోయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాభివృద్ధికై ఎన్నోనిధులు వెచ్చించినా ఆశించిన స్థాయిలో నాణ్యమైన విద్యను అందించడంలో విఫలమవుతున్నాయి.విద్యనుండి ప్రభుత్వం తప్పుకుంటూ ప్రైవేట్‌పరం చేయడంతో విద్య అంగడిలో సరుకై అందరికీ నాణ్యమైన విద్య అందని ద్రాక్షలా మారుతుంది! మనదేశంలో ఆర్థిక, సామాజిక అసమానతలు ఉన్నాయనే ఉద్దేశంతో భారత రాజ్యాంగంలో ఉచిత నాణ్యమైన విద్యను ప్రభుత్వాలే అందించాలని చెప్పడం జరిగింది. దానిని విస్మరించి విద్యావ్యాపారం చేయడం ఎంత మాత్రం క్షేమంకాదు. పాలకుల విధానాలతో అందరికీ నాణ్యమైన ఉచిత విద్యాహక్కును కోల్పోతున్నది సమాజం. విద్యాహక్కు పరిరక్షణకై సమాజం సామాజిక బాధ్యతతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై పోరాడాల్సి ఉంది. ఇదిలా ఉంటే పాఠశాల విద్యపై జాతీయ పరిశోధన శిక్షణ మండలి (ఎన్‌సీఈఆర్‌టీ) ప్రథమ్ సంస్థలు సర్వేలు నిర్వహిస్తూ ఉంటాయి. ఈ నివేదికలు పాఠశాల విద్యా ప్రమాణాలు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను తెలుసుకోవడంలో విధానకర్తలను, విద్యావేత్తలకు తోడ్పడుతాయి. ప్రథమ్ సంస్థ నిర్వహించే వార్షిక విద్యాస్థితి సర్వే ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో చదివే విద్యార్థుల పఠనాసక్తి, గణిత శాస్త్ర నైపుణ్యాలపై దృష్టి సారిస్తుంది. ఈ సంస్థ ఇటీవల వెలువరించిన నివేదిక దేశంలో పాఠశాల విద్యపై ఆందోళనకరమైన విషయాలను వెల్లడించింది. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాల్లో 28 జిల్లాల్లో ప్రథమ్ సర్వే నిర్వహించారు. మన రాష్ట్రంలో 17-18యేళ్ల వయసున్న గ్రామీణప్రాంత యువతీ యువకుల్లో 40.10శాతం మంది చదువు మానేస్తున్నారు. అంటే ఇంటర్ తర్వాత వారు డిగ్రీ ఇతర ఉన్నత విద్యకు వెళ్లడం లేదు. ఇక 14-16 సం. వయసు వారిలో 22.10 శాతం మంది అటుపాఠశాలలో గాని, ఇటు కళాశాలలో గాని చేరడం లేదు. చదువుకుంటున్న వారిలోనూ అభ్యసనా సామర్థ్యాలు దారుణంగా ఉన్నాయి. 14-16సం. వయస్సు వారిలో సైతం రెండో తరగతి పాఠం తప్పులు లేకుండా చదవలేని దుస్థితి ఉన్నట్లు 'అసర్ సర్వే 2023' వెల్లడించింది. మన రాష్ట్రంలో అత్యధికంగా 9.8శాతం మంది అబ్బాయిలు పోలీసు, 20శాతం మంది అమ్మాయిలు నర్సులు అవుతామని చెప్పారు. దాదాపు 75శాతం మంది స్మార్ట్ ఫోన్ ఉంది. 91.40 శాతం మంది ఏదో ఒక సామాజిక మాధ్యమాన్ని వినియోగిస్తున్నారు. 14-16 యేళ్ల వయస్సు వారిలో 42.20 శాతం, 17-18ఏళ్ల వయసునవారిలో 50.30 శాతం మందే రెండవ తరగతి పాఠం సరిగ్గా చదవగలుగుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం, తెలంగాణలోని ఖమ్మం జిల్లాలనుసర్వేకు ఎంపికచేశారు. ఈ గ్రామీణ ప్రాంతాల్లో చదివే 14 నుంచి 18 యేళ్ల వయస్సు గల 35 వేలమంది విద్యార్థులతో సర్వేనిర్వహించారు.వీరిలో దాదాపు 20శాతం ప్రాంతీయ భాషల్లో ఉన్న రెండవతరగతి పాఠ్య పుస్తకాల్లోని పదాలు వాక్యాలను చదవలేకపోయారు. ఎన్‌సీఈఆర్‌టి-2017లో నిర్వహించిన సర్వేసైతం ఇదే విషయాన్ని తెలియచేసింది.అంటే దీనినిబట్టి ఆరేళ్లలో విద్యానాణ్యత మెరుగుపడలేదని అర్థమవుతుంది. విద్యార్థుల్లో సగం మంది చిన్నచిన్న భాగాహారాలను చేయలేకపోయారు. దాదాపు ఏడుశాతం విద్యార్థులు పాఠశాలకు, కళాశాలకు వెళ్లకుండా పనులబాట పడుతున్నట్లు నివేదిక వెల్లడించింది.ప్రాంతీయ భాషల్లో చదవడంలో బాలికలు, గణిత శాస్త్ర పరిజ్ఞానంలో



బాలురు మెరుగ్గా ఉన్నారు.తర్వాత కళలు,మానవీయ శాస్త్రాలకు సంబంధించిన కోర్సులను ఎంచుకోవడానికి విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, గణితం, సైన్స్‌కోర్సులలో అమ్మాయిల నమోదుశాతం తక్కువగా ఉంది. విద్యావిషయాల్లో వెనుకబడి ఉన్నా స్మార్ట్‌ఫోన్ వినియోగంలో పిల్లలు చురుగ్గా ఉన్నారు.సర్వేలో పాల్గొన్న విద్యార్థుల్లో సగానికిపైగా స్మార్ట్‌ఫోన్లు కలిగి ఉన్నారు. విద్యా సంబంధ అనుమానాలను నివృత్తి చేసుకోవడానికి, బిల్లులు చేయడానికి, బస్సు,రైల్వే టికెట్ బుక్ చేసుకోవడానికి, ఆన్‌లైన్ వీడియోలు చూడటానికి స్మార్ట్‌ఫోన్లను వినియోగిస్తున్నట్లు వారువెల్లడించారు. కొవిడ్ తర్వాత పాఠశాలల్లో స్మార్ట్ ఫోన్ల వినియోగంపెరిగింది.గ్రామీణ, పట్టణప్రాంతాల మధ్య డిజిటల్‌విద్యలో అంతరాయం తగ్గడమే కాకుండా, పల్లె జీవితాలపై సాంకేతికత గణనీయమైన ప్రభావం చూపుతుంది. కావున గ్రామీణ యువతనూతన సాంకేతికతను నేర్చుకుని వినియోగించడానికి ఆసక్తి చూపుతున్నారు. ఈ పరిస్థితులను బట్టి పల్లె,పట్టణాల్లో నాణ్యమైన డిజిటల్ పాఠశాల విద్యను అందించడానికి ప్రభుత్వాలు పాటుపడాలి. అలాగే ప్రపంచంలో అత్యున్నత విద్యా ప్రమాణాలు కలిగిన చైనా, సింగపూర్, అమెరికా, ఫిన్లాండ్ తదితర దేశాల ప్రయోగాత్మకత, పరిశీలన వంటి బోధన పద్ధతులను అమలుచేయాలి. విద్యార్థుల సమగ్ర వికాసానికి, నిర్భయంగా తమ కాళ్ల మీద నిలబడేలా తీర్చిదిద్దాల్సి ఉంది.పరీక్షల్లో ప్రతిభను ప్రదర్శించి ఉద్యోగాన్ని పొందాలనే ఏకైక లక్ష్యంతోనే భారత్‌లో పిల్లలు చదువులు కొనసాగిస్తున్నారు. కానీ తమజీవిత లక్ష్యాల సాధనకు అవసరమైన అసలైన జ్ఞానం వారికి అందడం లేదు. విద్యార్థులలో చదువుపట్ల భయం, ఆందోళన తొలగించేలా పాఠశాల విద్యలో సరైన సంస్కరణలు తేవడం తప్పనిసరి. విద్యార్థులు తమ మేధస్సును పూర్తిస్థాయిలో వినియోగించే విధంగా బోధన, అభ్యసన పద్ధతులు తీర్చిదిద్దాలి. బట్టీ విధానాన్ని తొలగించాలి.కార్పొరేట్ విద్యాసంస్థలు మార్కులే లక్ష్యంగా చేసుకొని బట్టీవిధానాన్ని ప్రోత్సహిస్తూ విద్యార్థులలోని వినూత్నతకు, సృజనాత్మకతకు మంగళం పాడుతున్నారు. ప్రచార పటాటోపమే తప్ప,విద్యార్థి సమగ్ర వికాసానికి విఘాతం కలుగుతుందనే వాస్తవాన్ని ప్రభుత్వాలు,సమాజం గ్రహించడం లేదు. దీనికితోడు ప్రభుత్వ విద్యలో మౌలిక వసతుల కొరత,పర్యవేక్షణ లోపం, అధికసంఖ్యలో ఖాళీలు ఉన్నాయి. ప్రభుత్వ విద్యలో గత మూడు దశాబ్దాలుగా క్యు.ఐ.పి, సి.ఎల్.ఎ.పి.ఎస్, ఎల్.ఇ.పి, సి.సి.ఇ.,3ఆర్, తొలిమెట్టు, ఉన్నతి లాంటి నిష్ప్రయోజన ప్రయోగాలను ప్రవేశపెట్టి ఉపాధ్యాయులను బోధనేతర పనులకు తోడు, బోధనలో స్వేచ్ఛ లేకుండా చేస్తున్నారు. జనవరి 2018 సంవత్సరం నుండి నీతి (ఎన్ఐటిఐ) ఆయోగ్ ఆధ్వర్యంలో సస్టైయిన బుల్ యాక్షన్ ఫర్ ట్రాన్స్-ఫార్మింగ్ హ్యూమన్ క్యాపిటల్ (ఎస్ఏటిహెచ్) ప్రారభించబడింది. దీనిద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేత విద్య, ఆరోగ్యరంగాలను మార్చాలనేది లక్ష్యం. 2023లో వీరుసర్వే ద్వారా గుర్తించిన అంశాలు. అవి దేశంలో 10లక్షల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పనిచేస్తున్న టీచర్ల పంపిణీ కూడా సమ పద్ధతిలో లేదు. అన్నిరాష్ట్రాలకు ఆర్థికభారం భరించే శక్తిలేదు. కాబట్టి కేంద్ర సహకారం అందించాలి. దేశవ్యాప్తంగా పాఠశాలల్లో రెండు నుండి ఐదు లక్షల మంది ఉపాధ్యాయులకు సరైన శిక్షణ లేదు. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలకు ప్రోత్సహం అవసరం. విద్యారంగానికి భారీ బడ్జెట్‌తో, మేధావులు, విద్యాభిమానులు సూచనలతో నిర్మాణాత్మకమైన చర్యలు అత్యంత అవసరమని వెల్లడించింది. ప్రపంచంలోనే అత్యధిక జనాభా, యువ జనాభా కలిగిన దేశంగా భారత్ వర్ధిల్లుతుంది. కావున విద్యార్థులకు సరైన భవిష్యత్తు నిర్మించడంలో అవసరమైన నాణ్యమైన విద్యానైపుణ్యాలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ భారతదేశాన్ని పురోగమింప చేయడానికి నాణ్యమైన విద్యను అందించడం ఒక్కటే సరైన మార్గం. యువత సామర్థ్యాన్ని అన్‌లాక్ చేయడం, యువత లో నాయకత్వ లక్షణాలు, అభివృద్ధి, ఆరోగ్యం, సామాజి కంగా అభివృద్ధి చెందే విధంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వాలపై ఉంది. ●

# తొలి అడుగు బడ్జెట్‌లో సానుకూల ఆశావాదం

డాక్టర్ తిరునహరి శేషు

తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్‌లో రాష్ట్ర అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ తన ఎన్నికల హామీలను నిలబెట్టుకునే ప్రయత్నం ప్రభుత్వం చేసిందనే చెప్పాలి.2024-25 ఆర్థికసంవత్సరానికి 275891 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో కొత్త ప్రభుత్వం తన ప్రాధాన్యతలను స్పష్టం చేసిందనే చెప్పాలి. గత సంవత్సరం సవరించిన బడ్జెట్ అంచనాల కంటే 51వేల కోట్ల రూపాయల అదనపు బడ్జెట్ ప్రవేశపెడుతున్న సందర్భంగా ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ గత ప్రభుత్వం లాగా లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ అంచనాలను పెంచి ఖర్చుచేయకుండా ప్రజలను మభ్యపెట్టడం అనే హామీ ఇస్తూ బడ్జెట్ కేటాయింపులను పూర్తిస్థాయిలో ఖర్చు చేస్తూ లక్ష్యాలను చేరుకోవడానికి తెలంగాణ ప్రజల కోసం ఏ సాహసం, ఏ త్యాగం చేయాడానికైనా ఎంతటి కష్టమైనా పడటానికి సిద్ధంగా ఉన్నామని బడ్జెట్ ప్రసంగంలో చెప్పటం ప్రజలలో ప్రభుత్వంపై విశ్వాసం కల్పించే ప్రయత్నం చేశారనే చెప్పాలి. వాస్తవిక బడ్జెట్ ప్రతిపాదన చేస్తున్నామనే మాట చెబుతూ గ్రామీణ అభివృద్ధికి నీటిపారుదల రంగాల అభివృద్ధికి కేటాయింపులను పెంచడమే కాకుండా సంక్షేమానికి సంక్షేమ రంగానికి పెద్దపీట వేశారనే చెప్పాలి. ముఖ్యంగా ఎన్నికల సందర్భంగా పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడానికి ప్రభుత్వంగా 53196 కోట్ల రూపాయలను కేటాయించి మాట నిలబెట్టుకునే ప్రయత్నంలో తొలి అడుగు



వేసింది అని చెప్పాలి. మొత్తం బడ్జెట్‌లో ఆరు గ్యారంటీల అమలుకి సింహభాగం కేటాయించారంటే అది ఒక విధంగా సాహసం అనేచెప్పాలి. రైతు భరోసా చేయూత, గృహజ్యోతి, మహాలక్ష్మి ఇందిరమ్మ ఇల్లు లాంటి గ్యారంటీలను పూర్తిస్థాయిలో సంతృప్తిస్థాయిలో అమలు చేయాలంటే మరొక 20 వేల కోట్ల రూపాయలు కేటాయించాల్సిన అవసరం ఉంటుంది. గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకానికి 12వేల కోట్ల రూపాయలను కేటాయించి ఖర్చు చేయలేదు కానీ ఈ బడ్జెట్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకానికి 7740 కోట్ల రూపాయలు కేటాయించిన ప్రభుత్వం ఈ కేటాయింపులతోపాటు కేంద్ర ప్రభుత్వ పథకమైన ప్రధానమంత్రి రోజ్‌గారి యోజన పథకంతో అనుసంధానం చేసుకోగలిగితే పేదల సొంత ఇంటి కల లక్ష్యాన్ని చేరుకోవచ్చునే నమ్మకాన్ని ఈ ప్రభుత్వమైనా ప్రజలకు కల్పించాలి. విద్యారంగానికి వ్యవసాయ రంగానికి మరింత ఎక్కువ నిధులు బడ్జెట్‌లో కేటాయిస్తే బాగుండేది. బడ్జెట్‌లో అభివృద్ధికి సహకరించే మూలధన వ్యయం 24వేల కోట్ల రూపాయల నుండి 29వేల కోట్లరూపాయలకు పెంచటం ఆహ్వానించదగిన పరిణామమే. బడ్జెట్ నిధులు పన్నుల ద్వారా లక్షాముప్పై ఎనిమిదివేల కోట్ల రూపాయలు అప్పుల ద్వారా 59వేల కోట్ల రూపాయలను సమకూర్చుకోవాలనే నిర్ణయం భవిష్యత్తులో ప్రజలపై భారంపడే అవకాశం లేకపోలేదు. గత ప్రభుత్వం రెండు లక్షల 90వేల కోట్ల రూపాయలతో బడ్జెట్ ప్రవేశపెట్టినా,ఆ బడ్జెట్ ప్రతిపాదనలు పూర్తిగా ఖర్చు చేయలేకపోయింది. గత సంవత్సరమేకాదు బిఆర్ఎస్ ప్రభుత్వంప్రవేశపెట్టిన 10బడ్జెట్‌లలోని ఏ బడ్జెట్‌లోనూ ప్రతిపాదనలు కేటాయింపులు పూర్తిస్థాయిలో ఖర్చుచేయలేదు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలిబడ్జెట్ ప్రతిపాదనలు కేటాయింపులు పూర్తిస్థాయిలో ఖర్చుచేయగలిగితే అది ప్రజలకోసం ప్రభుత్వం వేసినతొలిఅడుగులో విజయంసాధించినట్లుగానే భావించాలి. ●

# యాంటి బయాటిక్స్ వాడకం లాభమా!నష్టమా?

మోటె చిరంజీవి

దేశంలో యాంటీబయాటిక్స్ వాడకం రోజురోజుకు పెరుగుతుంది. తరచుగా యాంటీబయాటిక్స్ గురించి ప్రజలు భయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు మొదలుకొని వృద్ధులవరకు ఆందోళన చెందుతున్నారు.చాలా మందికి చిన్నచిన్న వ్యాధులు వచ్చినప్పుడు యాంటీ బయాటిక్స్‌ను వాడుతారు. యాంటీబయాటిక్స్ అనేది యాంటీ మైక్రోబాల్ పదార్థాలు. ఇవి బ్యాక్టీరియాకు వ్యతిరేకంగా చురుకుగా ఉంటాయి. బ్యాక్టీరియా వల్ల కలిగే ఇన్ఫెక్షన్‌లకు చికిత్స చేయడానికి ఉపయోగించే అత్యంత సాధారణ యాంటి బాక్టీరియల్ ఏజెంట్‌గా పనిచేస్తాయి. అవి బ్యాక్టీరియాను చంపడం లేదా బ్యాక్టీరియాను పెరగకుండా చేయడం ద్వారా మానవులలో బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు చికిత్సచేసే మందులు అయిప్పటికీ, సాధారణంగా సూచించబడినప్పటికీ, వాటి వినియోగానికి సంబంధించి చాలా ప్రశ్నలు, చాలా గందరగోళం కలిగిస్తున్నాయి. సాధారణంగా దగ్గు, తక్కువస్థాయి జ్వరం లేదా అతిసారం వంటివి వచ్చినప్పుడు మితిమీరిన యాంటీబయాటిక్స్ వాడుతారు. ఇది ఆరోగ్యానికి ప్రమాదకరం. అంటు వ్యాధులను ఎదుర్కోవడంలో యాంటీబయాటిక్స్ కీలకపాత్ర పోషిస్తుండగా, అవి దుష్ప్రభావాలను కలిగిస్తాయని అర్థం చేసుకోవడం కూడా చాలా అవసరం. ఇవి వికారం, వాంతులు, విరోచనాలు వంటి తేలికపాటి ఉపద్రవాలనుండి అలెర్జీ ప్రతి చర్యలు, యాంటీ బయోటిక్ నిరోధక వంటి మరింత తీవ్రమైన వాటి వరకు ఉంటాయి. కొన్ని యాంటీబయాటిక్స్ అసాధారణ అలసట, మైకములేదా తలనొప్పికి కూడా కారణంకావచ్చు. యాంటీ బయాటిక్స్ తీసుకున్న తర్వాత వాటితో ఏమైనా ఇబ్బంది ఉన్నట్లయితే, ఏవైనా దుష్ప్రభావాలు కలిగితే తక్షణమే వైద్యుల దృష్టికితీసుకెళ్లడం చాలాముఖ్యం. యాంటీబయాటిక్స్ అనేవి బ్యాక్టీరియాను చంపడానికి ఉపయోగించే మందులు. బ్యాక్టీరియాలు అనేవి చాలా చిన్న జీవులు. ఇందులో కొన్ని హానికరంచేస్తే మరికొన్ని సహాయకరంగా పనిచేస్తాయి.ఈ యాంటీబయాటిక్స్‌ను ఏదైనా జీవిలో ప్రవేశపెట్టడానికి ముందు ప్రజలు తరచుగా బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ల నుండి అనారోగ్యానికి గురవుతారు. ఇప్పుడు అనేక అంటు వ్యాధులను అరికట్టడానికి ఎంతగానో తోడ్పడుతాయి. దేశంలో యాంటీబయాటిక్స్ దుర్వినియోగంపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి సంసిద్ధమయింది. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా ఇకపై ఎవరికి యాంటీబయాటిక్స్ ఇవ్వవద్దని ఫార్మసిస్ట్ అసోసియేషన్‌లకు పెట్టిన నిబంధనలను జారీ చేసింది.పరిమితికి మించి దేశంలో యాంటీబయాటిక్స్ వాడకం విపరీతంగా పెరిగిపోయింది. కాబట్టి ఏ చిన్నరోగానికైనా యాంటీబయాటిక్స్ వాడకం సర్వసాధారణమైపోయింది.



చిన్న పిల్లలకు కూడా ఇష్టరీతిగా వీటిని అందిస్తున్నారు. దీనివల్ల రోగకారక క్రిములు యాంటీ బయాటిక్స్‌ను తట్టుకునే శక్తిని పెంపొందించుకుంటున్న సందర్భాలు ఎదురవుతున్నాయి.రాబోయే కాలంలో యాంటీబయాటిక్స్ పనిచేయకుండాపోతాయి. ఇప్పటికే చాలామందికి యాంటీబయాటిక్స్ పనిచేయడం లేదు. ఈ నేపథ్యంలో అప్రమత్తమైనటువంటి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ ఇటీవల కాలంలో ఫార్మసిస్టులకు లేఖలురాసి యాంటీబయాటిక్స్ వాడకంపై కఠిన నిబంధనలు జారీచేసింది. స్టేట్ ఆఫ్ దివరల్డ్‌యాంటీ బయాటిక్స్ 2021 అధ్యయనం ప్రకారం భారతదేశంలో యాంటీబయాటిక్స్ వాడకం అనూహ్యంగా పెరిగింది. గత దశాబ్దంలో తలసరి వినియోగంలో 30శాతం పెరిగింది. యాంటీబయాటిక్స్ కొన్ని వ్యాధులకు సంబంధించినటువంటి బ్యాక్టీరియాలను చంపడానికి ఉపయోగించే మందులు పని చేసినప్పటికీ, వీటి జెర్మ్స్ కొన్ని వ్యాధులకు సంబంధించినటువంటి బ్యాక్టీరియాలను చంపడానికి ఉపయోగించే మందులుగా పనిచేసినప్పటికీ, వీటి జెర్మ్స్ యొక్క కొన్ని సమూహాలు ఈ మందులకు అనుగుణంగా కూడా మారవచ్చు,యాంటీబయాటిక్స్ వాటిని చంపలేని విధంగా మారవచ్చు. దీన్నే యాంటీబయాటిక్ రెసిస్టేన్స్ అంటారు. యాంటీబోటిక్ నిరోధకత ప్రపంచవ్యాప్తంగా ప్రమాదకర స్థాయిలో పెరుగుతుంది. కొత్త నిరోధక యంత్రాంగాలు ప్రపంచవ్యాప్తంగా పుట్టుకొస్తున్నాయి.వ్యాప్తి చెందుతున్నాయి. ఈ యాంటీ బయాటిక్స్‌లో ముఖ్యంగా యాంటీ బయాటిక్స్ రెసిస్టెన్స్ గురించి తెలుసుకోవాలి. యాంటీ బయాటిక్స్ దుర్వినియోగం,మితిమీరినటువంటి వినియోగం వలన నిరోధకత,ప్రక్రియ వేగవంతం అవుతుంది.ఈయాంటీ బయాటిక్స్‌ను ఉపయోగించాలి అన్నప్పుడు ఆరోగ్య నిపుణులను గాని, డాక్టర్లను గాని సంప్రదించాలి. వైరల్ ఇన్ఫెక్షన్ల కోసం వీటిని ఉపయోగించవద్దు.డాక్టర్ మీకు యాంటీబయాటిక్స్ అవసరం లేదనిచెప్తే వాటిని ఎప్పుడూ కూడా డిమాండ్ చేయవద్దు. మిగిలిపోయిన యాంటీబయాటిక్‌లను ఎప్పుడు ఉపయోగించవద్దు. ఆహారాన్ని పరిశుభ్రంగా తయారు చేసుకుని నిల్వ చేయనటువంటి ఆహారాన్ని తీసుకోవాలి. ఆరోగ్యకరమైన జంతువులలో పెరుగుదలను ప్రోత్సహించడానికి లేదా వ్యాధి నివారణకు యాంటీబయాటిక్స్‌ను ఉపయోగించకుండా ఉత్పత్తి చేయబడిన ఆహారాన్ని తీసుకుంటే వాటి వాడకం అవసరం ఉండదు. యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ అనేది ప్రపంచ ఆరోగ్యానికి ఆహార భద్రతకు, నేటి అభివృద్ధికి అతిపెద్ద సవాల్‌లో ఒకటి.ఎవరైనా,ఏ వయస్సు వారైనా, ఏదేశంలోనైనా ప్రభావితం కావచ్చు. యాంటీ బయాటిక్స్ నిరోధక సహజంగా సంభవిస్తుంది. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి, శుభ్రమైన ఆహారం తీసుకుంటూ, వ్యాధిగ్రస్తులకు దూరంగా ఉంటూ, వారు వాడినటువంటి రేజర్లు, తువ్వాళ్లు, బ్రష్‌ల వంటివి వ్యక్తిగత వస్తువులను వాడకుండా,ఆహారం లేదా పానీయాలను ఇతరులతో పంచుకోకుండా ఉన్నప్పుడే ఈ యాంటీ బయాటిక్స్‌ను వాడే అవసరం ఉండదు. వీటి వాడకంవల్ల అనేక ఆపదలు కలిగిప్పటికీ, అనివార్యమైనటువంటి పరిస్థితుల్లో వీటిని వినియోగిస్తారు. అందుకే అతి తీవ్రమైన బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా శక్తివంతమైన సాధానాలుగా వీటిని వినియోగించాలే తప్ప, చిన్న అనారోగ్యాలకు వెళ్లే నివారణగా ఉండకూడదు. అందుకే వీటిని ఎంత పొదుపుగా వాడితే అంత మంచిది. వైద్యుల సలహా మేరకు వీటిని వినియోగించాలి. వీటి అతి వినియోగం ఆరోగ్యానికి హానికరం అవుతుంది. దీనిని ప్రతి ఒక్కరూ గమనించుకోవాలి. ●

## నరసరావుపేట పార్లమెంట్ వైసిపి ఇన్‌చార్జి
# అనిల్‌కుమార్‌కు ఘనస్వాగతం

చిలకలూరిపేట,ఫిబ్రవరి14,ప్రభాతవార్త: నరసరావుపేట పార్లమెంట్ వైసిపి ఇన్‌చార్జి అనిల్‌కుమార్ యాదవ్‌కు బుధవారం చిలకలూరిపేట సరిహద్దులలో బొప్పూడి ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం వద్ద చిలకలూరిపేట వైసిపి ఇన్‌చార్జి మల్లెల రాజేష్‌నాయుడు ఘనస్వాగతం పలికారు. అనంతరం పట్టణంలో అడ్డరోడ్డు సెంటర్‌వద్ద క్రేన్‌తో భారీ గజమాలనుఅనిల్‌కుమార్ యాదవ్‌కు మల్లెల రాజేష్‌నాయుడు ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు వేశారు. అక్కడనుంచి భారీ ర్యాలీతో పట్టణంలోని పురుషోత్తమపట్నం మీదుగా వెళుతుండగాఆ గ్రామంలో యాదవ సామాజిక వర్గంవారు



ఎద్దులబండిని ఏర్పాటుచేసి దానిపై అనిల్‌కుమార్ యాదవ్‌ను ఎక్కించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అంకమ్మతల్లి దేవాలయం వద్ద అనిల్‌కుమార్ యాదవ్ పూజలు చేశారు. మండలంలోని పోతవరం గ్రామం వద్ద ఉన్న డాక్టర్ వైఎస్ఆర్, సోమేపల్లి విగ్రహలకు అనిల్‌కుమార్ యాదవ్ రాజేష్‌నాయుడు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మద్దిరాల గ్రామం వద్ద చిలకలూరిపేట ఎంపిపి,జడ్‌పిటిసి, మూడు మండలాల పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. అదేవిధంగా యడవల్లి, కట్టుబడివారిపాలెం గ్రామాలలో కూడా అనిల్‌కుమార్ యాదవ్‌కు ఆత్మీయ స్వాగతం పలికి గజమాలలలో సత్కరించారు. అక్కడనుంచి కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి సన్నిధిలోజిల్లా వైసిపి అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నరసరావుపేట శాసన సభ్యుడు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, అనిల్ యాదవ్, మల్లెల రాజేష్‌నాయుడకు ఆలయ పండితులుఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. త్రికోటేశ్వర స్వామి



సన్నిధిలో ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అక్కడనుంచి పెట్లూరివారిపాలెం గ్రామం మీదుగా నరసరావుపేట బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు ద్విచక్రవాహనాలు, కార్లతో భారీ ర్యాలీగా అనిల్‌కుమార్‌తో కలసి వెళ్లారు.

# చట్టసభల్లో మహిళా ప్రాతినిధ్యం అవసరం

### --ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ వెల్లడి
### --మహిళా అధ్యాయన కేంద్రంలో రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త : వర్సిటీ మహిళా అధ్యాయన కేంద్రం ఆధ్వర్యంలో చట్టసభల్లో మహిళా ప్రాధాన్యత రాజకీయ సాధికారత అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు వర్సిటీలోని వేణుగోపాల్‌రెడ్డి సెమినార్ హాల్లో ప్రారంభమైంది. ఈ సదసుకు కేంద్రం డైరెక్టర్ సదస్సు సంచాలకులు డాక్టర్ కె.వి.శాంతిశ్రీ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ మాటాల్డుతూ మహిళా రాజకీయ సాధికారత అనేది ఆహ్వానించదగ్గ విషయమని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ చెప్పినట్లు మహిళలకు పూర్తి స్వేచ్ఛ,స్వాతంత్రం కల్పించినప్పుడే మహిళలతో




పాటు దేశాభివృద్ధి కూడా సాధ్యమవుతుందనే నానుడి వాస్తవ రూపంలోకి రావాలి సన అవసరం ఉందన్నారు. మహిళా సాధికారతన విషయంలో ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలన్నారు. చట్టసభ ప్రాతినిధ్య చట్టంలో మహిళా సాధికారతకు పుష్కలంగా అవకాశాలు ఉన్నట్లు వివరించారు. మరో వక్త నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ కు చెందిన డాక్టర్ వాణిశ్రీ జోసఫ్ మాటాల్డుతూ చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం ఎందుకు తక్కువగా ఉంటుందో వివరించారు. రిజిస్ట్రార్ ఆచార్య కరుణ మాట్లాడుతూ చట్టసభలో మహిళలకు ప్రాతినిధ్యం కలిపంచే చట్టం రావడం హర్షించదగ్గ విషయమన్నారు. సదస్సు డైరెక్టర్ డాక్టర్ శాంతిశ్రీ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో నెలకొన్న మహిళ స్థితిగతులను వివరించి సమకాలీన అంశాలపై జాతీయ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. మహిళకు చట్టసభల ప్రాతినిధ్యం గతంలో ఎలా ఉంది అనే విషయాలను వివరించారు. అదేవిధంగా వర్సిటీలో మహిళలను, చుట్టుపక్కల గ్రామాల్లో మహిళలను చైతన్య పరిచే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సదసులో ఆర్ట్స కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ స్వరూపరాణి, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.గంగాధరరావు, దూరవిద్య కేంద్రం డైరెక్టర్ డాక్టర్ భట్టు నాగరాజు, సోషల్ సైన్సెస్ విభాగం డీన్ ఆచార్య త్రిమూర్తిరావు, సిడిసి డీన్ ఆచార్య కె.మధుబాబు, అంబేడ్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య అశోక్‌కుమార్, జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ జి.అనిత, దూరవిద్య పరీక్షల కోఆర్డినేటర్ డాక్టర్ కె.సోమశేఖర్, టూరిజం విభాగాధిపతి డాక్టర్ పూర్ణచంద్రరావు, అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొన్నారు.

## 16న దేశవ్యాప్త కార్మికసమ్మె గ్రామీణ బంద్‌ను విజయవంతం చేద్దాం

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త : ఈనెల 16వ తేదిన దేశవ్యాప్తంగా జాతీయ కార్మిక సంఘాలు, రైతు సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు పారి శ్రామిక సమ్మె గ్రామీణ బంధ్‌ను విజయవంతం చేద్దామని ప్రగతిశీల కార్మిక సమాఖ్య నగర కార్యదర్శి ఎన్.పోతురాజు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక బ్రాడీపేట అంబేడ్కర్ కూడలి వద్ద వివిధ ప్రజా సంఘాల కార్మిక సంఘాల చేత జాతీయ బంద్‌కు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోతురాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాల కారణంగా 2014వరకు రైతులు ఆత్మహత్యలు ఆకలి చావులతో వ్యవసాయ రంగం కుదేలైందని ఆరోపించారు. ఎన్ డి ఏ సారధ్యంలో బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే నరేంద్రమోడీ నాయకత్వంలో వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ల చేతుల్లో పెట్టి రైతులకు వారి భూముల్లోనే వారిని కూలీలుగా మార్చే వ్యవసాయ చట్టాలను తెచ్చి రైతులన ప్రతిఘటన పోరాటాలకు



ఉద్యమ ఊపిరిలోదిందని ఆరోపించారు. పారిశ్రామిక కార్మికులను బానిసలుగా మార్చే విధంగా కనీస గిట్టుబాటు ధరను ప్రకటించకపోవడం, 12గంటల పని ఉద్యోగభద్రత, కనీస కార్మిక చట్టాలు అమలుకు నోచుకోకపోవడం వంటి 4 దుర్మార్గ పూరిత చట్టాలను తీసుకొచ్చిందని ఆరోపించారు. కార్మికులు రైతులు, రైతు కూలీలు సంఘటన పోరాడి ప్రజా వ్యతిరేక చట్టాలను ఎండగట్టాలని అటువంటి చట్టాలను రద్దుచేసేలా పోరాడాలని జాతీయస్థాయిలో ఫిబ్రవరి 16వ తేదిన జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో పికెస్ నగర అధ్యక్షులు యోహాన్, కెవిపిఎస్ నాగేశ్వరరావు, భారత్ బచావో బి.కోటేశ్వరరావు, రైతు కూలీ సంఘం నాదెండ్ల బ్రహ్మయ్య, పిడిఎఫ్, డి.సుధాకర్, భీమ్‌సేన్ సేవాదళ్ నల్లపు నీలాంబరం, ఆర్పిఐ ముత్తయ్య, ఎంహెచ్‌పిఎస్ షేక్ ఖాజావలి, ఏపి ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం గంట

# గుంటూరు వార్త

## నేటి తరానికి నవలా సాహిత్యం విలువలు తెలియాలి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త : ఆధునిక సమాజానికి నవల సాహిత్యం పై కనీస అవగాహన ఉండేవిధంగా రచనలు రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఏఎన్‌యు రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి పేర్కొన్నారు. వర్సిటీలోని తెలుగు ప్రాచ్య భాషా విభాగంలో సంస్కృతాంధ్ర నవలా సాహిత్యం-సామాజిక చైతన్యం అనే అంశంపై రెండు రోజుల



జాతీయ సదస్సు బుధవారం ప్రారంభమైంది. ఈ సదస్సుకు విభాగాధిపతి, సదస్సు డైరెక్టర ఆచార్య ఈ.మాధి అధ్యక్షోపన్యాసం చేశారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి మాట్లాడుత సంస్కృతాంధ్ర నవలా సాహిత్యం సామాజిక చైతన్యమని, ఈ శీర్షిక నేపధ్యాన్ని వివరించారు. కీలకోపన్యాసకులుగా పాల్గొన్న బెనారస్ హిందూ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆచార్య బూదాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలుగు నవల ఆవిర్భావం, వికాసం, ఆధునిక కాలంలో నవలా సాహిత్యం యొక్క ప్రాధాన్యం నేటి తరానికి నవలా సాహిత్యం పఠనం వల్ల కలిగే ప్రయోజనానిన విశ్లేషించారు. మరొక కీలకపాత్ర సమర్పకులుగా పాల్గొన్న సంస్కృత అకాడమీ సంచాలకులు ఆచార్య కె.నీలకంఠం మాట్లాడుతూ సంస్కృత నవలా లక్షణాలను, సంస్కృత సాహిత్యంలో ఆధునిక ప్రక్రియమైన నవలా సాహిత్యాన్ని, ఇతర సంస్కృత నవలలను గురించి వివరించారు. ఆత్మీయ అతిధులుగా పాల్గొన్న రిజిస్ట్రార్ ఆచార్య కరుణ మాట్లాడుతూ తెలుగు, ఆంగ్ల నవలా సాహిత్యం యొక్క తూలనాత్మకతను వివరించారు. ఆర్ట్స కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ స్వరూపరాణి మాట్లాడుతూ నవలా సాహిత్యం, సామాజిక చైతన్యానికి దర్పణం అని అన్నారు. బిఓఎస్ చైర్మన ఆచార్య ఎస్.వి.కృష్ణారావు మాట్లాడుతూ నవల సాహిత్యం మానవ జీవనంపై పెనుప్రభావం చూపిన ప్రక్రియను వివరించారు. ఈ సదస్సులో డాక్టర్ యశ్వంత్‌రెడ్డి, డాక్టర్ పవన్, డాక్టర్ పి.వాసు, డాక్టర్ లలిత కుమారి, డాక్టర్ బలరామ్, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిటీలోని 7 ప్రాంతాల్లో వైద్యశిబిరాలు

గుంటూరు నగరపాలక సంస్థ, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త : నగరంలోని శారదా కాలనీ, సంగడిగుంట తదితర ప్రాంతాల్లో ప్రజల అనారోగ్య సమస్యల సత్వర పరిష్కారానికి 7ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు, తాగునీటి శాంపిల్స్, ఇంటింటి ఆరోగ్య సర్వే చేపట్టామని, ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా ఏమైనా అనారోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే మెడికల్ క్యాంప్‌లో సంప్రదించాలని నగర కమీషనర్ కీర్తి చేకూరి తెలిపారు. బుధవారం శారదా కాలనీలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌లను పరిశీలించి వైద్యులతో మాట్లాడి క్యాంపుల్లో వైద్య సేవలపై తగు ఆదేశాలు జారీచేశారు. శారదాకాలనీ 9వ లైన్ 150వ వార్డు సచివాలయంలో, 4వలైన్ అభయాంజనేయస్వామి కళ్యాణమండపం, 15వ లైన్ ఇమ్మానియేలు ప్రార్ధనా మందిరంలో, కారి్మకుల కాలనీ డిఆర్ ఫంక్షన్ హాల్లో, బిబి నగర్ ఇమ్మడి ఫంక్షన్ హాల్లో, లాంచేస్టర్‌రోడ్డు కానూరు దివ్య హాల్, ఎల్ఆర్ కాలనీ, దేవర కళ్యాణ మండపంలో వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో ప్రత్యేక మెడికల్ క్యాంపులు



ఏర్పాటుచేశామన్నారు. ప్రతి క్యాంప్‌కి డిప్యూటీ కమీషనర్ల ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులకు బాద్యతలు కేటాయించామని తెలిపారు. ప్రతిరోజు తాగునీటి సరఫరా జరిగే సమయంలో 520క్లోరిన్ శాంపిల్స్‌ని ఎమినిటి కార్యదర్శులు తీస్తున్నారని, శారదాకాలనీ, సంగడిగుంట, లాంచేస్టర్ రోడ్డు తదితర ప్రాంతాల్లో 32మంది ఎమినిటి కార్యదర్శులు ద్వారా ప్రతి వీధిలో తాగునీరు అందిస్తున్న ట్యాంకర్ల వద్ద కూడా క్లోరిన్ శాంపిల్స్ తీస్తున్నారని,.క్లోరిన్ తగిన మోతాదులోనే ఉందన్నారు. అనుమానిత ప్రాంతాల్లోని 35వార్డు సచివాలయాల పరిధిలో సుమారు 105మందికి పైగా వెల్ఫేర్, ఏఎన్ఎం, మహిళాపోలీసులు, 560మంది వాలంటీర్లు బృందాలుగా ఇంటింటి ఆరోగ్య సర్వే చేస్తున్నారని, సర్వేలో ఎవరికైనా అనారోగ్య సమస్యలు గుర్తిస్తే వెంటనే ఆయా లైన్లకు కేటాయించిన నోడల్ అధికారుల ద్వారా పట్టణ ఆరోగ్యకేంద్రాలకు సమాచారం ఇస్తున్నారన్నారు. పర్యటనలో ఎంహెచ్ఓ మధుసూధన్, రెవెన్యూ అధికారి బాలాజీ బాష, ఎస్ఎస్‌లు ఆనందకుమార్, సోమశేఖర్

## మహిళా రిజర్వేషన్ బిల్లు ఆహ్వానించదగిందే

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త : మహిళా సాధికారత కోసం, వారు కోరుకున్న స్వేచ్ఛాస్వాతంత్రాల కోసం సమాజంలో తాము అంతర్భాగమే అని నిరూపించుకునేలా ఉండేందుకు వచ్చిన చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించే బిల్లుకు ఆమోదం రావడం ఆహ్వానించదగిన విషయమని ఏఎన్యూ రెక్టార్ ఆచార్య పి.వరప్రసాద్ మూర్తి అన్నారు. వర్సిటీలోని మహిళా అధ్యాయన కేంద్రం ఆధ్వర్యంలో రెండురోజులుగా జరుగుతున్న చట్టసభల్లో మహిళల ప్రాధాన్యత రాజకీయ సాధికారత అనే జాతీయ సదస్సు బుధవారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న రెక్టార్ మాట్లాడుతూ సమాజంలో మహిళలు సమప్రాధాన్యత ఉండాలని అందుకు అన్ని రకాల అవకాశలు వాళ్ళకు కల్పించాలన్నారు. వర్సిటీలో విసి రాజశేఖర పాలనా పరమైన పదవుల్లో మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పించినట్లు పేర్కొన్నారు. వర్సిటీలో మహిళలకు ఎప్పుడు సముచిత స్థానం కలిస్తుందని పేర్కొన్నారు.

# జెండా మోసిన ప్రతి భుజాన్ని గుర్తుంచుకుంటాం : యరపతినేని

మాచర్ల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్తః స్థానికంగా మన పార్టీ ఎమ్మెల్యే అధికారంలో లేకపోయినా, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటికీ పార్టీని నమ్ముకొని జెండా మోసి ప్రతి భుజాన్ని గుర్తించుకుంటామని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పట్టణంలోని నెహ్రూనగర్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ కార్యకర్తలను ఇబ్బందిపెట్టినా వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. అక్రమ కేసులతో పార్టీ నేతలను ఇబ్బంది పెట్టిన పోలీసు అధికారులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఎర్రడైరీలో ఎక్కిన వారి పోస్టింగ్ ఊస్టింగే అన్నారు. వెల్దుర్తి ఎస్ఐను ఉద్దేశించి మాట్లాడుతూ నీ యూనిఫాం విప్పించి నీ పోస్టింగ్ తీసేసి నీ స్టేషన్లోనే నీపై కేసులు పెట్టి జైలుకు పంపిస్తాం అంటూ హెచ్చరించారు. దొంగమందు అమ్ముకునే



పిన్నెల్లి సోదరుల గురించి ఆలోచిస్తామన్నారు. తాను, బ్రహ్మారెడ్డి మీకు అన్నదమ్ముల్లా ఉంటామని, మీకే కష్టమొచ్చినా ఆదుకుంటామన్నారు. రానున్నది టీడీపీ ప్రభుత్వమేనన్నారు. బ్రహ్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు అందరు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు.

**నేతలు అప్రమత్తంగా ఉండాలి : బ్రహ్మారెడ్డి**

అక్రమ కేసులు పెట్టేందుకు చూస్తున్నారని, టీడీపీ, జనసేన నేతలు అప్రమత్తంగా ఉండాలని టీడీపీ



నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. 200 పొట్లాలు గంజాయి దిగిందని, తెలంగాణ నుంచి మద్యం లోడులు కూడా తెప్పిస్తారని, అవి ఏ ఇంట్లో ప్రత్యక్ష మవుతాయోనని భయంగా ఉందన్నారు. టీడీపీ, జనసేన నేతలు తమ గృహాల ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. తమ పార్టీ నేతలు, కార్యకర్తలపై కేసులు పెడితే సహించేది లేదని సెబ్ అధికారులనుద్దేశించి అనానరు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గుక్కెడు నీళ్లు ఇవ్వలేకపోతున్నారని, వీధివీధినా లిక్కర్ మాత్రం అమ్ముతున్నారని ఎద్దేవా చేశారు. పల్లెల్లో నెలకు రూ. 500 చొప్పున నీటిని కొనుక్కునే పరిస్థితి దాపురించిందన్నారు. మరోమారు వైసీపీ గెలిస్తే అవయవాలను అమ్మేస్తారన్నారు. తనకు ఒక్క అవకాశమిచ్చి గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నడిపిస్తానన్నారు.

**భారీగా చేరికలు:**

టీడీపీలో భారీగా చేరికలు జరిగాయి. గతంలో ఎమ్మెల్యే పీఆర్కేకు సన్నిహితులుగా ఉన్న యెనుముల కేశవరెడ్డి, విద్యాధరణి మురళిలు టీడీపీ కండువా కప్పుకున్నారు. పట్టణానికి చెందిన పలువురు మాజీ కౌన్సిలర్లు, వందల సంఖ్యలో ప్రజలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ముందుగా పట్టణంలో భారీ ర్యాలీ జరిపారు.

## నరసరావుపేటలో అనీల్‌కుమార్ యాదవ్ బహిరంగ సభ విజయవంతం

నరసరావుపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో వైకాపా ఎం.పి.అభ్యర్థి అనీల్‌కుమార్ యాదవ్‌కు స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ, ర్యాలీలు విజయవంతమయ్యాయి. పార్టీ నాయకులు, ప్రజలు, రాజకీయ పక్షాలు ఊహించని దాని కన్నా మిన్నగా ఈ కార్యక్రమాలు విజయవంతం కావడం పట్ల అధికారపార్టీలో నూతన ఉత్సాహం కనిపించింది. మండలంలోని కోటప్పకొండ నుండి ప్రారంభమైన ర్యాలీలో వందలాది వాహనాలు పాల్గొనడం, వేలాది మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనీల్‌కుమార్ యాదవ్ అభిమానులు హాజరుకావడం జరిగింది. కోటప్పకొండ ఘాట్‌రోడ్డు నుండి అచ్చమ్మపాలెం, పెట్లూరి వారి పాలెం, ఉప్పలపాడు, లింగం గుంట్ల బైపాస్ రోడ్డు , ఆర్టీసీ బస్టాండ్, ఓవర్ బ్రిడ్జి, మల్లమ్మసెంటర్, శివునిబొమ్మ సెంటర్, గడియారస్తంభం సెంటర్, ప్రభుత్వ ఆసుపత్రి మీదుగా పాత పల్నాడు బస్టాండ్ వరకు ఈ కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. ఫోర్ వీలర్స్‌కు,




టూ వీలర్స్‌కు భారీగా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ జెండాలు, కండువాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకొని కార్యకర్తలు సిఎం జగన్‌కు, పార్టీకి జైజైలు పలుకుతూ ముందుకు సాగారు. వినూత్నంగా దాదాపు 10 కిలో మీటర్లకు పైగా దారి పొడవున వివిధ రూపాలలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ఆకట్టుకున్నాయి. అదే విధంగా డిజేలు, కనకతప్పెట్లు, యువత కేరింతలతో పూర్తి ఉత్సాహంగా ర్యాలీ కొనసాగింది. ఇటీవలకాలంలో ఇటువంటి ర్యాలీలు కనిపించలేదని ఆయా వర్గాల ప్రజలు తెలిపారు. పెట్లూరివారిపాలెం గ్రామంలో భారీ క్రేన్‌తో గజమాలను అనీల్‌కుమార్ యాదవ్‌కు, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి అభిమానులు సమర్పించారు. అదే విధంగా అచ్చమ్మపాలెం, ఉప్పలపాడు గ్రామాల వద్ద గ్రామ పెద్దలు, పార్టీ అభిమానులు పూలమాలలు, శాలువాలతో అనీల్‌కుమార్‌ను సత్కరించారు. ఆయా గ్రామాలలోని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ర్యాలీ మార్గంలో పలు ప్రాంతాల్లో పార్టీ శ్రేణులు ర్యాలీలో పాల్గొనే వారి కోసం మజ్జిగ, మంచినీరు, అల్పాహారం అందించారు. బహిరంగ సభకు సైతం వేలాది మంది హాజరు కావడం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపడంతో పాటు ఎం.పి.అభ్యర్థి అనీల్‌కుమార్ యాదవ్‌కు బ్రహ్మాండమైన స్వాగతం పలకడం జరిగిందని పార్టీ నాయకులు తెలిపారు.

## ఘనంగా నశీర్ జన్మదిన వేడుకలు





గుంటూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి: గుంటూరుతూర్పుతెదేపా ఇన్‌చార్జి మొహమ్మద్ నశీర్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా టిడిపి కార్యాలయం, గుంటూరు తూర్పు నియోజకవర్గ పార్టీ కార్యాలయాల్లో నేతలు బర్త్‌డేకేక్‌ను కట్‌చేసి నసీర్‌కు శుభాకాంక్షలుతెలిపారు. ఆయా కార్యక్రమాల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



గ్రంథి సుబ్బారావు జయంతి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి విడదల రజినీ (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL DISTRICT JUDGE AND SESSIONS JUDGE CUM ADDITIONAL FAMILY COURT, MEDCHAL
NOTICE

## అమరావతిపై నిజాలను చూపిస్తుంటే వైకాపాకు ఉలుకెందుకు? : 'ప్రత్తిపాటి'

చిలకలూరిపేట,ఫిబ్రవరి14,ప్రభాతవార్త: రైతుల పక్షాన ఎవరోవచ్చి అమరావతిపై నిజాలను చూపిస్తుంటే జగన్‌కు, వైకాపాకు అంత ఉలుకెందుకు అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు. బుధవారం తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అమరావతి విషయంలో జగన్, వైకాపా ఎలాంటి కుట్రలు, ఏ తప్పు చేయకుంటే రైతుల త్యాగాలకు ద్రోహం చేయకుంటే, రాజధాని ఫైల్స్ సినిమా ట్రైలర్లు చూసే ఎందుకంత భయపడుతున్నారు అని ప్రశ్నించారు. వ్యూహం, యాత్ర వంటి సినిమాలకు లేని అభ్యంతరాలు రాజధాని ఫైల్స్ సినిమా విషయంలో ఎందుకు అని ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. రాజధాని ఫైల్స్ చిత్రం విషయంలో వైకాపా నాయకులు వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలు, కోర్టులలో కేసులు, వివాదాలపై ప్రత్తిపాటి మాట్లాడుతూ ఎవరిని అప్రతిష్టపాలు చేయవలసిన అవసరం, అగత్యం రాజధాని ఫైల్స్ చిత్రనిర్మాతలకు లేదని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ ప్రజలకు ఏం చేశారో, ఆయన మంత్రులు ఏం మాట్లాడుతున్నారో రాష్ట్రంలో చిన్నపిల్లాడిని అడిగినా చెబుతారని అన్నారు. దేవతలు దీవించిన ప్రజా రాజధాని అమరావతి గొంతుపిసికి చంపాలని చూస్తుంది ఎవరో రాష్ట్ర ప్రజలకు తెలియదా అని ప్రత్తిపాటి నిలదీశారు. రాజధాని ఫైల్స్ చిత్రం దర్శక, నిర్మాతలు అన్ని నిభందనలు పాటించే చిత్రం నిర్మించారని, సిబిఎఫ్‌సి నిభందనలు, పరిమితులకు లోబడి ఎగ్జామిన్ కమిటి పరిశీలన తరువాతే అనుమతులు పొందారని ప్రత్తిపాటి వివరించారు. గత ఎడాది డిసెంబర్‌లోనే రాజధాని ఫైల్స్ సినిమాకు సెన్సార్ సర్టిఫికెట్ లభించిందని అన్నారు. అప్పుడు లేని కంగారు ఇప్పుడు ఎందుకు అని, మరికొన్ని రోజులలో ప్రజల ముందు అన్నివిషయాలు బైటకు వస్తాయని అన్నారు.



## 'సంప్రదాయ వైద్యవిధానాలతో ఖర్చుల భారం తగ్గించుకోవచ్చు'

చిలకలూరిపేట,ఫిబ్రవరి14,ప్రభాతవార్త: ప్రజలకు చేరువలో వైద్యసదుపాయాలు ఉంటే అంతకంటే వ్యవస్థలు చేయగలిగిన మేలేముంటుందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. సగటు మనిషి సంపాదనలో అత్యధిక భాగం వైద్య ఖర్చులకే వెచ్చించాల్సి వస్తుందని, హోమియో ఆయుర్వేదం వంటి సంప్రదాయ వైద్య విదానలతో ఆ భారాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చునని ప్రత్తిపాటి తెలిపారు. మండలంలోని కావూరు గ్రామంలో బుధవారం హోమియో, ఆయుర్వేద వైద్యశాల, ఎల్‌వి ప్రసాద్ కంటి పరీక్షల కేంద్రం నిర్మాణాలకు ప్రత్తిపాటి భూమిపూజ చేశారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే ఉద్దేశ్యంతో వీటిని అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు కృషిచేయడం అభినందనీయమని అన్నారు. ఎంతో సమర్ధవంతంగా, అందుబాటు ధరలలో ఎలాంటి ముప్పులేకుండా సాగే ఈ వైద్య విధానాలపై ప్రజలలో అవగాహన కల్పించడం ముఖ్యం అని ప్రత్తిపాటి సూచించారు. తెలుగు రాష్ట్రాలలో అన్నిచోట్లా కంటి సంబందిత చికిత్సలలో పెద్దదిక్కుగా నిలుస్తున్న ఎల్‌వి ప్రసాద్ కంటి ఆసుపత్రి సేవలు, వారి కేంద్రాల విస్తరణ ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, జవ్వాజి మదన్‌మోహన్, కోడే హనుమంతురావు, గట్టినేని రమేష్, కోడే మణి, బొప్పూడి చంద్ర, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## హైదరాబాద్ రాజధాని అంటూ వైకాపా కొత్తకుట్ర: 'ప్రత్తిపాటి'


చిలకలూరిపేట,ఫిబ్రవరి14,ప్రభాతవార్త: సకల హంగులతో ప్రపంచస్థాయి నగరంగా రూపుదిద్దుకుంటున్న ప్రజారాజధాని అమరావతిని పొట్టన పెట్టుకున్న వైకాపా ప్రభుత్వం ఇప్పుడు కొత్త కుట్రలకు తెరలేపినట్లు కనిపిస్తుందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. రాష్ట్ర భవిష్యత్‌కోసం 33వేల ఎకరాలు భూములు ఇచ్చిన రైతుల త్యాగాలను పునాదులలో పాతిపెట్టిన జగన్ ప్రభుత్వం హైదరాబాద్‌ను రాజధానిగా కొనసాగించాలంటూ కొత్త పల్లవి అందుకోవడం అనేక అనుమానాలకు తావిస్తుందని అన్నారు. తన బుర్రలోనుంచి వచ్చే ఆలోచనలతో అద్భుతనగరంగా అమరావతిని తీర్చిదిద్దు తామన్న జగన్ 5సంవత్సరాలలో ఏం చేశారో, 3 రాజధానుల పేరిట ఎన్నిపిల్లిమొగ్గలు వేశారో ప్రజలందరి కళ్లముందే ఉందని అన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని పిచ్చోడిచేతిలో రాయిలా వాడుకొని రాష్ట్రాన్ని అన్నివిధాలుగా నాశనం చేశారని అన్నారు. ఇప్పుడు హైదరాబాద్‌ను రాజధానికి మరో రెండేళ్ల కొనసాగించాలంటూ ఉద్వేగాలు రెచ్చగొట్టి ఓట్లు దండుకోవాలనే కుయుక్తులకు పదును పెట్టినట్లు కనిపిస్తుందని ప్రత్తిపాటి మండిపడ్డారు. పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో బుధవారం బాబుష్యూరిటీ, భవిష్యత్‌గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడఉన్న వాపారస్తులందరితో మాట్లాడుతూ టిడిపి, జనసేన ప్రభుత్వంలో అమలుచేయనున్న పధకాల గురించి వారికి వివరించారు. కూరగాయలు అమ్మే చిరువ్యాపారులు, పూలు, పండ్లు విక్రయ దారులతోటి ప్రత్తిపాటి మాట్లాడారు. అదేవిధంగా ఆ సెంటర్‌లో ఉన్న కిరాణాషాపులలోకి వెళ్లి వ్యాపారాల గురించి వారినడిగి తెలుసుకున్నారు. అక్కడ మాట్లాడుతూ కూరగాయాల మార్కెట్‌కు స్వాతంత్ర్య సమరయోధుడు చంద్రమౌళీపేరును తొలగించి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేరు పెట్టడం దారుణమని అన్నారు. టిడిపి ప్రభుత్వం రాగానే తిరిగి మార్కెట్‌కు చంద్రమౌళీ పేరును పునరుద్దరించడమే కాకుండా ఆపేరు శాశ్వతంగా ఉండేలా చట్టపరంగా అన్నిచర్యలు తీసుకుంటామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజారమేష్, తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## 'సహకార వ్యవస్థ బలోపేతంతోనే ప్రజలకు మేలు'


చిలకలూరిపేట,ఫిబ్రవరి14,ప్రభాతవార్త: పొదుపురక్షణ, అవసరాలకు అక్కరకు రావడంతో సహకారవ్యవస్థను మించింది ఏమీలేదని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ప్రణాళికా బద్ధంగా నిర్వహిస్తే సహకారబ్యాంకులు తిరిగిరాని విజయాలు అందుకుంటాయని అనడానికి రాష్ట్రంలో ఏన్నో ఉదాహరణలు ఉన్నాయని అన్నారు. పట్టణంలోని కృష్ణారెడ్డి డొంక రోడ్‌లో పల్నాడు కో ఆపరేటివ్ సొసైటీ నూతన కార్యాలయాన్ని బుధవారం ప్రత్తిపాటి ప్రారంబించారు. పల్నాడుప్రాంత ఆర్ధిక పురోగతిలో ఈ సహకారసొసైటీ కీలక భూమిక పోషించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు ప్రత్తిపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెల్లంపల్లి రవిశంకర్ సొసైటీ నిర్వాహకులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అడుగడుగునా ఆటంకాలు కల్గిస్తున్న వైకాపా ప్రభుత్వం:బాలాజీ



చిలకలూరిపేట,ఫిబ్రవరి14,ప్రభాతవార్త: జనసేన, టిడిపికి వస్తున్న ప్రజాదరణ చూసి భయపడి జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పర్యటనకు అడుగడుగునా వైసిపి ప్రభుత్వం ఆటంకాలు కలిగిస్తుందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ విమర్శించారు. బుధవారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ భీమవరం పర్యటన ఉండగా హెలీప్యాడ్ ఏర్పాటుకు ఆర్‌అండ్‌బి అధికారులు అనుమతి నిరాకరించడంతో ఆయన పర్యటన రద్దయిందని అన్నారు. రోడ్డు మార్గాన కాకుండా హెలీకాప్టర్‌లో వెళుతున్నా ఆయన పర్యటనను అడ్డుకోవడం అప్రజాస్వామ్యికం అని ఆయన అన్నారు. ఇదే ప్రాంతంలో పలువురికి హెలీప్యాడ్‌లకు అనుమతి ఇచ్చిన ప్రభుత్వం పవన్‌కళ్యాణ్ విషయంలో అనుమతి నిరాకరించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. పవన్‌కళ్యాణ్‌మీద అక్కసుతోనే ఇటువంటి అలజడి సృష్టిస్తున్నారని రాష్ట్రంలో అంబేద్కర్ రాసిన ప్రజాస్వామ్యం అమలుకావడంలేదని, జగన్ నియంతృత్వపాలన మాత్రమే సాగుతుందని అన్నారు. ఇటువంటి వారికి ఏ విధంగా బుద్ధి చెప్పాలో పవన్‌కళ్యాణ్‌కు బాగా తెలుసునని బాలాజీ తెలిపారు. పవన్‌కళ్యాణ్‌పై విషం చిమ్మితే చూస్తూ ఊరుకోంఅని ఎంతవరకైనా పోరాడతామని బాలాజీ హెచ్చరించారు.

## ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆర్థికసాయం



నాదెండ్ల,ఫిబ్రవరి14,ప్రభాతవార్త: మండలంలోని తూబాడు గ్రామానికి చెందిన షేక్ ఖాజావలి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అతనిని పరామర్శించి ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా రూ10వేలు ఆర్థిక సహాయాన్ని క్లస్టర్ ఇన్‌చార్జి జ్ఞాన్‌రెడ్డి ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కటకం బాబు, సయ్యద్ ఖాజావలి, దగ్గుమల్లి వెంకటేశ్వర్లు, చిన్నపరెడ్డి, రాయపరెడ్డి, యాసిన్, తహీర్, సుభాని, రఫీ, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా కార్యకర్త కుటుంబానికి ఆర్థికసాయం

చిలకలూరిపేట,ఫిబ్రవరి14,ప్రభాతవార్త: పట్టణంలోని 10వ వార్డుకు చెందిన టిడిపి కార్యకర్త షేక్ షఫీ తల్లి షేక్ ఆషా బుధవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి ప్రత్తిపాటి ఆషా మృతిపట్ల తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆషా కుటుంబానికి ప్రత్తిపాటి ఫౌండేషన్ తరుపున రూ10వేలు ఆర్థిక సహాయాన్ని బుధవారం వార్డు నాయకులు షేక్ అజారుద్దీన్, షేక్ దరియావలి, షేక్ కమాల్‌భాషా, షేక్ అబ్దుల్‌మజీద్, షేక్ హమీర్‌హంజా, సయ్యద్ సలాం, సయ్యద్ సత్తార్, సయ్యద్ హుస్సేన్, షేక్ నాగూర్ షరీఫ్, షేక్ సర్దార్, షేక్ సాదిక్‌ల ద్వారా అందచేశారు.

# పల్నాడు జిల్లా వార్త






# పలనాడులో ఎంపి స్థానంతో పాటు ఏడు అసెంబ్లీ స్థానాలు వైకాపావే

- సిఎం జగన్‌కు బహుమానంగా ఇస్తాం
- శ్రీకృష్ణదేవరాయలు పార్టీకి, సిఎం జగన్‌కు తీరని నమ్మకద్రోహం
- వైకాపా ఎం.పి.అభ్యర్థి అనీల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు

నరసరావుపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి అనీల్‌కుమార్ యాదవ్‌కు స్వాగతం పలుకుతూ స్థానిక పల్నాడు బస్టాండ్‌లో వేలాది మందితో బుధవారం భారీ బహిరంగ సభను నిర్వహించారు. సభా కార్యక్రమానికి రాష్ట్ర పార్టీ యువజన విభాగం నాయకులు పిన్నెల్లి వెంకట రామిరెడ్డి అధ్యక్షత వహించారు. ఎం.పి.అభ్యర్థి అనీల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ లక్షకు పైగా మెజార్టీతో ఎం.పి.స్థానంతో పాటు బంపర్



మెజార్టీలతో ఏడు అసెంబ్లీ స్థానాలను వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ గెలుస్తుందన్నారు. సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలు తమకు శిరోధార్యమన్నారు. ఆయన మాటే తమకు వేదవాక్కు అన్నారు. సిఎం వై.ఎస్.జగన్, వైకాపా పార్టీ యాదవులకు ఎం.పి.సీటు ఇస్తారా అని టిడిపి ఎద్దేవ చేస్తుందని వారికి తగిన బుద్ధి చెప్తామన్నారు. నెల్లూరు జిల్లాలో చరిత్ర తిరగరాశానని, ముక్కుసూటిగా మాట్లాడతానని, పల్నాడు పౌరుషాన్ని అత్యధిక మెజార్టీలతో గెలిపించుకోవడం ద్వారా వైకాపా నిరూపించుకుంటుందన్నారు. తనకు ఈ స్థానాన్ని కేటాయించడం సిఎం జగన్ బిసిలకు ఇచ్చిన సముచిత గౌరవంగా భావిస్తామని ఎం.పి.అభ్యర్థి అనీల్‌కుమార్ యాదవ్ అన్నారు. ఇన్‌చార్జిమంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ శ్రీకాకుళం, విజయనగరం, రాజమండ్రి, ఏలూరు బిసిలకు కేటాయించారని, సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మనస్సున్న నాయకుడు అని అన్నారు. ఎమ్మెల్యేలు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సరైన స్థానానికి సింహపురి సింహం అనీల్‌కుమార్ యాదవ్‌ను పంపడం



విశేషమన్నారు. బిసిలు అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని, బిసి అభ్యర్థిని గెలిపించుకోకపోతే సిఎం జగన్ చేసిన ప్రయోగం విఫలమవుతుందని, మళ్ళీ ఈ అవకాశం బిసిలకు రాదన్నారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, నంబూరు శంకరరావు, కాసు మహేష్‌రెడ్డి, చిలకలూరిపేట ఇన్‌ఛార్జి మల్లెల రాజేష్‌నాయుడు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అందించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రచారం చేయాలన్నారు. అనీల్‌కుమార్ యాదవ్‌ను ర్యాలీలో చూసేందుకు వేలాదిగా ప్రజలు మార్గం వెంబడి బారులు తీరడం ఆయన గెలుపుకు నిదర్శనమన్నారు. జిల్లా ఇన్‌ఛార్జి, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్ ఇచ్చిన నమ్మకాన్ని పల్నాడు జిల్లా ప్రజలు నిలబెట్టాలన్నారు. లక్షల మెజార్టీతో ఎం.పి.స్థానంతో పాటు అత్యధిక మెజార్టీలతో ఎమ్మెల్యే స్థానాలను గెలిపించాలన్నారు. గడిచిన నాలుగున్నరేళ్ళలో అనేక సంక్షేమ పథకాల ద్వారా లక్షల కోట్ల రూపాయల నగదును నేరుగా ప్రజల ఖాతాలలో సిఎం జగన్ వేశారన్నారు. ఖచ్చితంగా ఈ పథకాలు, సంక్షేమం కొనసాగాలంటే సిఎం జగన్‌ను తిరిగి ముఖ్యమంత్రిగా నిలబెట్టుకోవాలని పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ ఎం.పి.శ్రీకృష్ణదేవరాయలు విశ్వాస ఘాతుకుడని, ప్రజలను, పార్టీని, చివరకు సిఎం జగన్‌ను సైతం మోసం చేశారని విమర్శించారు. బిసిలు తమ బలం ఏమిటో రానున్న ఎన్నికల్లో చూపించాలన్నారు. ఏడు నియోజకవర్గాలను శ్రీకృష్ణుడు మాదిరిగా అనీల్‌కుమార్ యాదవ్ విజయ తీరాలను చేరుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం నాయకులు పిన్నెల్లి వెంకట రామిరెడ్డి, గుంటూరు మిర్చియార్డు ఛైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్‌లు, డైరెక్టర్లు నాగార్జున యాదవ్, షేక్.ఖాజావలి, కలీల్ అహ్మద్, పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, డాక్టర్ గజ్జల నాగభూషణ్‌రెడ్డి, జెడ్పీటీసీలు, ఎంపిటిసిలు, ఎంపిపిలు, సర్పంచ్‌లు, జిల్లా, నియోజకవర్గాల వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులను నిత్య విద్యార్థిగా అవగాహన చేసుకుని నిర్వహించాలి : కలెక్టర్ శివశంకర్

నరసరావుపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త : రానున్న సార్వత్రిక ఎన్నికలు పూర్తి అయ్యే వరకు ప్రతి ఒక్కరూ నిత్య విద్యార్థిగా ఉండాలని, విధులనుఅవగాహనతో అధికారులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్ అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ గెస్ట్‌హౌస్ కార్యాలయంలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ఎన్నికల కమీషన్ ఆదేశాలపై అవగాహన కల్పించుకోవలసిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో అధికారుల సందేహాలకు కలెక్టర్ సమాధానలిచ్చారు. నూతనంగా ప్రవేశపెట్టిన హోమ్ ఓటింగ్ పై , పోస్టల్ ఓటింగ్ పై అవగాహన కల్పించారు. ఎన్నికల ముందురోజు, ఎన్నికల రోజు, ఎన్నికల తర్వాత రోజు తీసుకోవల్సిన చర్యలను జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్ వివరించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె వినాయకం, డిప్యూటి కలెక్టర్ శ్రీదేవి జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## దాడిలో గాయపడిన శ్రీనివాసరావుకు టిడిపి ఆర్థికసాయం

నరసరావుపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త : రొంపిచర్ల మండలం తురుమెళ్ళ గ్రామంలో ఇటీవల జరిగిన దాడి సంఘటనలో గాయపడిన శ్రీనివాసరావుకు బుధవారం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆర్థిక సహాయం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅధికార పార్టీ వారి ప్రోత్సాహంతో గొల్లపూడి శ్రీనివాసరావుపై దారుణంగా దాడి జరిగిందన్నారు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడి బాధితుడురెండు కాళ్లు విరగటం జరిగిందన్నారు. ఆయనకు పూర్తి ఉచితంగా తమ వైద్యశాలలో శస్త్రచికిత్స నిర్వహించమని తెలిపారు. అదే విధంగా రూ.1,20, 000లు ఆర్ధిక సహాయం అందించామని పేర్కొన్నారు. అధికారపార్టీ రానున్న ఎన్నికలలో ఓటమి భయంతో ఇటువంటి దాడులు చేయిస్తున్నారని తెలిపారు. పద్దతులు మార్చుకోకుంటే భవిష్యత్‌లో తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని డాక్టర్ చదలవాడ అరవిందబాబు హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు, పులుకురి జగ్గయ్య, పల్లెల నాగిరెడ్డి, కుమ్మెత కోటిరెడ్డి, కుంపటి రవి, పి కోటేశ్వరరావు, మెట్టు వెంకటే శ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## డ్రైవర్లు కంటి పరీక్షలు చేయించుకోవాలి : డాక్టర్ హేమశ్రీ

నరసరావుపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త : డ్రైవర్‌లు తప్పనిసరిగా తరచూ కంటి పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ హేమశ్రీ అన్నారు. బుధవారంజాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల ముగింపు సందర్భంగా సత్తెనపల్లి రోడ్డులోని అయప్పస్వామి గుడి వద్ద ఉచితంగా కంటి పరీక్షలను డ్రైవర్స్‌కు నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు సేఫ్టీ ఎన్‌జిఓ సంస్థ అధ్యక్షులు ఆర్కే దుర్గపద్మజా మాట్లాడుతూ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షా కేంద్రాన్ని డాక్టర్ హేమశ్రీ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. భారత ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్, హైవే ఆదేశాల మేరకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. టిప్పర్ డ్రైవర్లకు 20 మందికి ఈ పరీక్షలు చేశామన్నారు. కంటి చూపు సరిగా లేనివారు ఖచ్చితంగా కళ్ళజోడు వాడాలని వారు సూచించారు. ఎన్‌జిఓ సంస్థ సభ్యులు బంగారయ్య, సుబ్బారావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





## ప్రమాద రహిత డ్రైవింగ్ చేసిన డ్రైవర్లకు సన్మానం

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త : నరసరావుపేట ఆర్టీసి డిపోలో బుధవారం రోడ్డు భద్రతా మాసోత్సవాలను ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి టికె పరంధామరెడ్డి, డిప్యూటీ సిఎంఈ నర్రా శ్రీనివాసరావు, డిపిటిఒ ఎన్‌వి శ్రీనివాసరావు, డిపో మేనేజర్ బి వీరాస్వామి, కెనరా బ్యాంక్ మేనేజర్ గోపి నాయక్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్యారేజ్‌నందు సురీర్ఘ కాలం ప్రమాద రహిత డ్రైవింగ్ చేసిన డ్రైవర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా ఆర్ వెంకటేశ్వర్లు (పిడుగురాళ్ల), ద్వితీయస్థానం (వినుకొండ), ఎస్కేయం వలి (పిడుగురాళ్ల) లను ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో అధికారులు, డ్రైవర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## త్రికోటేశ్వరస్వామి సేవలో వైకాపా నేతలు

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త : మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండపై వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామిని బుధవారం వైకాపా ఎం.పి.అభ్యర్థి అనీల్‌కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు, చిలకలూరిపేట పార్టీ ఇన్‌చార్జి మల్లెల రాజేష్‌నాయుడు తదితరులు దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ



అధికారులు వారికి స్వాగతం పలికారు. స్వామివారి తీర్థ ప్రసాదాలను, శేష వస్త్రాలను అందజేశారు. త్రికోటేశ్వరస్వామి ఎంతో మహిమ కలిగిన స్వామిగా ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి తెలియజేశారు. అలాగే ఆలయ చరిత్రను వివరించారు. అనంతరం ఎం.పి.అభ్యర్థి అనీల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ స్వామివారి మహిమతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలన్నారు. ముఖ్యంగా పల్నాడు ప్రాంతం సుభిక్షంగా ఉండాలని అనీల్‌కుమార్ యాదవ్ ఆకాంక్షించారు. ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఎస్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తెదేపా నేతల శంకుస్థాపన

యడ్లపాడు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త : మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామంలోని ఎస్టీ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు బుధవారం శంఖుస్థాపన గావించారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు కామినేని సాయిబాబు వివరిస్తూ మాజీ మంత్రి తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు సారధ్యంలో కమ్యూనిటీ హాల్‌కు శంఖుస్థాపన గావించటం జరిగిందని, దీని నిరా ్మణం వ్యయం సుమారు 8నుండి10లక్షల వరకు ఉంటుందని, దీనికి నిర్మాణం కొరకు నాయకులు నర్సిరెడ్డి, తను ఇరువురి అర్ధిక సహాయంతో నిర్మాణం గావించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి ప్రస్తుత, మాజీ అధ్యక్షులు షేక్ బుడే, అదం, కోట శ్రీనివాసరావు, తోకల సామ్రాజ ్యం, పరమేశ్వరరావు, శ్రీనివాసరావు, గోపి, ఉరుముల నాగేశ్వరరావు, రాముడు తదితరులు పాల్గొన్నారు.



## ఆల్ఇండియా బేస్‌బాల్ పోటీలకు డిఆర్ఎన్ కళాశాల విద్యార్థి ఎంపిక

చిలకలూరిపేట,ఫిబ్రవరి14,ప్రభాతవార్త: పట్టణంలోని డిఆర్ఎన్ కళాశాలలో మొదటి సంవత్సరం డిగ్రి చదువుతున్న విద్యార్థి డి రాజా ఆల్ఇండియా బేస్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బైరా సుజాత బుధవారం తెలిపారు. ఇటీవల ఆర్‌విఆర్‌జెసి కళాశాలలో జరిగిన ఎంపికలలో ఈ విద్యార్థి పాల్గొని ఉత్తమ ప్రతిభ కనపరచడం వలన జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆమె వివరించారు. ఈ నెల 22వతేదీనుండి అస్సాం రాష్ట్రంలో గ్లోబల్ యూనివర్సిటీలో జరిగే ఆల్ఇండియా పోటీలకు ఎఎన్‌యు జట్టులో ఈ విద్యార్థి పాల్గొంటున్నట్లు ఆమె తెలిపారు. కాగా కళాశాలలో జరిగిన ప్రత్యేక సమావేశంలో విద్యార్థి రాజాను కళాశాల పాలకవర్గ అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు, కార్యదర్శి యంవివిఎస్ కుమార్, సహాయ కార్యదర్శి బేతంచర్ల రామకోటేశ్వరరావు, కోశాధికారి బచ్చు రామలింగేశ్వరరావు, ఉపాధ్యక్షులు గంటా జగన్నాధరావు,ప్రిన్సిపల్ డాక్టర్ బైరా సుజాత, ఏఓలు డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు, చుండి వెంకన్నారావు, పిడి ప్రవీణ్‌లు అభినందించారు.



## వాసవీక్లబ్ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్ పంపిణీ

కారంపూడి, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త): స్థానిక బాలచంద్రనగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కారంపూడి వాసవీక్లబ్, పేటసన్నెగండ్ల ఎంపీటీసీ గాడిపర్తి పూర్ణయ్య, రమాదేవి, చింతపల్లి మాజీ సర్పంచ్ ఉన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నోట్‌బుక్స్, పలకలు, పెన్సిలు, పెన్సిళ్లను విద్యార్థులకు బుధవారం పంపిణీ చేశారు. మొదటి తరగతి పిల్లలకు ఓంకారంతో అక్షరాభ్యాసం నిర్వహించి పలకలు, పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో వాసవీక్లబ్ జిల్లా అడిషనల్ గవర్నర్ భవిరిశెట్టి రామారావు, కారంపూడి వాసవీక్లబ్ అధ్యక్షులు కర్నాటి నరసింహారావు, పేటసన్నెగండ్ల ఎంపీటీసీ గాడిపర్తి పూర్ణయ్య రమాదేవి, చింతపల్లి మాజీ సర్పంచ్ ఉన్నం శ్రీనివాసరావు, ఎంపీపీ స్కూల్ హెచ్‌ఎం కె.రాఘవరావు, ఉపాధ్యాయులు పి.శివశంకరరావు, ఎం.శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## నృసింహుని మండల మాలదీక్ష స్వీకరణ మహోత్సవం

మంగళగిరి, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త : మంగళగిరి పట్టణంలో వేంచేసియున్న పానకాల లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో బుధవారం వైభవంగా నృసింహుని మండల మాల దీక్ష స్వీకరణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు.శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వార్ల సేవాట్రస్ట్ తోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు,వైసీపీ మంగళగిరి సమన్వయకర్త గంజి చిరంజీవిలు పాల్గొని నృసింహుని భక్తులకు మాలధారణ దుస్తులను



అందజేశారు.ఈ సందర్భంగా మురుగుడు హనుమంతరావు,గంజి చిరంజీవి లు మాట్లాడుతూ..వైసీపీ మాజీ మండల అధ్యక్షులు తోట శ్రీనివాసరావు శ్రీలక్ష్మీ నరసింహస్వామి వార్ల సేవా ట్రస్ట్ పేరుతో ప్రతి ఏడాది నృసింహుని మాలాధారణ భక్తులకు దుస్తులు అందించడమే కాక,వారికి 41రోజులపాటు దిగువ సన్నిధిలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామివారి దేవస్థాన ప్రాంగణంలో అన్నవితరణ కార్యక్రమం కూడా నిర్వహించడం అభినందనీయమన్నారు.తొలి విడతగా 140మంది భక్తులు స్వామివారి మండల దీక్ష స్వీకరించారు.దీక్ష స్వీకరించిన 140మంది భక్తులకు దీక్ష దుస్తులను తోట శ్రీనివాసరావు ఉచితంగా అందజేశారు.దీక్షకు పెదకూరపాడు తదితర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చారని నిర్వాహకులు తెలిపారు.మారి చ 5న అర ధ మండల దీక్ష,మార్చి 15న 11రోజుల దీక్ష స్వీకరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో దుగ్గిరాల ఎంపిపి దానబోయిన సంతోష రూపవాణి,తాడేపల్లి పట్టణ వైసీపీ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల్‌రెడ్డి,ఈదులమూడి డేవిడ్‌రాజు,మునగాల మల్లేశ్వరరావు,ఆకురాతి రాజేష్ చిన్ని తిరుపతయ్య,మాదాల అజయ్,పేరకలపూడి సర్పంచ్ గంగాధర్,రజనీకాంత్,వజీర్ సుల్తాన్, సుధారాణి,వైసీపీ నాయకులు,వైసీపీ సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 'వైఎస్సార్ ఆసరా' 4వ విడత చెక్కులు పంపిణీ

మంగళగిరి, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త : మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని నిడమర్రు రోడ్డులో అరవింద స్కూల్ ప్రక్కన గ్రౌండ్‌లో వైఎస్సార్ ఆసరా నాల్గవ విడత చెక్కులు పంపిణీ



కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం నిర్వహించారు.రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై చెక్కులు పంపిణీచేశారు.కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు,వైసీపీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గంజి చిరంజీవి ఎంటిఎంసీ కమీషనర్ నిర్మల్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో అక్రమాలు: సుశీలరావు

పెదకాకాని,ఫిబ్రవరి14ప్రభాతవార్త: మండలకేంద్రమైన పెదకాకానిలోని మండలతెలుగుదేశం కార్యాలయంలో బుధవారం విలేకరులసమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సి సెల్ ప్రధానకార్యదర్శి బుల్లెద్దు సుశీలరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుశీలరావు మాట్లాడుతూ సకలశాఖల మంత్రి సజ్జలరామకృష్ణరెడ్డి కుటుంబసభ్యులకు మంగళగిరి,పొన్నూరు నియోజకవర్గాలలో



రెండు చోట్ల ఓట్లు నమోదు చేయించి,ఓటర్‌జాబితాలో అక్రమాలకు పాల్పడుతూన్నాడని అన్నారు.ఈ విషయం బయటపడటంతో తనకేమీ తెలియనట్లు సజ్జల నటిస్తున్నారని,రాష్ట్రంలోని బిఎల్‌ఓల్ని, వీఆర్వోల్ని ,ఏఆర్వోలతో పాటు,ఇతరఎన్నికల అధిరారులను తనచేతిలో పెట్టుకొని ఓటర్ జాబితాలో దొంగ ఓట్లు చేరుస్తున్నారని తెలిపారు.రాష్ట్రంలో వైసిపిసోషల్ మిడియా కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్న సజ్జలకుమారుడు భార్గవ్‌రెడ్డి తెలుగుదేశం,జనసేనపార్టీల పై పేటిఎం బ్యాచికి డబ్బులు ఇచ్చి దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపణ చేశారు.తెలుగుదేశం,జనసేన పార్టీలు అధికారంలోకి వస్తున్నాయని భయంతోనే దొంగ ఓట్లను చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలోపొన్నూరు నియోజవర్గ ఎస్సి సెల్ అధికార ప్రతినిధి అత్మకూరి వెంకటేశ్వర్లు ,మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కూచిపూడి రాజేష్, పెదకాకాని గ్రామఅధ్యక్షులు కె.మల్లిఖార్జునరావు, మోర్ల సురేష్, రాచపూడి మరియదాసు,ఈసోబ్,గొల్లపల్లి చిట్టిబాబు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంజీవయ్య 103వ జయంతి వేడుకలు

పెదకాకాని,ఫిబ్రవరి14ప్రభాతవార్త: పెదకాకాని గ్రంధాలయాధికారి వేముల విజయ్‌కుమార్ అధ్వర్యంలో బుధవారం దామోదరం సంజీవయ్య 103వ జయంతిని ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎం.పి.పి.ఎస్ (ఎల్ఈ) స్కూల్ ప్రధానోపాధ్యాయులు కె.అనందరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అనందరావు మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య



అంధ్రప్రదేశ్‌రాష్ట్రనికి రెండు ముఖ్య మంత్రి, తొలి దళిత ముఖ్యమంత్రి అని తెలిపారు,కేంద్ర ప్రభుత్వంలో, రాష్ట్రంలో అనేక సార్లు మంత్రి పదవిని నిర్వహించారాని, చిన్న వయస్సులో ముఖ్యమంత్రి అయిన ఘనతఈయనకే దక్కిందాని అన్నారు.దేశంలో మొదటి సారిగా వృధాప్యపింఛన్ పథకం మనరాష్ట్రంలోనే సంజీవయ్య అమలు చేశారని తెలిపారు.పలు సంక్షేమ పథకాలతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిన్నారాని అన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ప్రభావతి,విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వం ఒక్క సిమెంట్ రోడ్డు కూడా వేయలేదు: వేగేశన

బాపట్ల,ఫిబ్రవరి14,ప్రభాతవార్త: వైసిపి ప్రభుత్వంలో పట్టణాలలో,గ్రామాలల్లో కనీకం ఒక్క సిమెంట్ రోడ్డు కూడా వేయలేకపోయారని బాపట్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు.పట్టణంలోని 13 వ వార్డు యాదవపాలెంలో ఇంటింటికి తెలుగుదేశం, మీ మాట నాబాట కార్యక్రమాన్ని బుధవారం టిడిపి ,జనసేన పార్టీల సంయుక్త అధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వేగేశ న నరేంద్రవర్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి వార్డులో సిమెంట్ రోడ్డులు వేయడం జరిగిందన్నారు. బాపట్ల పట్టణంలో ని ప్రధాన రహదారి ఒక్కటి వేసి గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. బాపట్ల పట్టణంలో ఒక్క పెట్రోల్ బంకు మాత్రమే



ఉందని,పాత బస్టాండ్‌లో ఉన్న బంకును తీసేసి అనుమతులు ఇవ్వకుండా కోనారఘుపతి పెట్రోల్ బంకులోనే పెట్రోల్ పోసుకోవాలనే ఉద్దేశ్యంతో నేటివరకు అనుమతులు మంజూరు చేయలేదన్నారు.ఒక వైపు ఇసుక దోపిడి చేస్తూ మరోవైపు గంజాయి ప్రతి చోటదొరికే పరిస్థితిని కల్పిస్తున్నారన్నారు. గంజాయి మత్తులో యువత బాపట్ల పట్టణంలో హాత్యలకు పాల్పడుతున్నారన్నారు. గంజాయి బాపట్లగా తయారవడానికి కోనా రఘుపతే కారణమన్నారు. ఒక ప్రక్కన జగనన్న కాలనీలో అవినీతి ఇలా ఒక్కోక్కటి ప్రతి వ్యవస్థను అవినీతిమయం చేసారనా న్నరు.ప్రజలు అంతా గమనిస్తూనే ఉన్నారన్నారు.రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బాపట్లలో బారీ మెజారిటితో గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,జనసేనపార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'ఖాతాదారులకు అర్బన్ బ్యాంకు మెరుగైనసేవలు'

బాపట్ల,ఫిబ్రవరి14,ప్రభాతవార్త: బాపట్ల అర్బన్ బ్యాంకు నూతనంగా అమలుచేస్తున్న సదుపాయాలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని శాసన సభ్యులు కోనఆ రఘుపతి అన్నారు.పట్టణంలోని బాపట్ల కో అపరేటీవ్ అర్బన్ బ్యాంకును అధునీకరించి మేడమీద ఉన్న కౌంటర్‌ను,బ్యాంకు కార్యకలాపాలను కింద ఏర్పాటు చేసి బుధవారంప్రారంబించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న శాసన సభ్యులు కోనారఘుపతి మాట్లాడుతూ ఖాతాదారులు,డిపాజిటర్స్ సౌలభ్యం కొరకు



బ్యాంకు ను అదునీకరించడం అభినందనీయమన్నారు.బ్యాంకు నందు స్ట్రాంగ్ రూమ్,లాకర్స్ సదుపాయము కల్పించి ప్రజలకు మెరుగైన సేవలనుఅందిస్తున్నారన్నారు. నేటి వాణిజ్య బ్యాంకులతో సమానంగా బ్యాంకు అభివృద్ధి చెందవలేనని ఖతాదారులకు సుదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. చరిత్ర కలిగిన బ్యాంకు గా అర్బన్ బ్యాంకును ఆయన కొనియాడారు.అనంతరం కోనారఘుపతిని,సహాకార శాఖ అధికారి అసిస్టెంట్ రిజిస్ట్రార్ రవిలను దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు చైర్మన్ గర్నెపూడి వెంకటేశ్వరరావు,బ్యాంకు డైరెక్టర్‌లు బొమ్మిశెట్టి హారనాధమురళీ,కోటి ఉమామహేశ్వరరావు,ఇనపగోళ్ళ రంగారావు,పులిపాక రఘురామ్, అనంద్,బి.సంగమేశ్వరశాస్త్రీ,బ్యాంకు ఇన్‌చార్జ్ సెక్రటరీ అమంచి రామ్‌గోపాల్ శర్మ,డిపాజిటర్‌లు,ఖాతాదారులు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనామ సప్తాహ మహోత్సవాలు

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త : స్థానిక బ్రాడీపేట 2/13లోని శ్రీ సీతారామాంజనేయ నగర సంకీర్తన సంఘం,శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత ఓంకారక్షేత్రం కార్యదర్శి నంబూరు వెంకట శ్రీమన్నారాయణ మూర్తి మరియు సంఘ సభ్యుల ఆధ్వర్యంలో 14నుంచి 22వ తేది వరకు 90వ శ్రీరామనామ సప్తాహ మహోత్సవాలు - 94వ సంఘ వార్షికోత్సవాలు బుధవారం ఉదయం కుర్తాళం




పీఠాధిపతులు శ్రీ సిద్దేశ్వరానంద భారతి స్వామివారి ఆశీస్సులతో ప్రారంభమైయ్యాయి.ఉదయం నగర సంకీర్తన,గణపతి పూజ,శ్రీ హనుమత్ లక్ష్మణ సీతా సమేత కోదండరామ స్వామికి అభిషేకార్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.స్వామివార్ల కళ్యాణాల్లో భాగంగా మొదటి రోజు వల్లభామ్మ సమేత మహాగణపతి స్వామి,గంగా భువనేశ్వరీ స్వామి వార్లకు వేదమంత్రాలతో కనుల పండువగా అలంకరించిన ఉత్సవ కళ్యాణమూర్తులకు కళ్యాణాలు నిర్వహించారు విశేషహారతి,మంత్రపుష్పం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు.సాయంత్రం శ్రీమద్‌వాల్మీక విరచిత శ్రీమద్రామాయణంపై ప్రవచనం జరిగింది.ఈ సందర్భంగా కార్యదర్శి శ్రీమన్నారాయణ మూర్తి మాట్లాడుతూ శుక్రవారం ఉదయం వల్లీ దేవసేవా సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణం వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## భారతరత్న పురస్కారాలు నేటియువతకు స్ఫూర్తిదాయకం

### --రాజ్యసభ మాజీ సభ్యుడు యలమంచిలి శివాజీ

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త : భరతావని ముద్దుబిడ్డలుగా ఎదిగి,తరతరాలకు దారీదీపం కాగల దార్శనికులుగా జాతిగుండెల్లో ఒదిగిన గొప్ప వ్యక్తుల్ని ఆలస్యంగానైనా భారతరత్నలుగా గుర్తించడం,గౌరవించడం అపురూపమైన విషయమని అవగాహన సంస్థ నిర్వహించిన సభలో రాజ్యసభ మాజీ సభ్యుడు డాక్టర్ యలమంచిలి శివాజీ అన్నారు.అవగాహన సంస్థ కార్యాలయంలో మనభారత రత్నాల గురించి తెలుసుకుందాం రండి అంటూ జరిగిన సభకు



రైతురంగ ప్రముఖులు జొన్నలగడ్డ రామారావు అధ్యక్షత వహించారు.ఇటీవల పురస్కారాలు అందుకున్న ఐదుగురు పివి నరసింహారావు,చౌదరి చరణ్‌సింగ్,ఎంఎస్ స్వామినాథన్,ఎల్ కె అద్వాని,కర్పూరీ ఠాగూర్‌లు భారతరత్న పురస్కారాలకి నూటికి నూరుశాతం అర్హులని,ఈ ఐదుగురికి పురస్కారాలు ఇచ్చి కేంద్రం తన ప్రతిష్టతను పెంచుకుందన్నారు. ఈ ప్రముఖులతో చిరకాల పరిచయం ఉండడం,వారితో కలసి పనిచేయగలగడం వారి అభిమానాన్ని పొందగలగడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు.కార్యక్రమంలో రాజన్‌బాబు,సూరయ్యచౌదరి,తదితరులు ప్రసంగించారు.

## 'కార్మికుల సమస్యల పరిష్కారానికి సంజీవయ్య కృషి ఎనలేనిది'

బాపట్ల,ఫిబ్రవరి14,ప్రభాతవార్త: కార్మికుల సమస్యల పరిష్కారానికి దామోదరం సంజీవయ్య చేసిన కృషి ఏనలేనిదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు.స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం మాజి ముఖ్యమంత్రి సంజీవయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీసామాజిక వర్గం



నుంచి తొలి ముఖ్యమంత్రిగా పనిచేసిన గొప్ప వ్యక్తి దామోదరం సంజీవయ్య అని అన్నారు.ప్రభుత్వమే అధికారికంగా ఆయన జయంతిని నిర్వహించడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి పి.వెంకటరమణ,జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి జె.రాజాదిబోరా,సహాయ సంక్షేమ అధికారులు సత్యనారాయణ,సైదారెడ్డి,యువస్వరూప,అశాఖ పర్యవేక్షకులు ఏ శ్రీనివాసరావు,రమాణారెడ్డి,కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్ల పోస్టులకు దరఖాస్తులు

కర్లపాలెం,ఫిబ్రవరి8,ప్రభాతవార్త: కర్లపాలెం మండలంలో మొత్తం పది గ్రామ పంచాయితీల్లో ఖాళీగా ఉన్న 22 వాలెంటీర్ పోస్టులకు నోటిఫికేషన్ ను ఎంపిడివో నేతాజి విడుదల చేశారు.వీటికి అన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. వాలంటీర్ పోస్టు ఖాళీలు బుద్దాం 4,దుండివారిపాలెం 1,గణపవరం 5,కర్లపాలెం 2,కొత్తనందాయపాలెం 1,నల్లమోతువారిపాలెం 2,పాతనందాయపాలెం1,పెద్దగొల్లపాలెం 3,పేరలి 1,సమ్మెటవారిపాలెం 2,అర్హులైన వారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ నెల 19వ తేదితో దరఖాస్తులకు అఖరు అని ఆయన తెలిపారు.

## గ్రామీణ ప్రజల ఆరోగ్యానికి సిఎం పెద్దపీట: కోనా రఘుపతి

కర్లపాలెం,,ఫిబ్రవరి14,ప్రభాతవార్త: గ్రామాల్లో ఉండే వారి ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీసుకుంటున్న చర్యలు ఎంతో అభినందనీయమని బాపట్ల శాసన సభ్యులు కోనా రఘుపతి అన్నారు. కర్లపాలెం మండలం దమ్మన్నవారిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆరోగ్య



కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ఆరోగ్య సురక్ష అనే కార్యక్రమాన్ని పెట్టి వారికి వివిధ రకాలైన పరీక్షలు చేసి కావల్సిన శస్త్ర చికిత్సలు ఆరోగ్య శ్రీ ద్వారా చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేసిన ఆయనకు ప్రజలందరూ అండగా నిలబడాలన్నారు.అనంతరం రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి పరమానందకుమార్,మండల కన్వీనర్ ఏడుకొండలు,ఎంపిటీసి గొర్ల కమల తాజ్,మీరయ్య,పెద్ద శ్రీనివాస్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## తూములూరులో శ్రీసరస్వతీదేవికి ప్రత్యేక పూజలు

కొల్లిపర,పిబ్రవరి 14 ప్రభాతవార్త: మండల పరిధిలోని తూములూరు శ్రీసరస్వతీ శిశుమందిర్‌లో బుధవారం వసంత పంచమి సందర్భంగా శ్రీసరస్వతీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీసరస్వతీ శిశుమందిర్ కమిటీ సభ్యులు చేత గాయత్రి సహిత సరస్వతీ యజ్ఞాన్ని



చేయించారు.అనంతరం మాతాజీలు,ఆచార్యులు చిన్నారుల చేత అక్షరాభ్యాసం చేయించి వసంత పంచమి విశిష్టతను గురించి తెలియజేసారు.కార్యక్రమంలో ప్రధానాచార్యులు ఆర్.శ్రీని వాసరెడ్డి,సరస్వతీ శిశుమందిర్ పాఠశాల అద్యక్షుడు కొల్లి బసివిరెడ్డి,కార్యదర్శి అవుతు వేమారెడ్డి,కమిటీ సభ్యులు రెడ్డి వెంకటప్పారెడ్డి,తమ్మా బసవపున్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాధాకృష్ణుని రథోత్సవంలో పాల్గొన్న నరేంద్రకుమార్

పెదకాకాని,ఫిబ్రవరి14,ప్రభాతవార్త: మండల పరిధిలోని నంబూరు గ్రామంలో శ్రీరాధకృష్ణుడిరథోత్సవ కార్యక్రమంలో బుధవారం ఉధయం మాజీశాసన సభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పాల్గొన్నారు.అనంతరం శ్రీరాధకృష్ణుడి విగ్రహాలకు ప్రత్యేకపూజలు,పాలాభిషేకం నిర్వహించారు.ఆలయ అర్చకులు మాట్లాడుతూ శ్రీరాధకృష్ణుడి 18వ వార్షికోత్సవం సందర్భంగా



ఈరథోత్సవ కార్యక్రమాన్ని జరిపిస్తామని తెలిపారు.ఈ రథోత్సవకార్యక్రమాన్ని మాజీశాసన సభ్యులు నరేంద్రకుమార్ ప్రాంరభించారు.ఈకార్యక్రమంలో మండలతెలుగుదేశం అధ్యక్షులు వలివేటి మురళికృష్ణ, నంబూరు గ్రామ అధ్యక్షులు జయరామిరెడ్డి మండలకార్యదర్శి తాళ్ళ శ్రీనివాసరావు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## 'పాఠశాలలను విద్యాశాఖాధికారులు తనిఖీ చేయాలి'

గుంటూరు విద య, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలపై పూర్తిస్థాయిలో పర్యవేక్షణ ఉండాలని ఆర్జేడి బి.లింగేశ్వరరెడ్డి అన్నారు.పాతబస్టాండ్ సెంటర్లోని జిల్లా పరీక్షా భవన్‌లో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలు,ఎంఈవోలతో సమావేశాన్ని నిర్వహించారు.విద్యాబోధన విషయంలో రాజీ పడవద్దని,విద్యాభివృద్ధికి విస్తృత రీతిలో కార్యక్రమాలు అమలు చేస్తున్న ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు.విద్యాశాఖలో జరుగుతున్న కార్యక్రమాలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలన్నారు.పాఠశాలల్లో ఐఎఫ్‌పీలను పూర్తిస్థాయిలో వినియోగించడంతో పాటు,8వ తరగతి విద్యార్థులకు ఇచ్చిన ట్యాబ్‌లను ఉపయోగించుకునేలా చూడాలన్నారు.ఎంఈవో-1,ఎంఈవో-2 పోస్టుల్లో ఉన్న వారందరూ విధిగా పాఠశాలలను సందర్శన,తనిఖీలకు వెళ్ళాలన్నారు.ఉప విద్యాశాఖాధికారులు,ఎంఈఓలు పాఠశాలలను తనిఖీ చేయాలని సూచించారు.విద్యార్థుల్లో వినూత్నమైన ఆలోచనలు రేకెత్తించే దిశగా ప్రోత్సహించాలని తెలిపారు.డీఈవో పి.శైలజ మాట్లాడుతూ టెన్త్ పబ్లిక్ పరీక్షలకు విద్యారు ధలు పూర్తిసా ధయిలో హాజరయ్యే విధంగా పర్యవేక్షించాలన్నారు.ఎంఈవోలు పాఠశాలల సందర్శన సమయాల్లో ఉపాధ్యాయులు వారికి సహకరించాలని,ఎంఈవో-1, ఎంఈవో-2అనే బేధల్లేకుండా ఇద్దరిలో ఎవరైనా పాఠశాలలను సందర్శించవచ్చున్నారు.సమావేశంలో సమగ్రశిక్ష ఏపిసీ జి.విజయలక్ష్మి,గుంటూరు,తెనాలి డీవైఈఓలు పి.వెంకటేశ్వరరావు,ఎం.నిర్మల,గుంటూరు ఈస్ట్ ఎంఈవో వెంకటేశ్వరరావు,హెచ్‌ఎంలు,ఎంఈవోలు పాల్గొన్నారు.

### వాలెంటైన్స్ డే కానుకగా..

## 'ఉషా పరిణయం' ఫస్ట్‌లుక్

తెలుగు సినీ రంగంలో దర్శకుడిగా తనకంటూ ఒక మార్క్ క్రియేట్ చేసుకున్న దర్శకుల్లో కె.విజయ భాస్కర్ ఒకరు. మళ్లీ ఓ సరికొత్త ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌చిత్రానికి శ్రీకారంచుట్టారు.. ఆయన స్వీయ దర్శకత్వంలో ఉషా పరిణయం రూపొందుతోంది.. బ్యూటిఫుల్ టైటిల్‌తో ఈచిత్రాన్నినిర్మిస్తునానసరు.. క్రాఫ్ట్ ప్రొడక్షన్స్ పతాకంపై విజయభాస్కర్ స్వీయ



దర్శకత్వంలో రూపొందుతోంది.. ఈచిత్రంలో విజయ్‌భాస్కర్ తనయుడుశ్రీకమల్ హీరోగా నటిస్తునాననరు. తాన్వీ ఆకాంక్ష హీరోయిన్.. ఈమె తెలుగమ్మాయే.. ఈచిత్రంతో హీరోయిన్‌గా పరియం కాబోతోంది.. వాలెంటైన్స్ డే సందర్భంగా ఈచిత్రానికి సంబంధించిన ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ఇప్పటి వరకు జరిగిన చిత్రీకరణతో టాకీపార్ట్ పూర్తయిందని తెలిపారు.. త్వరలోనే పాటల చిత్రీకరణ జరుగుతుందని, అందుకు విదేశాలకు వెళ్తున్నట్టు తెలిపారు. ఆర్ఆర్ ధ్రువన్ సంగీతం అందిస్తున్నారు.

## 'కాలం చెప్పిన కథలు'

ఎస్ఎం4 ఫిలిస్ పతాకంపై బేబీ షాన్వీ , శ్రీషాలిని సమర్పణలో సాగర్, వికాస్, అభిలాష్, రోహిత్, రవితేజ, హరి, శృతిశంకర్ ,విహారిక చౌదరి,. ఉమ, తదితరులు తారాగణంగా ఎంఎన్‌వి సాగర్ స్వీయ రచన, దర్శకత్వంలో నిర్మించిన చిత్రం 'కాలం చెప్పిన కథలు'. ఫ్యామి లీ, లవ్, సస్పెన్స్ జోనర్‌లో తెరకెక్కుతోంది.. ఈచిత్రం టీజర్ విడుదల వేడుక ఫిల్మ్‌ఛాంబర్‌లో ఘనంగా జరిగింది.. పీపుల్స్ మీడియా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శ్రీధర్ టీజర్‌ను విడుదల



చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు.. ప్రతి ఒక్కరి జీవితంలో కాలం కొనినన కథలు రాస్తుందన్నారు. సాగర్‌గారు మంచి టైటిల్ ఎన్నుకోవటం సంతోషం అనానసరు.. ఇక్కడే సగం విజయం సాధించారనితెలిపారు.. అలాగే ఒక్క కథతోకాకుండా పలు కథలను కలిపి సినిమాగా రాసుకోవటం నిజం హేట్సాఫ్ అని పేర్కొన్నారు. తన ప్రొడక్ట్ మీద ఎంతో నమ్మకం ఉంటే తప్ప ఇంతధైర్యం చేయరన్నారు. తప్పకుండా ఈసినిమా విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలోచిత్ర రచయిత , దర్శక, నిర్మాత సాగర్ తదితరులు ప్రసంగించారు.

## ఎమోషనల్ థ్రిల్‌తో 'రామం రాఘవం'

స్లేట్ పెన్సిల్ స్టోరీస్ పతాకంపై ప్రభాకర్ అరిపాక సమర్పణలో పృధ్వీ పొలవరపు నిర్మాణంలో తెరకెక్కుతున్న ద్విభాషా చిత్రం రామం రాఘవం.. నటుడు ధనరాజ్ మొదటిసారి దర్శకత్వం వహిస్తున్న ఈసినిమాలో ప్రముఖ నటుడు సముద్రఖని ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ప్రేమికుల రోజు సందర్భంగా చిత్రం గ్లిమ్స్‌ను హీరో ఉస్తాద్ రామ్ పోతినేని తన ట్విట్టర్ ఖాతాలో విడుదల



చేశారు.. ఈచిత్రం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నానని తెలిపారు.. ప్రముఖ దర్శకుడు హరీశ్ శంకర్ మీడియా గ్లిమ్‌ను రిలీజ్ చేశారు.. ధనరాజ్ నటుడిగా బిజీగా ఉన్నా, మంచికథను ప్రేక్షకులకు చెప్పాలనే ఉద్ధేశనయంతో రామం రాఘవం సినిమాను తీశారాననరు.. గ్లిమ్ చాలా ఆసక్తికరంగా ఉందన్నారు. ఎమోషనల్ జర్నీతో రాబోతున్న ఈచిత్రం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నానని తెలిపారు. మోక్ష, హరీష్ ఉత్తమన్,సత్య, పృధ్వీ, శ్రీనివాసరెడ్డి తదితరులు నటిస్తున్నారు.

## 'డియర్ ఉమ' టీజర్



ఓ తెలుగమ్మాయి. తెరపై హీరోయిన్‌గా కన్పించటం.. అందులోనూ నిర్మాతగా వ్యవహరించటం దానికి మంచి అన్నట్టుగా కథను అందించటం అంటే మామూలు విషయం కాదన్నారు.. ఇలా అఇపుడు మనసుని రెడ్డి తన బాహుబలి ఆకట్టుకుం టోందన్నారు. అందమైన ప్రేమ కథాచిత్రంఆ డియర్ ఉమ రాబోతోంది.. టీజర్‌తో స్పష్ట మైంది. ప్రముఖ ఈ మూవీ షూటింగ్ పూర్తయిందని మేకర్స్ తెలిపారు.. పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలనే పూర్తి చేసుకుని త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోందని తెలిపారు.



## అందాల భామ వాలెంటైన్స్ డే పోస్ట్

లావణ్య త్రిపాటి .. ఇటీవల మిస్ ఫర్ఫెక్ట్‌తో డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో మెప్పించింది.. ప్రేమికుల రోజున తన అనుచరులకు హృదయపూర్వక సందేశంతో ప్రేమ, ఆనందం పంచింది.. ఎరుపు రంగు దుస్తుల్లో అందమైన ఫొటోషూట్‌తో ఆకట్టుకుంది.. గులాబీ ఆకృతి గలరెడ్ క్రాప్ టాప్‌లో మ్యాచింగ్ స్కర్ట్‌తో జతచేసిన, లావణ్య తన ఫొటోకు క్యాప్షన్‌కూడ పెట్టింది.. 'ప్రేమ యొక్క రంగు ఎరుపు,, ఒక్క మాట కూడ మాట్లాడకుండా గొప్పగా వాలెంటైన్స్ డే శుభాకాంక్షలు.. అంటూ పోస్ట్ చేసింది. ఈపోస్ట్ ఇపుడు వైరల్ అవుతోంది.

## రక్షిత అట్లూరి, కోమలి జోడీగా 'శశివదనే'

పలాస 1978 లో అద్భుతమైన నటనతో అందరి ప్రశంసలు అందుకున్న రక్షిత అట్లూరి .ఇపుడు పూర్తి ప్రేమ కథా చిత్రంతో రాబోతున్నారు.. రక్షిత్ అట్లూరి హీరోగా కోమలి హీరోయిన్‌గా శశివదనే.. అనేసినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. రచయిత, దర్శకుడు సాయి మోహన్ ఉబ్బన చేసిన ఈచిత్రాన్ని అహితేజ బెల్లంకొండ నిర్మించారు.. ఇది ఎజీ ఫిల్మ్ కంపెనీ, ఎస్‌విఎస్ స్టూడియోస్ ప్రై.లి సంయుక్తంగా నిర్మించాయి.. శశివదనే సినిమాకు సంబంధించిన ప్రతి అప్‌డేట్



ఆకట్టుకుంటోంది.. టీజర్‌తో ఈచిత్రం ఎలా ఉంటుంది? మళ్లీ గోదావరి జిల్లాల అందాలను ఎలా చూపించబోతున్నారు. అనేదానిపై ఓ స్పష్టత ఇచ్చింది. ఇక ఇపుడుఈచిత్రానికి సంబంధించిన విడుదల తేదీని ప్రకటించారు. ఈమేరకు రిలీజ్ చేసిన పోస్టర్ ఆకట్టుకుంది.. ఏప్రిల్5న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. మనసులోపుట్టేప్రేమ మచ్చలేనిదైతే, ఆ ప్రేమకు మరణం కూడ మనతోనే అనే డైలాగ్ ఆ పోస్టర్‌మీద హైలెట్‌గా నిలిచింది. రంగస్థలం మహేష్, శ్రీమాన్, జబర్దస్త్ బాబీ, ప్రవీణ్‌యండమూరి ,దీపక్ ప్రిన్స్, కీలక పాత్రల్లో నటించారు.

## భూములిచ్చిన రైతుల సంఘర్షణ

వాస్తవ సంఘటనల ఆధారంగారూపొందిన చిత్ర 'రాజధాని ఫైల్స్'., శ్రీమతి హిమబిందు సమర్పణలో తెలుగువన్ ప్రొడక్షన్స్ పతాకంపై భాను దర్శకత్వంలో కంఠంనేని రవిశంకర్ ఈచిత్రాన్ని నిర్మించారు.. అఖిలన్, వీణ, వినోద్‌కుమార్,. వాణీ విశ్వనాథ్ కీలక పాత్రలు



పోషించారు.. ఈనేపథ్యంలో దర్శకుడు భాను తదితరులు మాట్లాడారు.. అమరావతి ఫైల్స్‌ను రాజధాని ఫైల్స్‌గా మార్చిటానికి కారణం అని ప్రశ్నించగా, మొదట అమరావతి ఫైల్స్ పేరుతోనే తీశామన్నారు.. సెన్సార్‌కు వెళ్లినపుడు ఫిక్షనల్ చేస్తేనే సెన్సార్ కంప్లీట్ చేశామన్నారు. ఇది రాజకీయచిత్రంకాదని, ప్రజల చిత్రమని మరోసారిస్పష్టంగా చెబుతున్నానని తెలిపారు. ఇది రైతుల కథ అని, వారి జీవితాల్లోకి వచ్చి, ఇబ్బంది పెట్టిన వారి పాత్రలను మాత్రమే తీసుకున్నామని తెలిపారు. ఇబ్బంది పెట్టిన వారి పాత్రలను నేనే తీసుకుంటానని తెలిపారు.. అమరావతికి వెళ్లి బాధిత రైతులతో ఈ సినిమా చిత్రీకరణ చేశారన్నారు. నిజమైన సంఘటనల ఆధారంగా సినిమా చేసినప్పుడు సంఘటన ఎదుర్కొన్న వారే వచ్చి బాధితులే తమ పాత్రలని పోషించారన్నారు.

## 'మిస్టర్ బచ్చన్' స్పెషల్ పోస్టర్

మాస్‌మహారాజా రవితేజ , హరీశ్ శంకర్ దర్శకత్వంలోరూపొందుతున్నచిత్రం మిస్టర్ బచ్చన్'.. ఇంటెన్స్‌క్యారెక్టర్‌లో రవితేజ కన్పించబోతున్నారు.. ఈచిత్రంలో భాగ్యశ్రీ బోర్సేతో అందమైన లవ్ ట్రాక్‌ఉంటుంది.. వాలెంటైన్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ, రవితేజ, భాగ్యశ్రీ ఒకరికొకరు ఆప్యాయంగా కౌగిలించుకున్ననట్టు చూపించే రొమాంటిక్ పోస్టర్‌ను విడుదలచేశారు. ఈమ్యూజికల్ మాస్ కాంబోలో రూపొందిన ఈచిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై



నిర్మాత టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. ఇటీవల యూనిట్ కారంపూడిలో షూటింగ్ షెడ్యూల్‌ను పూర్తిచేసుకుంది. ఈచిత్రానికి సంబంధించి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మిక్కీజె.మేయర్ సంగీతం అందిస్తున్నారు.

## '8 వసంతాలు' టైటిల్‌తో

మోస్ట్ సక్సెస్‌ఫుల్ పాన్‌ఇండియా నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ హైబడ్జెట్‌లో స్టార్ హీరోల సినిమాలను నిర్మించటంతోపాటు ఆసక్తికరమైన వినూత్నమైన కాన్సెప్ట్‌లతో కూడిన చిత్రాలన్నీ రూపొందిస్తున్నారు.. వాలెంటైన్స్‌డే సందర్భంగా ఫణీంద్ర నర్సెట్టితో కొత్త చిత్రాన్ని అనౌన్స్‌చేశారు.. అవార్డు విన్నింగ్ బ్లాక్‌బస్టర్‌ఫిల్మ్ మధురంతీసి, మను సినిమాతో తన ఫీచర్‌ఫిల్మ్



దర్శకుడిగా అరంగేట్రం చేసిన ఫణీంద్ర 8 వసంతాలు అనే మరో ఆసక్తికరమైన చిత్రంతో రాబోతున్నారు.. ఈచిత్రం 8 స్ప్రింగ్స్ .. ఈ న్యూ ఏజ్ రొమాన్స్ డ్రామా అన్నారు. ఇది 8 సంవత్సరాలకాలంలో కాలక్రమానుసారంగా సాగే కథనం అన్నారు. ఒక అందమైన యువతి జీవితంలోని ఒడిదుడుకులు, ఆసక్తికరమైన ప్రయాణాన్ని చెప్పనుందని అన్నారు. టైటిల్, టైటిల్ పోస్టర్‌తో దర్శకుడు తన వినూత్న కోణాన్ని చూపించారు.. నవీన్‌యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈచిత్రం టైటిల్ పోస్టర్ అసక్తిని రేకెత్తించాయి.. త్వరలో మరిన్ని వివరాలు తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.



## ముద్దుగుమ్మల సరదా అల్లరి..

స్నేహం అనేది చాలా రిలీఫ్ ఇస్తుందనే విషయం తెలిసిందే..బిజీలైఫ్‌లో ఒత్తిడిని ఒకింత దూరం చేస్తుందని అంటుంటారు..ఇదిలా ఉండగా, బాలీవుడ్ ముద్దుగుమ్మలు సోషల్‌మీడియాలో ఇటీవల వారి స్నేహం పెద్దగా చర్చనీయాంశమైంది... దిశాపటానీ, మౌనీరాయ్ స్నేహానికి సంబంధించిన ఫొటోలు అభిమానుల్లో వైరల్‌గా మారాయి.. ఇద్దరూ కలిస్తే చాలు... అక్కడ బోలెడంత సందడే సందడి... జాయ్‌ఫుల్ లైఫ్‌కు అర్థంలా నిలిచింది.. స్నేహానికి అర్థం ఈ ఇద్దరు ముద్దుగుమ్మలు అనే టాక్ విన్పిస్తోంది. విదేశాల్లో ఓ అవార్డుల వేడుకకు వెళ్లి అక్కడ ఒకే వేదికపై కలసుకున్నప్పటి నుంచి ఇద్దరి మధ్యన స్నేహం మొదలైంది.. ఆ స్నేహంలో మాధుర్యాన్ని ఈ ఇద్దరూ ఆస్వాదిస్తూ రోల్‌మోడల్‌గా నిలిచారు.. తాజాగా మౌనిరాయ్, దిశాపటానీ స్నేహానుబందానికి ఫొటో ఒకటి ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది.. ఇద్దరూ ముసిముసి నవ్వులతో ఆనందంగా కన్పిస్తున్నారు.. ఇదిలా ఉండగా ఈ ఇద్దరూ బాలీవుడ్‌లో తమదైన ముద్ర వేశారు..అంతేకాదు కుర్రకారుమనసు దోచుకున్నారు..

# సందేశ్‌కాళిలో పరిస్థితులు ఉద్రిక్తం

## పోలీస్ వర్సెస్ బిజెపి

### రాష్ట్ర బిజెపి చీఫ్‌కు తీవ్రగాయాలు

### ఆసుపత్రికి తరలింపు




**కోల్‌కత్తా, ఫిబ్రవరి 14:** బెంగాల్‌లోని సందేశ్‌కాళీలో బుధవారం మళ్లీ ఉద్రిక్తతలు చెలరేగాయి. బిజెపి కార్యకర్తలు పోలీసులతో ఘర్షణకు దిగారు. టీఎంసి నేతలు లైంగిక దాడికి పాల్పడ్డారన్న మహిళను, ఆమె కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లేందుకు చేసిన ప్రయత్నంలో బిజెపి కార్యకర్తలు, పోలీసులకు తీవ్రస్థాయిలో ఘర్షణ రేగింది. ఎస్పీ కార్యాలయం ఎదుట నిరసనప్రదర్శన దిగిన బిజెపి కార్యకర్తల మధ్య జరిగిన ఘర్షణలోరాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సుకాంత మజుందార్‌కు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. పోలీసులతో జరిగిన ఘర్షణలో ఆయన తలకు తీవ్ర గాయాలుకాగా ఆసుపత్రిలో చేర్పించారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని సందేశ్‌కాళి గ్రామంలో ఈ సంఘటన జరిగినప్పటినుంచి కూడా బిజెపి చీఫ్ మజుందార్ అక్కడే మకాం వేసారు. టీఎంసి నాయకుడు షేక్ షాజహాన్ ఆతడి అనయాయులు ఇప్పటికే ఈడీ అధికారులపై దాడులకు సంబంధించిన కేసులో పోలీసులకు, ఈడీకి చిక్కకుండా పరారీలో ఉన్నారు. బిజెపిచీఫ్ తన కార్యకర్తలతో కలిసి సందేశ్‌కాళి వెళ్లేందుకు పోలీసులు అనుమతించకపోవడంతో పెద్ద ఎత్తున ఎస్పి కార్యాలయం ఎదుట ఘర్షణకు దిగారు. తనను గృహనిర్బంధంలో ఉంచారని, టాకీలో తాను ఒక లాడ్జిలో ఉండాలని నిర్ణయించుకున్నట్లుతెలిపారు. దీనితో తాను సందేశ్‌కాళిని సులువుగా సందర్శించగలనని భావించినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సందేశ్‌కాళిలో టిఎంసి కార్యకర్తలు మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని, వారిని అరెస్టుచేయాలనే తాము ఎస్పీ వద్దకు వచ్చామని, వారిని అరెస్టుచేయని పక్షంలో సందేశ్‌కాలిలో మహిళలకు ఇక రక్షణ ఎక్కడుంటుందని ఆయన ప్రశ్నించారు. అంతకుముందు కేంద్ర మంత్రి స్మృతి ఇరాని కూడా మమతా బెనర్జీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. తమ పార్టీ నాయకుడిని రక్షిస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై టిఎంసి కూడా తీవ్రస్థాయిలో స్పందించింది. ఆప్రాంతంలో ఉద్రిక్తతలను రెచ్చగొట్టేందుకు బిజెపి కుట్రలుచేస్తోందని పార్టీ ప్రతినిధి కునాల్‌ఘోష్ అన్నారు. ఆరోపణలు నిరాధారమని, ఆప్రాంతంలో బిజెపి శాంతికి భగ్నం కలిగిస్తోందన్నారు. కేంద్ర మంత్రి ఇరాని రెచ్చగొట్టే వ్యాఖ్యలుచేయడంతోపాటు, ఆప్రాంతంలో బిజెపి కార్యకర్తలు రాళ్లురువ్వి మరింత ఉద్రిక్తతలు రెచ్చగొట్టారని కునాల్‌ఘోష్ ఆరోపించారు.

ఘర్షణలు, ఉద్రిక్తతలపై సీనియర్ పోలీస్ అధికారి సుమీత్‌కుమార్ మాట్లాడుతూ ఆప్రాంతంలోప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని, 144వ సెక్షన్ నిషేధాజ్ఞలు విధించామని, 19 ప్రాంతాల్లో ఈ ఉత్తర్వులు కొనసాగు తున్నట్లు తెలిపారు. ప్రజలు కూడా తమకు సహకరిస్తున్నారని తెలిపారు. అదనపు బలగాలను కూడా ఈప్రాంతంలో మొహరించామని పోలీస్ అధికారి తెలిపారు.



# ఒడిశా నుంచి అశ్వినీ వైష్ణవ్..

## ఐదుగురితో బిజెపి రాజ్యసభ అభ్యర్థుల రెండో జాబితా..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** రాజ్యసభ ఎన్నికల కోసం బిజెపి ఐదుగురు అభ్యర్థులతో 'రెండో' జాబితాను బుధవారం విడుదల చేసింది. ఒడిశా నుంచి కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్, మధ్యప్రదేశ్ నుంచి మరో మంత్రి ఎల్.మురుగన్ బరిలో ఉంటారని తెలిపింది. ఈ దఫా ఎన్నికైతే వీరు వరుసగా రెండోసారి రాజ్యసభలో అడుగుపెట్టనున్నారు. ఒడిశాలో అశ్వినీ వైష్ణవ్‌కే అధికార బిజూ జనతాదళ్ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది. మధ్యప్రదేశ్‌లో మొత్తం 5 రాజ్యసభ స్థానాలకు పోటీ జరగనుంది. వీటిలో నాలుగు బిజెపి, ఒకటి కాంగ్రెస్ గెలిచే అవకాశం ఉంది. ఇక్కడి నుంచి మురుగన్‌తో పాటు ఉమేశ్ నాథ్ మహరాజ్, మాయ మరోలియా, బన్సీలాల్ గుర్జార్‌లను బిజెపి అభ్యర్థులుగా ప్రకటించింది. రాజస్థాన్‌లో ఖాళీ అవుతున్న రెండు స్థానాలకు మాజీ మంత్రి చున్నీలాల్ గరాసియా, మాజీ ఎమ్మెల్యే మదన్ రాథోడ్‌లు పోటీ చేస్తారని బిజెపి తెలిపింది. ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ పదవీ కాలం ఏప్రిల్ 3తో ముగియనుంది. గత ఆదివారం రాజ్యసభకు 14 మంది అభ్యర్థులతో బిజెపి మొదటి విడత జాబితా విడుదల చేసింది. ఉత్తరప్రదేశ్ (7), బీహార్ (2), ఛత్తీస్‌గఢ్ (1), కర్నాటక (1), ఉత్తరాఖండ్ (1), పశ్చిమబెంగాల్ (1) రాష్ట్రాలకు సంబంధించిన అభ్యర్థిత్వాలు ఇందులో ఉన్నాయి. ప్రస్తుత పదవీ విరమణ చేస్తున్న రాజ్యసభ సభ్యుల్లో సుధాంశు త్రివేది మాత్రమే తిరిగి అవకాశం దక్కింది. కేంద్ర మాజీ మంత్రి ఆర్.పి.ఎన్.సింగ్ పేరు కూడా జాబితాలో ఉంది. కొత్తవారికి పార్టీ ప్రాధాన్యం ఇచ్చింది. జాబితాలో లేని పలువురు కేంద్ర మంత్రులు, రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయవచ్చని తెలుస్తోంది. 15 రాష్ట్రాల నుంచి ఏప్రిల్‌లో ఖాళీ అయ్యే 56 రాజ్యసభ స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం జనవరిలో నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం విదితమే.



# ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు ఆరోసారి ఇడి సమన్లు..!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** మద్యం కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆరోసారి ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సమన్లు పంపించారు. ఈనెల 19వ తేదీ ప్రశ్నించేందుకు తమ ముందుకురావాలని ఆయనకు నోటీసుల్లో స్పష్టంచేసారు. గతంలో ఇచ్చిన ఐదుసార్లు సమన్లకు కూడా కేజ్రీవాల్ స్పందించలేదు. ఈడీపై సుప్రీంకోర్టులోనే పిటిషన్లు దాఖలు చేసారు. దీనితో ఒకదశలో అరవింద్‌కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టుచేస్తుందని కూడా తెరపైకి వచ్చింది. ఇపుడు కూడా ఆరోసారి సమన్లకు స్పందించని పక్షంలో ఈడీ తమవిచారణకు సీఎం సహకరించడంలేదన్న వాదనతో అరెస్టుచేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఢిల్లీలోని మద్యంపాలసీ నిర్ణయాలపై కుంభకోణం భారీ ఎత్తున జరిగిందని పేర్కొన్న సిబిఐ ఈడీ అధికారులు వేరువేరు కేసులు దాఖలుచేసిన సంగతి తెలిసిందే. ఈకేసులో ఇప్పటికే డిప్యూటిసిఎం మనీశ్‌సిసోడియాను అరెస్టుచేసి ప్రస్తుతం తాత్కాలిక బెయిల్ ఇచ్చిన కోర్టుమరికొందరిని కూడా విచారిస్తోంది. అలాగే ఈడీ అధికారులు కూడా ఈకేసులో కీలక సాక్షులుగా ఉన్న వారినిసైతం విచారణ చేసారు. మరికొందరిని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.

# ఆస్తుల సంపాదనపరంగా నేనేమీ తప్పుచేయలేదు..

## కావాలనే యెడియూరప్ప ప్రభుత్వం సిబిఐకి ఇచ్చింది

## కర్ణాటక డిప్యూటీ సీఎం డికెశివకుమార్



**బెంగళూరు, ఫిబ్రవరి 14:** ఆస్తుల సంపాదనపరంగా తానేమీ తప్పుచేయలేదని అడ్వకేట్‌జనరల్ నాకేసును సీబీఐకి అప్పగించలేమని చెప్పినా కూడా నాటి యెడియూరప్ప ప్రభుత్వం కావాలనే తనపై సీబీఐ విచారణకు ఆదేశించిందని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికెశివకుమార్ ఆరోపించారు. సమాచార హక్కు చట్టం ద్వారా తాను మొత్తం రికార్డును రప్పించి పరిశీలించానని ఆయన తెలిపారు. అందుకే నేటిప్రభుత్వం సిబిఐకి ఇచ్చిన అనుమతిని ఉపసంహరించుకని లోకాయుక్తకు ఇచ్చిందని అన్నారు. డికెఎస్ అనక్రమాస్తులకేసులో లోకాయుక్తపోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసారని, న్యాయపోరాటం కొనసాగిస్తామని అన్నారు. ప్రభుత్వం నాపై విచారణకు అనుమతి ఉపసంహరించుకున్న తర్వాత కూడా నాసంస్థలకు నాతో వ్యాపారం చేసినవారికి సిబిఐ వందలసంఖ్యలో నోటీసులు జారీచేస్తోందని డికెశివకుమార్ ఆరోపించారు. ఇలా ఎందుకు ఇస్తున్నారో తెలియడంలేదన్నారు.

శిరతాలూకాలోని 200 చెరువులకు నీరందించాలని ఎమ్మెల్యే టిబి జయచంద్ర సభలో సూచించారని, కొరటగెరె, చిక్కనాయకహల్లి, జశిర, మధుగిరి తాలూకాల అంతర్‌నీటి అభివృద్ధికి ఇప్పటికే 4.5టిఎంసిల నీటినికేటాయించారని, శిరా తాలూకాలోని సరస్సుల్లో వర్షపునీటిని నిల్వచేయడం కష్టమని ఈభాగం భూగర్భజలాలు పడిపోయాయయన్నారు.

# మోడీ ధరించే సూట్లకు ఆయన జీతానికి పొంతనలేదు!


## మరోసారి ధ్వజమెత్తిన రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ధరించే సూట్లపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మరోసారి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధానిమోడీ జీతం నెలకు రూ.1.6 లక్షలు అయితే ఆయన నెలకు ధరించే సూట్‌లధరనే రూ.2కోట్లకుపైగా ఉంటుందని, సంపాదించేంది 1.6 లక్షలయితే రూ.3 కోట్ల సూట్ ఎలా కొంటున్నారని రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. ఆయన సంపాదించే,జీతానికి ఆయన ధరించే దుస్తులకు పెట్టే ఖర్చుకు సంబంధం లేదని ఆరోపించారు. ప్రధాని మోడీనిచూస్తే ఉదయం ఒక సూట్ ధరించి ఉంటారని, ఆయన ధరించే ఒక్కోసూట్‌ధర రూ.2 లక్షలనుంచి రూ.3 లక్షలవరకూ ఉంటుందని మళ్లీ సాయంత్రం వరకూ మరో సూట్‌లో శాలువాతో కనిపిస్తారని, ఇక సూట్,శాలువాలు కలిపి నాలుగు లక్షలనుంచి ఐదులక్షల వరకూ ఉంటుందని, జీతానికి మించి బట్టలకేప్రధాని ఖర్చు ఉందని, అన్ని డబ్బులు ప్రధానికి ఎక్కడినుంచి వస్తున్నాయని రాహుల్ ప్రశ్నలు సంధించారు. ప్రధాని ధరించే దుస్తులను అప్పుడప్పుడూ వేలం కూడా వేస్తారు. అవి భారీ ధరకు అమ్ముడుపోవడం కూడా బయటపడింది. విదేశీపర్యటనల్లో మోడీ ప్రత్యేక దుస్తులు ధరిస్తారు. సూట్‌లు ధరిస్తారని ఈ సూట్‌లకు పెట్టేఖర్చు, ఆయన నెలసరి జీతానికి ఎంతమాత్రం పొంతన ఉండదని అన్నారు. ప్రస్తుతం రాహుల్ గాంధీ భారత్‌జోడో న్యాయ్ యాత్ర చేస్తున్నారని, ఈ యాత్రను తాతానకలికంగా నిలిపివేసిన రాహుల్ గాంధీ ఢిల్లీకి పయనం అయ్యారు. కాంగ్రెస్ మాజీ అధ్య క్షురాలు సోనియా గాంధీ రాజస్థాన్‌నుంచి రాజ్యసభ ఎన్నికలకు నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు హస్తం పార్టీ వర్గాలుచెపుతున్నాయి. ఈ క్రమంలోనే రాహుల్ ఢిల్లీకి వెళ్లారు. ఇక మణిపూర్‌లోప్రారంభం అయిన జోడో న్యాయ్ యాత్ర 14 రాష్ట్రాల మీదుగా 6200 కీలోమీటర్లు సాగి ముంబైలో మార్చి 21న ముగుస్తుంది. ఈనెల 16వ తేదీ భారత్‌జోడో న్యాయ్ యాత్ర ఉత్తరప్రదేశ్‌లోకి మళ్లీ ప్రవేశిస్తుంది.

# కాలిఫోర్నియాలో అనుమానాస్పద స్థితిలో భారతీయ కుటుంబం మృతి

**కాలిఫోర్నియా, ఫిబ్రవరి 14:** అమెరికాలోని కాలిఫోర్నియా శాన్ మాటెయోలో ఓ భారతీయ కుటుంబం అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. అలమెడ లాస్ పులగాస్ అనే ప్రాంతంలోని బ్లాక్ నంబర్ 4,100లో ఈ ఘటన చోటు చేసుకొంది. కేరళకు చెందిన ఆనంద్ సుజాత్ హెన్రీ (42), భార్య అలిస్ బెంజిగర్ (40), నాలుగేల్ల వయసున్న ఇద్దరు పిల్లల మృతదేహాలను గుర్తించారు. కుటుంబ కలహాలే ఈ మరణాలకు కారణం కావచ్చని అనుమానిస్తున్నారు. వెల్ఫేర్ చెక్ సమయంలో ఈ ఇంటి నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో స్థానికులు అధికారులకు సమాచారం అందించారు. ఆ ఇంటిలోకి వెళ్లే అన్ని తలుపులు మూసే ఉన్నాయి. కానీ ఒక కిటికీ తెరిచి ఉండడంతో అధికారులు అందులో నుంచి లోపలకు ప్రవేశించారు. వారికి బాత్‌రూమ్‌లో దంపతుల మృతదేహాలు కనిపించాయి. వీరి శరీరంపై తుపాకీతో కాల్చిన గాయాలున్నాయి. సమీపంలో ఒక 9 ఎంఎం తుపాకీ, తూటాలను స్వాధీనం చేసుకొన్నారు. ఇంటి పడకగదిలో ఇద్దరు బాలుర మృతదేహాలు కనిపించాయి. వారి శరీరాలపై ఎటువంటి గాయాలు లేవు. దీంతో ఆ చిన్నారులపై విషప్రయోగం వంటివి చేసి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. కోర్టు రికార్డుల ప్రకారం ఆనంద్ సుజాత్ 2016లో విడాకుల కోసం పిటిషన్ దాఖలు చేశాడు. కానీ ప్రొసీడింగ్స్ పూర్తికాలేదు. గతంతలో ఇదే ఇంటి నుంచి పోలీసులకు ఫోన్‌కాల్ వెళ్లింది. దానికి కారణం ఏమిటో మాత్రం అధికారులు వెల్లడించలేదు. ఈ నేపథ్యంలో వీరి మరణాలకు గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఆనంద్ సుజాత్ హెన్రీ తొమ్మిదేళ్ల నుంచి అమెరికాలో ఉంటున్నాడు. మెటా, గూగుల్ వంటి ప్రముఖ




సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో పనిచేశాడు. మెటాలో రాజీనామా చేశాక, లాగిట్స్ అనే కృత్రిమ మేధ కంపెనీని సొంతంగా ప్రారంభించాడు. కొన్నాళ్ల క్రితమే ఇతడు 2.1 మిలియన్ డాలర్ల విలువైన ఇంటిని కొనుగోలు చేశాడు.


# భారతీయురాలి పట్ల జాతి వివక్ష..

## బాధితురాలికి యూనివర్సిటీ పరిహారం

**లండన్, ఫిబ్రవరి 14:** భారతీయురాలి పట్ల లండన్‌లోని ఓ విశ్వవిద్యాలయం జాతి వివక్ష చూపింది. దీంతో బాధితురాలికి పరిహారం చెల్లించాలని యూనివర్సిటీని ఎంప్లాయిమెంట్ ట్రిబ్యునల్ ఆదేశించింది. అసలేం జరిగిందంటే.. భారత్‌కు చెందిన కాజల్ శర్మ పోర్ట్‌మౌత్ యూనివర్సిటీలో పనిచేస్తున్నారు. అయితే ఇది ఐదేళ్ల కాంట్రాక్టు కావడం విశేషం. 2020 డిసెంబరుతో లైన్ మేనేజర్ ప్రొఫెసర్ గారీ రీస్ ఆమె పట్ల జాతి వివక్ష చూపించాడు. నియామక ప్రక్రియలో ఎలాంటికారణం చూపకుండా కాజల్ దరఖాస్తును తిరస్కరించాడు. అంతేకా కుండా అనుభవం లేని వారిని ఆ ఉద్యోగంలో భరీ చేశాడు. దీనిపై బాధితురాలు ప్రశ్నించగా అతడు స్పందించలేదు. ఆమె ఫిర్యాదుతో సౌతాంప్టన్



ఎంప్లాయిమెంట్ ట్రిబ్యునల్ విచారణ చేపట్టింది. కాజల్ నైపుణ్యాలు, ఉద్యోగ అనుభవాన్ని గుర్తించడంలో రీస్ విఫలమయ్యాడని పేర్కొంది. అతడే ఈ నియామక ప్రక్రియ పట్ల పారదర్శకంగా లేదని, ఆమె దరఖాస్తును తిరస్కరించడానికి గల సరైన కారణాలను చూపించలేకపోయాడని గుర్తించింది. దీంతో బాధితురాలికి 4,50,000 పౌండ్లు చెల్లించాలని యూనివర్సిటీని ఆదేశించింది.




# అధ్యక్షుడిగా బైడెన్‌ను తొలగించండి: కమలా హారిస్‌కి అభ్యర్థన

**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** జ్ఞాపకశక్తి, వయసుపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయన దేశ పాలకుడిగా వ్యవహరించడం ఇబ్బందికరమని పశ్చిమ వర్జీనియా అటార్నీ జనరల్ పాట్రిక్ మోరిసే అభిప్రాయపడ్డారు. పదవి నుంచి తొలగించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతూ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌కు లేఖ రాశారు. ఇటీవల జరిగిన సమావేశాల్లో దేశాల పేర్ల విషయంలో గందరగోళానికి గురికావడాన్ని మోరిసే ఎత్తి చూపారు. 'బైడెన్ జ్ఞాపకశక్తిలో మార్పును అమెరికన్లు చాలా కాలంగా గమనిస్తున్నారు. బహిరంగ సభల్లో, విదేశీ నేతలతో సమావేశాల సమయంలోనూ స్పష్టంగా కనిపించింది. అధ్యక్షుడిగా కొనసాగడానికి ఆయన అర్హులుకారని అర్థం అవుతోంది. సీనియర్ నేతలు కూడా బైడెన్ వయసుపై విమర్శలు గుప్పిస్తున్నారు. 25వ సవరణను అమలు చేసి, ఆయనను అధ్యక్ష పదవి నుంచి తొలగించాలి. అమెరికాకు మానసికంగా దృఢంగా ఉన్న అధ్యక్షుడు అవసరం' అని లేఖలో పేర్కొన్నారు. మాజీ అధ్యక్షుడు కెనడీ హత్య తర్వాత 1965లో కాంగ్రెస్ 25వ సవరణకు ఆమోదం తెలిపింది. దీని ప్రకారం అధ్యక్షుడు శారీరకంగా, మానసికంగా ఫిట్‌గా లేరని వైస్ ప్రెసిడెంట్, కేబినెట్ సభ్యులు భావిస్తే, ఆయనను పదవి నుంచి తొలగించే అధికారం ఉంటుందని మోరిసే గుర్తుచేశారు. వయసు రీత్యా వచ్చే ఇబ్బందుల వల్ల బైడెన్ జ్ఞాపకశక్తిలో అనేక లోపాలను గుర్తించినట్లు ఇటీవల ఓ నివేదిక వెల్లడించిన విషయం విదితమే.

# అమెరికాను తాకిన మంచు తుపాను

**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** అమెరికా ఈశాన్య ప్రాంతాన్ని తీవ్ర మంచు తుపాను మంగళవారం తాకింది. దీంతో చాలా చోట్ల భారీగా హిమపాతం నమోదైంది. కొన్ని పట్టణాల్లో దాదాపు అడుగు మందాన మంచు కురిసింది. ఫలితంగా ప్రయాణాలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. పాఠశాలలు మూతపడ్డాయి. న్యూయార్క్, మస్సాచుసెట్స్, పెన్సిల్వేనియా ప్రాంతాల్లో కేవలం ఆన్‌లైన్ క్లాస్‌లు మాత్రమే నిర్వహిస్తున్నారు. గత రెండేళ్లలో ఇలాంటి మంచు తుఫాన్‌ను చూడలేదని స్థానికులు చెబుతున్నారు. ఈ తుపాను కారణంగా పెన్సిల్వేనియాలో ఒక స్నోమొబైలర్ ప్రాణాలు కోల్పోయాడు. ఈ రాష్ట్రంలో 1,50,000 కుటుంబాలకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. పెన్సిల్వేనియా నుంచి మస్సాచుసెట్స్ వరకు ఉన్న పట్టణాల్లో మంగళవారం ఉదయం నుంచే మంచు భారీగా పడడం మొదలైంది. దాదాపు ఐదు కోట్ల మంది ఇబ్బందిపడుతున్నట్లు



అధికారులు వెల్లడించారు. కనెక్టికట్‌లోని ఫర్మింగ్టన్ పట్టణంలో దాదాపు 15.5 అంగుళాల మేర మంచు కురిసింది. ఈశాన్య అమెరికాలోని కొన్ని రాష్ట్రాల్లో భారీ వాహనాలు రోడ్లపై ప్రయాణించడాన్ని నిషేధించారు. న్యూయార్క్, బోస్టన్‌లలో దాదాపు 1,200 విమానాలు రద్దయ్యాయి. మరో 2,700 విమాన సర్వీసుల్లో జాప్యం ఏర్పడింది. న్యూయార్క్ నగరంలో 744 రోజుల తర్వాత మంచుపడింది. ఇక్కడ 2.5 అంగుళాల మేర హిమపాతం నమోదైంది.

# బిజెపిలో చేరిన రెండోరోజే రాజ్యసభ సీటు

## మాజీ సిఎం అశోక్‌చవాన్‌కు బంపర్ ఆఫర్

**ముంబై, ఫిబ్రవరి 14:** మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్‌కు బంపరాఫర్ తగిలింది. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీతో ఉన్న అశోక్ చవాన్.. ఇటీవలే బిజెపిలో చేరారు. ఈ క్రమంలోనే రెండు రోజులకే అశోక్‌చవాన్‌కు రాజ్యసభ సీటు దక్కింది. తాజాగా రాజ్యసభకు అభ్యర్థులను ఎంపిక చేసే క్రమంలో మహారాష్ట్ర నుంచి అశోక్ చవాన్ పోటీ చేయనున్నట్లు కమలం పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. రెండు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పిన అశోక్ చవాన్.. ఆ తర్వాత కాషాయ గూటికి చేరారు. తాజాగా ఆయనకు రాజ్యసభ సీటు కూడా దక్కడం మహారాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మహారాష్ట్ర నుంచి ఆయనను రాజ్యసభ సభ్యుడిగా బిజెపి ప్రకటించింది. ఇక బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా కూడా మరోసారి రాజ్యసభ సీటును దక్కించుకున్నారు. ఈసారి జెపి నడ్డాను గుజరాత్ నుంచి బిజెపి ఎంపిక చేసింది. తాజాగా బిజెపి విడుదల చేసిన జాబితాలో మహారాష్ట్ర నుంచి అశోక్‌చవాన్, గుజరాత్ నుంచి జెపి నడ్డా పేర్లను ప్రకటించింది. రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసే వారికి నామినేషన్ల గడువు గురువారంతో ముగియనుంది. ఈ క్రమంలోనే అన్ని పార్టీలు తమ పార్టీ తరఫున రాజ్యసభకు బరిలో ఉండే అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తున్నాయి. మధ్యప్రదేశ్ నుంచి డాక్టర్ ఎల్.మురుగన్,, ఉమేష్‌నాథ్ మహరాజ్, మాయా నరోలియా, బన్సీలాల్ గుర్జర్‌ల పేర్లను అభ్య ర్థులుగా బిజెపి ప్రకటించింది. ఒడిశా



నుంచి కేంద్రమంత్రి అశ్వినీవైష్ణవ్‌ను రంగంలోకి దించింది. ఇక రాజస్థాన్ నుంచి చున్నిలాల్ గరాసియా, మదన్ రాథోడ్‌లను రాజ్యసభ సభ్యులుగా సోమవారం బిజెపి రంగంలోకి దింపింది. రాజస్థాన్‌కు చెందిన ఇద్దరు రాజ్యసభ సభ్యుల పదవీకాలం త్వరలో ముగియనున్నది. కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, బిజెపి నుంచి భూపిందర్‌సింగ్ యాదవ్ రాజ్యసభ సభ్యులుగా ఉండగా.. వారి పదవీ కాలం ఏప్రిల్ 3తో ముగియనున్నది. 15 రాష్ట్రాల్లో 56 రాజ్యసభ స్థానాలకు ఈ నెల 27న ఎన్నికలు జరుగనుండగా అదేరోజు ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నారు.

ఇక కాంగ్రెస్‌లో 38 యేళ్లపాటు పనిచేసిన అశోక్ చవాన్.. బిజెపిలో చేరిన సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో పొరబడ్డారు. ముంబై బిజెపి చీఫ్ అశిష్ షెలార్‌ను.. ముంబై కాంగ్రెస్ అధ్యక్షుడు అని పొరపాటుగా అశోక్ చవాన్ పిలిచారు. దీంతో ఆ సమయంలో అక్కడే ఉన్న మహారాష్ట్ర డిప్యూటీసిఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తోపాటు అంతాఒక్కసారిగా నవ్వు కున్నారు.

# దక్షిణకొరియా అధ్యక్షుడి సిబ్బంది

## ఇ-మెయిల్ ఖాతా హ్యాక్ చేసిన ఉత్తరకొరియా

**ప్యాంగ్‌యాంగ్, ఫిబ్రవరి 14:** దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్‌సుక్ యోల్ సన్నిహిత సిబ్బందిలో ఒకరి ఈ మెయిల్ ఖాతాను ఉత్తర కొరియా హ్యాక్ చేసింది. గతేడాది నవంబరులో యోల్ యుకె పర్యటన నాటి వరకు దీని నుంచి సమాచారం చౌర్యం కొనసాగుతూనే ఉంది. ఈ విషయాన్ని సియోల్ అధికారులు కూడా ధ్రువీకరించారు. సదరు సిబ్బంది వ్యక్తిగత ఈ మెయిల్‌ను అధికారిక కార్యక్రమాల కోసం వినియోగించాడని వెల్లడించారు. అధ్యక్షుడి పర్యటన వివరాలు మొత్తం ముందుగానే హ్యాకర్లకు చేరినట్లు వెల్లడించారు.


స్థానిక పత్రికలు మాత్రం అధ్యక్షుడు యోల్ పంపించిన రహస్య సందేశాల వివరాలు కూడా హ్యాకర్లు తస్కరించినట్లు చెబుతున్నాయి. కానీ, ఈ విషయాన్ని అధ్యక్ష కార్యాలయం ధ్రువీకరించలేదు. ఉత్తరకొరియా సైబర్ బృందాలు తొలిసారి ద.కొరియా అధ్యక్ష బృందంలోని కీలక వ్యక్తి వివరాలను దక్కించుకోగలిగాయి. మరోవైపు దీనిపై యోల్ కార్యాలయం స్పందించింది. అధ్యక్ష కార్యాలయ భద్రతా వ్యవస్థ బాగానే పనిచేస్తోందని పేర్కొంది. 'నియమాలను పాటించడంలో సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఈ ఘటన చోటుచేసుకుంది. సదరు వ్యక్తి అధికారిక కార్యకలాపాలకు కమర్షియల్ ఈ మెయిల్‌ను వాడాడు' అని ఒక ప్రకటనలో పేర్కొంది. ఉత్తర



కొరియా వద్ద శక్తిమంతమైన సైబర్ బృందాలు న్నాయి. ఆంక్షల కారణంగా ఆ దేశానికి విదేశీ మారకద్రవ్యం రాక చాలా కష్టం. ఈ నేపథ్యంలో ఇక్కడి హ్యాకర్లు ప్రపంచ వ్యా ప్తంగా సంస్థలు, వ్యక్తులను లక్ష్యంగా చేసుకొని హ్యాకింగ్‌కు పాల్పడుతుంటారు. ఈ బృందాలు 2016లో ఏకంగా 3 బిలియన్ డాలర్లను చోరీ చేశాయి. ఈ హ్యాకర్లను వాడి ఆయుధ రహ స్యాలను కూడా ఉత్తరకొరియా చోరీ చేస్తుంది. తాజాగా హ్యాక్ కారణంగా తమ దేశాధ్యక్షుడి ప్రాణాలకు ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని ద.కొరియా అధికారులు చెబుతున్నారు.


# రష్యా వాంటెడ్ లిస్టులో ఎస్టోనియా ప్రధాని

**మాస్కో, ఫిబ్రవరి 14:** ఎస్టోనియా ప్రధానమంత్రి కాజా కల్లాస్‌ను రష్యావాంటెడ్ లిస్టులో చేర్చింది. నేరారోపణలకు సంబంధించి అంతర్గత మంత్రిత్వశాఖ కోరిన వ్యక్తుల రిజిస్టర్‌లో కల్లాస్ పేరు కనిపించింది. సోవియట్ కాలం నాటి రెండో ప్రపంచ యుద్ధ స్మారకాలను తొలగించేందుకు కల్లాస్ ప్రయత్నాల నేపథ్యంలో రష్యా ఈ నిర్ణయం తీసుకున్నది. అంతర్గత మంత్రిత్వశాఖ ఒక విదేశీ నాయకుడి పేరు వాంటెడ్ లిస్టులో పెట్టడం ఇదే తొలిసారి. కల్లాస్ ఉక్రెయిన్‌కు బలమైన మద్దతుదారుగా ఉన్నారు. కాగా, ఉక్రెయిన్, రష్యా మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో కల్లాస్ పేరును వాంటెడ్ లిస్టు పెట్టడం ప్రాధాన్యం సంతరించుకున్నది. ఎస్టోనియా నాటో సభ్యదేశంగా ఉన్న సంగతి తెలిసిందే.



# కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పిన మాజీ ప్రధాని మనవడు

**లక్నో, ఫిబ్రవరి 14:** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ నేతలు ఒక్కొక్కరిగా పార్టీని వీడుతున్నారు. తాజాగా మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి మనవడు విభాకర్ శాస్త్రి కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పారు. తన ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి బిజెపిలో చేరారు. ఈ విషయాన్ని ఆయనే ఎక్స్ వేదికగా తెలిపారు. ఉత్తరప్రదేశ్ డిప్యూటీ సిఎం బ్రజేష్ పాఠక్ సమక్షంలో కాషాయ కండువా స్వీకరించారు. నా ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి బిజెపిలో చేరాను. లాల్‌బహదూర్ నినాదమైన జైజవాన్, జైకిసాన్‌ను మరింత బలోపేతం చేసేందుకు కాషాయ పార్టీలో భాగ



మయ్యా. ప్రధాని మోడీ నాయకత్వంలో దేశానికి నా వంతు కృషి చేస్తా అని విభాకర్ పేర్కొన్నారు. కొద్దికాలంగా కాంగ్రెస్ సీనియర్ నేతలు కాంగ్రెస్ వీడుతున్నారు. కేంద్ర మాజీ మంత్రి మిలింద్ దేవరా ఇటీవల కాంగ్రెస్‌కు వీడ్కోలు పలికి ఏక్‌నాథ్ శిండే శివసేనలో చేరారు. 48 యేళ్లుగా పార్టీలో ఉన్న బాబా సిద్ధిఖ్ అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపి గూటికి చేరారు. సీనియర్ నాయకుడు అశోక్‌చవాన్ కూడా బిజెపి తీర్థంపుచుకున్న విషయం తెలిసిందే.

## రాజ్యసభ సభ్యత్వానికి నామినేషన్లు దాఖలు చేసిన వైఎస్సార్సీఅభ్యర్థులు



**విజయవాడ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త ప్రతినిధి :** త్వరలో జరగనున్న రాజ్యసభ ఎన్నికలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున వైసిపి సభ్యులు గొల్ల బాబూరావు వైవి సుబ్బారెడ్డి మేడా రఘునాథరెడ్డిలు ఇప్పటికే నామినేషన్లు దాఖలు చేయగా బుధవారం అసెంబ్లీలో ఎన్నికల రిటర్నింగ్ అధికారైన సంయకనత కార్యదర్శి యం విజయరాజు వద్ద మరోక సెట్ వంతున పై తెలిపిన ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పి వి సుబ్బారెడ్డి ఉప కార్యదర్శి వనితా రాణి తదితరులు పాల్గొన్నారు.

## రాజధాని ఫైల్స్‌పై హైకోర్టులో వైఎస్సార్సీ పిటిషన్

**విజయవాడ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త ప్రతినిధి :** రాజధాని ఫైల్స్ సినిమా విడుదలను నిలువరించాలంటూ వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. మధ్యంతర ఉత్తర్వులిచ్చే విషయమై నిర్ణయాన్ని వాయిదా వేసింది. న్యాయమూరినత జస్టిస్ ఎన్ జయసూర్య ఈ మేరకు ఉత్తర్వులు జారీచేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చేందుకు ఈ సినిమా తీశారని, సెన్సార్ బోర్డు జారీ చేసిన ధ్రువపత్రాన్ని రద్దు చేయాలని అప్పిరెడినడ కోరారు. పిటిషనర్ తరపు న్యాయవాది వీఆర్ఎస్ ప్రశాంత్ వాదనలు వినిపించారు. చిత్రంలోని పాత్రలు ముఖ్యమంత్రి జగన్, ఎమ్మెల్యే కొడాలి నాని, తదితరులను పోలి ఉన్నాయన్నారు. వైకాపాను చులకన చేయాలనే ఉద్దేశంతో ఈ చిత్రాన్ని నిర్మించారని ఆరోపించారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని దీన్ని నిర్మించారన్నారు. ఈనెల 15న విడుదల కాబోతుందని. ప్రదర్శనను నిలువరిస్తూ మధ్యంతర ఉత్తర్వులివ్వాలని కోరారు. చిత్ర నిర్మాతల తరపున సీనియర్ న్యాయవాది ఉన్నం మురళీధరరావు వాదనలు వినిపించారు. చిత్రాన్ని పరిశీలించిన కమిటీ కొన్ని సన్నివేశాల తొలగింపునకు సూచించగా తాము రివిజన్ కమిటీని ఆశ్రయించా మన్నారు. ఆ కమిటీ సూచించిన మేరకు కొన్ని సన్నివేశాలను తొలగించామని తెలిపారు. గతేడాది డిసెంబర్లో సెన్సార్ సర్టిఫికెట్ జారీ చేసేనత వైకాపా ఇప్పుడు పిటిషన్ ధాఖలు చేయడంపై అభ్యంతరం తెలిపారు. వ్యూహం సినిమాలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ సోనియాగాంధీ రోశయ్య తదితర నేతల ప్రతిష్ట దెబ్బతినేలా సన్నివేశాలున్నాయని సీబీఎఫ్‌సీ పేర్కొందన్నారు.

రాజధాని ఫైల్స్ సినిమాలో ఎవరి ప్రతిష్టను దెబ్బతీసేలా. కించపరిచేలా సన్నివేశాలు లేవన్నారు. చిత్ర విడుదలపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాల్సిన అవసరం లేదని వివరించారు. కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వశాఖ తరపున న్యాయవాది జూపూడి యజ్ఞదత్ వాదనలు వినిపిస్తూ. నిబంధనల మేరకు ధ్రువపత్రం జారీ చేశారని. 13 సన్నివేశాలను తొలగించారని తెలిపారు.

## ప్రజాచైతన్యానికి అక్షరమే ఆయుధం - 'అక్షరాస్త్రం' ఆవిష్కరణలో చంద్రబాబు



పుస్తకాన్ని ఆవిష్కరించిన చంద్రబాబు, చిత్రంలో యనమల తదితరులు

**అమరావతి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజాచైతన్యానికి అక్షరమే ఆయుధంగా నిలవాలని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. ప్రజాసమస్యలను వ్యాసాల రూపంలో వెలుగులోకి తీసుకొస్తూ సీనియర్ జర్నలిస్టు నీరుకొండ ప్రసాద్ రాసిన 'అక్షరాస్త్ర' పుస్తకాన్ని బుధవారం ఉండవల్లిలోని తన నివాసంలో చంద్రబాబు ఆవిష్కరించారు.. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, దేశచరిత్రలో ఎక్కడా లేనివిధంగా ఏపిలోమీడియాపై ఆంక్షలు విధిస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తున్న మీడియా సంస్థలు, జర్నలిస్టులపై అక్రమ కేసులతో వేధిస్తున్నారని అన్నారు.. నీరుకొండ ప్రసాద్ రాసిన అక్షరాస్త్రం పుస్తకం ప్రజలను ఆలోచింపజేసేలా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ప్రతిపక్షనేత యనమల రామకృష్ణుడు, టిడిపి జాతీయ అధికార ప్రతినిది గురజాల మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## వైవి నోట జగన్‌రెడ్డి మాట

### - బినామీ ఆస్తులు కాపాడుకోవటానికి

## హైదరాబాద్ పాట

### -టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు


**అమరావతి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖల్లో జగన్‌రెడ్డి కుటుంబం రూ.40వేల కోట్ల విలువైన బినామీ ఆస్తుల్ని కూడగట్టుకున్నారని, అందుకే ఇప్పటి వరకు విశాఖే రాజధాని అన్నారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.. రాష్ట్ర ప్రజలు, కోర్టులు చట్టవ్యతిరేక చర్యలకు బ్రేక్ వేశాయన్నారు. ఇపుడు హైదరాబాద్‌లో జగన్‌రెడ్డి, వైవి సుబ్బారెడ్డి ముఠాకు చెందిన వేల కోట్ల బినామీ ఆస్తుల కోసం మళ్లీ హైదరాబాద్ రాజధాని అంటూ కొత్తనాటానికి తెరతీశారన్నారు.. గతంలో అమరావతికి 30వేల ఎకరాలుండాలని అన్నారని, ఇక్కడే ఇల్లు కట్టుకున్నానని చెప్పారని పేర్కొన్నారు.. అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతానని ప్రజల్ని నమ్మించారన్నారు.. అధికారంలోకి వచ్చాక అమరావతిని నాశనం చేశారని అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. యువతకు ఉద్యోగ, ఉపాధిని దూరం చేశారని పేర్కొన్నారు. రైతుల త్యాగాన్ని హేళన చేశారని అన్నారు.. బూటుకాళ్లతో హింసించారన్నారు. కర్నూలు న్యాయ రాజధాని అని చెప్పి కర్నూలుకు వచ్చే హైకోర్టు బెంచి రాకుండా చేశారన్నారు.. మూడు రాజధానుల పేరిట మూడు ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టారనానరు.. రాజధానులని చెప్పి మూడు ప్రాంతాల్లో బినామీ ఆస్తులు పోగేసుకున్నారని విమర్శించారు.. ఇపుడు హైదరాబాద్ పేరుతో నాలుగో ముక్క తెరపైకి తీసుకొచ్చారని, ఉమ్మడి ఆస్తుల్ని ధారాదత్తం చేసిన రోజున ఉమ్మడి రాజధాని అనే విషయం గుర్తులేదా? బినామీ ఆస్తుల్ని కాపాడుకోవటం కోసం ప్రాంతాల మధ్య, ప్రజల మధ్య చిచ్చు రేపటం జగన్‌రెడ్డి అరాచకానికి పరాకాష్ట అని పేర్కొన్నారు. కుట్రలు, కుతంత్రాలతో రాజధాని విధ్వంసం, రైతులు, మహిళల్ని, బిసి, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలను హింసించిన జగన్‌రెడ్డి అరాచకం స్థాయి రాజధాని ఫైల్స్ సినిమాచూస్తే అర్థమవుతుందన్నారు.

రాజధానులపేరుతో డ్రామా తప్ప, ఏ ప్రాంతాన్ని అభివృద్ధి చేయని దుర్మార్గపు సిఎంగా జగన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోయారన్నారు.. మరో 60 రోజుల తర్వాత అధికారంలోకి వస్తామని, అమరావతిని పూర్తిచేస్తామని అన్నారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసి చూపుతామని, రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలుపుతామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## తిరుమల సమాచారం

## భారతీయ కళలకు పునరుజ్జీవం

### - దక్షిణ భారత సంగీత నృత్యోత్సవంలో మాతా రమ్యానందభారతి



**తిరుమల,ఫిబ్రవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన ధర్మప్రచారంలో భాగంగా బారతీయ సంప్రదాయ కళలైన సంగీతం, నృత్యం, వాద్యకళలను ప్రోత్సహించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ఎంతో కృషి చేస్తోందని శక్తిపీఠాధీశ్వరి మాతా రమ్యానంద భారతి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. సాక్షాత్తు సరస్వతిదేవి జన్మించిన వసంతపంచమిరోజు కళల ద్వారా భారతీయ వైభవాన్ని చాటిచెప్పే కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. సరస్వతి అమ్మవారి ద్వారా సంగీతం, నాటరాజు ద్వారా నృత్యం ఆవిర్భవించాయని చెప్పారు. తిరుపతి మహతి ఆడిటోరియంలో టిటిడి ఎస్వీ సంగీత నృత్యకళాశాల ఆధ్వర్యంలో మూడురోజుల దక్షిణ భారత సంగీత నృత్యోత్సవం ప్రారంభమైంది. తొలిరోజు బుధవారం ఉదయం విశిష్ట అతిధిగా హాజరైన మాతా రమ్యానందభారతి అనుగ్రహభాషణం చేస్తూ టిటిడి ఎస్వీ సంగీత నృత్యకళాశాల ఎంతోమంది విద్వాంసులను సమాజానికి అందించిందన్నారు. సమాజంలోని రుగ్మతలను తొలగించి చైతన్యపరచగల శక్తి సంగీత కళకు ఉందని తెలిపారు. సంగీత నృత్యకళలు భారతీయను ప్రతిబింబిస్తాయన్నారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ సంగీతం సాహిత్యకళలతోనే మానవ నాగరికత వికసించిందన్నారు.ఇప్పుడున్న ఉరుకుల పరుగుల జీవితంలో ఒత్తిడి నివారణకు సంగీతం ఎంతగానో దోహదపడుతుందన్నారు. సంగీత నృత్యకళలను నేర్చుకున్న వారికి ఉపాధి అవకాశాలు తగ్గడంతో ఎక్కువ మంది ఈ కళలను నేర్చుకోవడానికి ముందుకు రావడం లేదన్నారు. పురాతనమైన ఈ కళలను ప్రోత్సహించేందుకు, పునరుజ్జీవం చేసేందుకు టిటిడి కోట్ల రూపాయలు ఖర్చుచేస్తూ సంగీత నృత్యకళాశాల, నాదస్వర,డోలు పాఠశాలను నిర్వహిస్తోందని చెప్పారు. ఘంటసాలకే రాగాలు నేర్పిన బాలాంత్రపు రజినీకాంతరావుతోబాటు నేదునూరి కృష్ణమూర్తి, నూకల చినసత్యనారాయణ వంటి ఎందరో మహానుభావులు ఈ కళాశాలలో సేవలందించారని కొనియాడారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, పద్మశ్రీ అవార్డుగ్రహీత ,వయొలిన్ విద్వాంసురాలు కుమారి కన్యాకుమారి, ఎస్వీ వేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, ముఖ్యగణాంకాధికారి శేషశైలేంద్ర, టిటిడి డిఇఒ డాక్టర్ భాస్కర్‌రెడ్డి, ఎస్వీసంగీతనృత్యకళాశాల ప్రిన్సిపాల్ ఉమాముద్దుబాల తదితరులు పాల్గొన్నారు. దక్షిణభారతదేశంలోనలు పలు రాష్ట్రాల నుండి వచ్చిన విద్యార్థులు, విద్యార్థినీ కళాకారులు తమతమ ప్రతిభను ప్రదర్శించారు.

## నడకదారిలో 'కంచె' ప్రతిపాదన కంచికేనా?



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శేషాచలం అటవీప్రాంతంలో కలియుగవైకుంఠం ఏడు కొండలకు ఎంతో పవిత్రంగా...భక్తితో కాలి నడకన వచ్చే భక్తులకు నడకమార్గాల్లో క్రూర మృగాల నుంచి పూర్తి రక్షణ కల్పించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం వ్యూహాత్మకంగా చర్యలు తీసుకుంది. అలిపిరి నడకమార్గంలో సుమారు 8కిలోమీటర్లు దూరం దట్టమైన కొండల మధ్య ఉన్న మార్గం మెట్లదారి కిరువైపులా అటవీప్రాంతమే. మెట్లమార్గానికి రెండువైపులా ఎత్తయిన రక్షణ గోడలు లేక పోవడం, అడవికి ఆనుకునే ఉండటంతో ఎటు వైపు నుండి ఎప్పుడు,ఎక్కడ ఎలా చిరుతలు, ఎలుగుబంట్లు భక్తులపై దాడిచేస్తాయో తెలియని భయం. ఈ నేపథ్యంలో భక్తుల రక్షణకు మెట్లమార్గంలో బలమైన ఇనుప"కంచే" ఏర్పాటుచేయాలనే ప్రతిపాదనలు ఏళ్ళతరబడి భక్తుల నుంచి వస్తున్నా ఆ దిశగా ఇప్పటి వరకు అటు అటవీశాఖఅధికారులు ఇటు టిటిడి అధికారులు కార్యరూపం దాల్చలేదు. గత ఏడాది ఆరేళ్ళచిన్నారి లక్షిత చిరుతపులి దాడిలో దారుణంగా ప్రాణాలు కోల్పోవడంతో అందరి లోనూ ఆందోళనకలిగించే విషయం. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి భక్తుల భద్రతే ధ్యేయంగా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకున్నారు. తిరుమలకొండలు రిజర్వుఫారెస్టు ప్రాంతంలో ఉన్న కాలినడక మార్గాల్లో వన్యప్రాణుల సంచారం యధేచ్ఛగా ఉండేలా చూడటం అటవీశాఖ చట్టంలోని అంశం. అయితే అందుకు భిన్నంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలకొండకు దారులు పూర్తిగా దట్టమైన అడవిని చీల్చి మధ్యలో ఏర్పాటుచేసినవేకావడం విశేషం. ఇప్పుడు అడవుల్లోని చిరుతపులులు, ఎలుగుబంట్లు, ఏనుగులు ఏకంగా ఆహారం, నీటికోసం ఏకంగా జనసంచారం ఉండే నడకమార్గాలు, ఘాట్‌రోడ్లపైకి వచ్చేస్తున్నాయి. భక్తులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఏడుకొండలవాడా గోవిందా...వేంకటరమణా గోవింద అంటూ ఎంతో భక్తితో వేలాదిమెట్లెక్కి దేవునిపై విశ్వాసంతో వస్తున్న 20వేలమంది వరకు భక్తులకు పూర్తిరక్షణ కల్పించేందుకు నడకమార్గాల్లో కంచే గానీ, ఫ్లై ఓవర్ తరహాలో బ్రిడ్జిలు నిర్మాణం అవశ్యమని గుర్తించారు. అయితే ఆ దిశగా చర్యలు ఇప్పటి వరకు అమలుకాలేదు.

## విలేకరిపై వైఎస్సార్సీ ఇసుక మాఫియా దాడి దుర్మార్గం

### - దోపిడీలు చేస్తుంటే ప్రశ్నించకూడదా? : అచ్చెన్నాయుడు

**అమరావతి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** పత్రికా విలేకరిపై వైకాపా నేతల దాడి దుర్మార్గమని వైకాపా నేతల ఇసుకదోపిడీని వెలుగులోకి తెచ్చినందుకే అతనిపై దాడిచేశారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వం ముఠా దోపిడీలు, దుర్మార్గాలు చేస్తుంటే ప్రశ్నించ కూడదా? అంటూ నిలదీశారు.. జగన్‌రెడ్డి పాలనలో విలేకరులపై దాడులు, దౌర్జన్యాలకు తెగబడుతున్నారన్నారు. రాష్ట్రంలోవైకాపా నేతల ఇసుక దోపిడీకి అడ్డు అదుపులేకుండా పోతోందన్నారు. ఎన్జీటీ ఆదేశాలు సైతం లెక్కచేయడంలేదన్నారు.

## న్యాయమూర్తులపై అభ్యంతరకర పోస్టులను తొలగించండి : హైకోర్టు

**విజయవాడ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త ప్రతినిధి :** హైకోర్టు న్యాయమూర్తులు ట్రయల్ కోర్టు న్యాయాధికారిపై యూట్యూబ్‌లో ఉంచిన అభ్యంతరకర పోస్టులను తొలగించాలని గూగుల్ ఎల్ఎల్‌సీని హైకోర్టు ఆదేశించింది. తాము వాటిని తొలగించామని సామాజిక మాధ్యమ సంస్థలు ఫేస్‌బుక్ ఎక్స్ చెప్పిన వివరాలను నమోదు చేసింది. అడ్వకేట్ జనరల్ (ఏజీ) శ్రీరామ్ అభ్యర్థన మేరకు బ్రాడ్‌కాస్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ (టీవీ 5) మహాన్యూస్, మైరా మీడియా సంస్థలను ప్రతివాదులుగా చేర్చి నోటీసులు జారీచేసింది. ప్రతివాదులు మరికొందరికి నోటీసులు అందజేయాల్సి ఉందని, కొంత సమయం ఇవ్వాలని ఏజీ అభ్యర్థించడంతో విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ యు దుర్గాప్రసాదరావు జస్టిస్ ఎం కిరణ్మయిలతో కూడిన ధర్మాసనం మంగళవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. స్కిల్ స్కామ్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడి విషయమై న్యాయస్థానాలు ఉత్త ర్వుల వెల్లడి అనంతరం న్యాయమూర్తులు న్యాయాధికారిని అవమానవపరిచేలా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ ఏజీ శ్రీరామ్ దాఖలు చేసిన క్రిమినల్ కోర్టుధిక్కరణపై హైకోర్టు విచారణ జరుపుతోంది. గతంలో 26 మంది ప్రతివాదులకు నోటీసులిచ్చింది. మంగళవారం జరిగిన విచారణలో ఏజీ వాదనలు వినిపిస్తూ అభ్యంతరకర యూఆర్ఎల్‌లను యూట్యూబ్ తొలగించలేదన్నారు. తాము దాఖలు చేసిన కోర్టుధిక్కరణ కేసును హైకోర్టు విచారణ నిమిత్తం పరిగణనలోకి తీసుకున్నాక సామాజిక మాధ్యమ సంస్థలు వాటంతటవే అభ్యంతరకర పోస్టులను తొలగించాల్సి ఉందన్నారు. గూగుల్ ఎల్ఎల్‌సీ( యూట్యూబ్) తరపున సీనియర్ న్యాయవాది సజన్ పువయ్య స్పందిస్తూ కోర్టు ఆదేశాలు లేదా కేంద్ర ప్రభుత్వం నియమించిన డిజిగ్నేటెడ్ అధికారి ఉత్తర్వులు జారీ చేస్తే తొలగిస్తామన్నారు. కోర్డు ఆదేశిస్తే ఆరు అభ్యంతరకర యూఆర్ఎల్‌లను తొలగించేందుకు సిద్ధమన్నారు. ఇరువైపుల వాదనలు పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం. యూట్యూబ్‌లో ఉన్న అభ్యంతరకర పోస్టులను తొలగించాలని మధ్యంతర ఉత్తర్వులిసూనత విచారణను వాయిదా వేసింది.

**నారా లోకేష్ కేసును ఈ నెల 21కి వాయిదా వేసిన ఏసీబీకోర్టు**

రెడ్‌బుక్ పేరుతో అధికారులను నారాలోకేష్ బెదిరించారంటూ సీఐడీ అధికారులు దాఖలు చేసిన పిటిషన్ విజయవాడ ఏసీబీ కోర్టు విచారించింది. సీఆర్‌పీసీ సెక్షన్ 41ఏ నిబంధనలను ఉల్లంఘించి దర్యాప్తు అధికారులను బెదిరించేలా వ్యాఖ్యలు చేశారనే ఆరోపణతో తెదేపా ప్రధాన కార్యదర్శి లోకేశ్ అరెస్టుకు ఉత్తర్వులివ్వాలంటూ విజయవాడ ఏసీబీ కోర్డులో సీఐడీ వేసిన పిటిషన్‌పై విచారణ ఈ నెల 21కి వాయిదా పడింది.

మంగళవారం జరిగిన విచారణలో లోకేశ్ తరపున న్యాయవాది కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కోరారు. అంగీకరించిన కోర్టు విచారణను వాయిదా వేసింది.

## శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైఎస్సార్సీకి షాక్

### -చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరిన జడ్పిటిసీలు, వైఎస్సార్సీనేతలు

**అమరావతి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైకాపా నేతలు ఆ పార్టీకి గట్టిషాక్ ఇచ్చారు.. వైకాపాకు చెందిన ముగ్గురు జడ్పీటిసీలు, కౌన్సిలర్ సహా పలువురు నేతలు బుధవారం టిడిపిలో చేరారు. ఉండవల్లిలోని నివాసంలో చంద్రబాబు సమక్షంలో శ్రీకాళహస్తి జడ్పీటిసి కె.వెంకటసుబ్బారెడ్డి, ఏర్పేడు జడ్పీటిసీ కె.తిరుమలయ్య, తొట్టెంబేడు జడ్పీటిసి పి.అర్చనాదేవి, శ్రీకాళహస్తి 32వ వార్డు కౌన్సిలర్ వి.హరి నాయుడు, తొట్టెంబేడు మాజీ జడ్పీటిసీ పి.వెంకటాచలం టిడిపిలో చేరారు.. వీరికి చంద్రబాబునాయుడు కండువాలు కప్పి సాదరంగా పాఆర్టీలోకి ఆహ్వానించారు.. ఈసందర్భంగా పార్టీలో చేరిన జడ్పీటిసీలు మాట్లాడుతూ, జడ్పీటిసీలుగా తాము గెలిచామే తప్ప ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేకపోయామన్నారు. స్థానిక సంస్థలను వైకాపా



ప్రభుత్వం నిర్వీర్యంచేసిందన్నారు.. వైకాపాలో తమను బానిసలుగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తిలో అవినీతి తప్ప, అభివృద్ధి జరగటంలేదని వాపోయారు. టిడిపి హయాంలో నియోజకవర్గంలో పెద్దఎత్తు పరిశ్రమల ఏర్పాటు జరిగిందని, తద్వారా వేల సంఖ్యలో ఉద్యోగాలొచ్చాయని గుర్తుచేశారు. శ్రీకాళహస్తి అభివృద్ధి జరగాలంటే మళ్లీ టిడిపినే రావాలని వారు ఆకాంక్షించారు. పార్టీలో చేరిన వారికి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డితోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## జనసేనకు గాజు గ్లాస్ గుర్తు ఇవ్వాలన్న పిటిషన్‌పై విచారణ వాయిదా

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేనకు గాజు(టీ)గ్లాస్ గుర్తు చేయాలన్న పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణ చేపట్టింది. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ జనసేనకు గాజు గ్లాస్ గుర్తును కేటాయించడాన్ని సవాల్ చేస్తూ ఇటీవల ఏపీ హైకోర్టులో రిట్‌పిటిషన్‌ను దాఖలు చేసారు.

జనసేనకు గతంలో ఎన్నికల గుర్తుగా ఉన్న గాజు గ్లాస్‌ను భారత కేంద్ర ఎన్నికల కమిషన్(ఈసీఐ) ఫ్రీ సింబల్‌గా ప్రకటించింది.ఈ గుర్తుపైనే జనసేన 2019లో సార్వత్రిక ఎన్నికల్లో, స్దానిక సంస్దల ఎన్ని కల్లో పోటీ చేసింది.గత ఏడాది జరిగిన తెలంగాణా ఎన్నికల్లోను పోటీ చేసింది.అయితే ఎందుకో ఈసీఐ ఈ గుర్తును ఫ్రీసింబల్‌గా ప్రకటించింది. అలా ప్రకటించిన వెంటనే ఈసీకి తాము గాజుగ్లాసు గుర్తు కేటాయించాలని ముందుగా లేఖ రాసామని పిటిషనర్ రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్దాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ఫిర్యాదులో పేర్కొన్నారు.వాదనను ఈసీఐ ఖండించింది. ఫ్రీ సింబల్‌గా ఉన్న గాజు గ్లాసు కోసం తొలుత జనసేన దరఖాస్తు చేసిందని కోర్టుకు వివరించారు.

## కొనసాగుతున్న భువనేశ్వరి 'నిజం గెలవాలి'

**అమరావతి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి దర్శి, ధర్మవరం, ఉమ్మడి అనంతపురం నియోజకవర్గాల్లో పర్యటించారు. చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలను ఆమె పరామర్శించారు.. ఆయా కుటుంబ సభ్యులను ఓదార్చి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్య కర్తలు మృతిచెందిన ఒక్కొక్క కుటుంబానికి రూ.3లక్షల చెక్కును ఆర్థికసాయంగా భువనేశ్వరి అందించారు. స్థానిక తెదేపా నాయకులు, తెలుగుమహిళలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. కదిరి నియోజకవర్గం, ముష్టిపల్లి గ్రామంలో పార్టీకార్యకర్త బంగి చంద్ర కుటుంబాన్ని పరామర్శించారు. తలపులగ్రామంలో కార్యకర్త చిన్నకొట్ల మహేశ్వర కుటుంబాన్ని భువనేశ్వరి ఓదార్చారు. కాగా బుధవారం కదిరి ఎర్రదొడ్డి ఉమ్మడి అనంతపురం జిల్లా ధర్మవరం, రాప్తాడు, పెనుకొండ నియోజకవర్గాల్లో భువనేశ్వరి 'నిజం గెలవాలి' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయిదు కుటుంబాలను పరామర్శించారు. కదిరి ఎర్రదొడ్డి హరీష్ రెసిడెన్షియల్ విద్యార్థులతో భువనేశ్వరి మాటామంతి జరిపారు. పాఠశాలలో సరస్వతి ఆలయాన్ని సందర్శించి పూజల్లో పాల్గొన్నారు. ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలం సంజీవపురం గ్రామంలో పార్టీ కార్యకర్తలు మూళ్లగురి వెంకటరాముడు, చక్కిరయ్య కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు.



సంజీవపురంలో చక్కిరయ్య కుటుంబానికి 3లక్షల ఆర్థికసాయం చెక్కు అందజేస్తున్న భువనేశ్వరి

## తెలుగు రాష్ట్రాల్లో పలు రైళ్ల రద్దు - ఇంకొన్ని దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పరిధిలో జరుగుతున్న రైల్వే భద్రత పనుల కారణంగా సింహాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులతో పాటు మరికొన్ని రైళ్లను కూడా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. అలాగే ఇంకొన్ని రైలు సర్వీసులను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాల సమాచారం.

**రద్దు చేసిన రైళ్లు :** గుంటూరు నుంచి విశాఖపట్నం వె ళ్లే నెంబర్ 17239 సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 26 నుంచి మార్చి 31 వరకు అలాగే విశాఖపట్నం నుంచి గుంటూరు వెళ్లే న ఎ ంబర్ 17240 సింహాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 27 నుంచి ఏప్రిల్ 01 వరకు రద్దు చేశారు. మచిలీపట్నం నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 17219 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 26 నుంచి మార్చి 31 వరకు విశాఖపట్నం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 17220 ఎక్స్‌ప్రెస్‌ను ఈనెల 27 నుంచి ఏప్రిల్ 01 వరకు, కాకినాడ-విశాఖపట్నం-కాకినాడల మధ్య తిరిగే నెంబర్ 17267/68 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 26 నుంచి మార్చి 31 వరకు రద్దు చేశారు. గుంటూరు నుంచి రాయగాడ వెళ్లే న ఎంబర్ 17243 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 26 నుంచి మార్చి 31 వరకు, రాయగాడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17244 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 27 నుంచి ఏప్రిల్ 01 వరకు రద్దు చేశారు.

**దారిమళ్లించిన రైళ్లు :** ఈ నెల 26 మార్చి 04, 11, 18, 25 తేదీల్లో ప్రతి సోమవారం ఎర్నాకులం నుంచి పాట్నాకు బయల్దేరే నెంబర్ 22643 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 28 మార్చి 01, 06, 08, 13, 15, 20, 22, 27, 29 తేదీల్లో బెంగుళూరు నుంచి గౌహతికు బయల్దేరే నెంబర్ 12509 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను,

ఈ నెల 26, 28, మార్చి 01, 02, 04, 06, 08, 09, 11, 13, 15, 16, 18, 20, 22, 23, 25, 28, 29, 30 తేదీల్లో ముంబై నుంచి భువనేశ్వర్‌కు బయల్దేరే నెంబర్ 11019 కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 26, 28, మార్చి 01, 04, 06, 08, 09, 11, 13, 15, 16, 18, 20, 22, 23, 25, 27, 29, 30 తేదీల్లో విజయవాడ, గుడివాడ, భీమవరం టౌన్, నిడదవోలు స్టేషన్‌ల మీదుగా మళ్లించారు. ధాన్‌బాద్ నుంచి అల్లిప్పీకు బయల్దేరే నెంబర్ 13351 బొకారోస్టీల్ సిటీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 26 నుంచి 31 వరకు, టాటానగర్ నుంచి యశ్వంతపూర్‌కు వెళ్లే నెంబర్ 18111 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 29, మార్చి 07, 14, 21, 28 తేదీల్లో,

టాటానగర్ నుంచి బెంగుళూరుకు వెళ్లే నెంబర్ 12889 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 01, 08, 15, 23, 29 తేదీల్లో, హాఠియ నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 12835 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 27 మార్చి 03, 05, 10, 12, 17, 19, 24, 31 తేదీల్లో జసిధి నుంచి తాంబరం వెళ్లే నెంబర్ 12376 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 28 మార్చి 06, 13, 20, 27 తేదీల్లో హాఠియ నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 18637 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 02, 09, 16, 23, 30 తేదీల్లో హాఠియ నుంచి ఎర్నాకులం వెళ్లే నెంబర్ 22837 ఎసి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 26 మార ఇచ 04, 11, 18, 25 తేదీల్లో నిడదవోలు, భీమవరం టౌన్, గుడివాడ, విజయవాడల మీదుగా మళ్లించామన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో వసంత పంచమి: అక్షరాభ్యాసం గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద సంబరాలు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం వసంత పంచమి సందర్భంగా బాలలకు అక్షరాభ్యాస కార్యక్రమాలను భక్తి శ్రద్దలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రతి ఏడాది



ఇక్కడ అక్షరాభ్యాసంను నిర్వహించటం ఆనవాయితిగా వస్తుంది. ఈ నేపధ్యంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరుతారక శ్రీనివాసులు హాజరయ్యారు. మొదట ఇక్కడ అర్చకులు గురువుకు సంబందించి కలశాన్ని ఏర్పాటు చేసారు. హోమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ బిడ్డలకు జన్మనిచ్చిన తల్లి వడి నుంచి చదువుల తల్లి సరస్వతి ఒడిలోకి పయనించే ప్రయాణంలో భాగమే ఈ అక్షరాభ్యాసం అని అన్నారు. అక్షరాభ్యాసం సవ్యంగా జరిగితే ఆ పిల్లలు భవిష్యత్తు అద్బుతంగా ఉంటుందనేది నమ్మకమన్నారు.

అందుకే కొన్ని సంవత్సరాలుగా దేవాదాయశాఖ ఆధికారికంగా అక్షరాభ్యాసాన్ని నిర్వహించుటకు ఆదేశించారన్నారు.ఈ నేపధ్యంలో దేవస్థానం వసంత పంచమి సందర్భంగా సర్వస్వతి దేవి పూజలను చదువుల గురువు గురుదక్షిణామూర్తి ఆలయం వద్దనే నిర్వహించటం జరుగుతుందన్నారు.ఈ అక్షరాభ్యాసానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది తరలి వచ్చారు.ఈ సందర్భంగా ' చిన్నారుల చేత ఓం నమశ్శివాయ, సిద్దాయనమ:' అనే అక్షరాలను దిద్దించారు.తల్లి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి సన్నిధిలో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి తల్లి 'జ్ఞానాన్ని' ప్రసాదించాలని ప్రార్ధించామన్నారు.ఈ కార్యక్రమాలకు ఆలయ ఎఇఓ లు ధనపాల్, సతీష్‌మాలిక్, డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు సుదర్శనం నాయుడు, హరియాదవ్ ధర్మకర్తల మండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు పాల్గొన్నారు.వేదపండితులు మారుతీశర్మ వేదమంత్రాలను పఠిస్తూ సరస్వతి దేవి ప్రాధాన్యతను వివరించారు.



ఆలయం తరపున శంకుస్థాపనలు చేస్తున్న ఎమ్మెల్యే, చైర్మన్

# పురాతన ఆలయాలకు రూ.5కోట్లతో మండపాలు

## శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో పురాతన ఆలయాలు,మండపాలకు మహర్ధశ కల్పిస్తున్నారు.రెండేళ్ళలో ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు ప్రణాళికా బద్దంగా అభివృద్ధికి చర్చలు తీసుకుంటున్నారు.ఈ నేపధ్యంలో బుధవారం రూ.5కోట్లతో ఆలయం, మండపం,షాపింగ్ కాంప్లెక్సులకు శిలాఫలకాలను వేసారు. రెండేళ్ళలో ఆయన 36 పురాతన ఆలయాలకు మహర్ధశ కల్పించుటకు స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ద్వారా అమలుకు చర్యలు తీసుకున్నారు.బుధవారం నాటి కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా హాజరైన శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాలు నియోజకవర్గాన్ని తిరుగులేని నాయకులుగా పరిపాలించిన ఓ కుటుంబం పవిత్రమైన దేవాలయాల అభివృద్ధిని పట్టించుకోక పోగా తాము భక్తి బావంతో అభివృద్ధికి ఎపెద్ద పీట వేసామని వివరించారు.

**ప్రశంసించాల్సిన వారు విమర్శించటం బాధాకరం: చైర్మెన్**

శ్రీకాళహస్తీశ్వరాలయం తరఫున రెండేళ్ళలో తాను 36 పురాతన దేవాలయాలకు మహర్ధశ కల్పించి వాటికి మళ్ళీ ప్రాణ ప్రతిష్ట కల్పిస్తే ప్రసంశించాల్సిన వారు విమర్శించటం బాధాకరమని బుధవారం పలు సభల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేసారు.సభలకు ఆయన అధ్యక్షత వహించారు.స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సహాకారంతో ఆలయాధికారులు పరిపాలనలో దూసుకు పోతున్నారన్నారు. అభివృద్ధికి సంబంధించి ఏ పని చెప్పినా వెంటనే అంచనాలు రూపొందించి అమలు చేస్తున్నామని వివరించారు. 36 పురాతన ఆలయాలకు మహర్ధశ కల్పించామన్నారు.మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి స్వగ్రామమైన ఊరందూరు గ్రామంలో నీలకంఠేశ్వరస్వామి ఆలయాన్ని బాగు చేసి కుంభాభిషేకం చేయటానికి మూహూర్తం ఖరారు చేస్తున్నామన్నారు.అయితే బొజ్జల కుటుంబం కంటికి కనిపిస్తున్న అభివృద్ధిని చూసి దేవాలయాల అభివృద్ధికి సహాకరించాలన్నారు.

**వారు నిర్లక్ష్యం చేసారు!మేము బాగు చేస్తున్నాము: ఎంఎల్‌ఏ**

అనుబంధ ఆలయాలను అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేని ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకులు విమర్శలుగుప్పించటం శోచనీయం అని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ వారికి కొత్త మేడలు కావాలి దేవుళ్ళుకు మాత్రం మంచి ఆలయాలు అవరసం లేదా? అని ప్రశ్నించారు.బుధవారం పట్టణంలోని ఏడుగంగమ్మల ఆలయ ఆధునీకరణను రూ.38లక్షలతో పునర్నిర్మాణం పనులు చేపట్టామన్నారు. అలాగే కుమారస్వామి ఆలయ ఆధునీకరణ,మహామండపం నిర్మాణానికి రూ.2.9కోట్లతో, అలాగే ద్రౌపదీసమేత ధర్మరాజుల స్వామి ఆలయ ప్రాంగణంలో రూ.70లక్షలతో షాపింగ్ కాంప్లెక్సునిర్మాణానికి భూమి పూజలు జరిపినట్లు వివరించారు.శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు సమర్థవంతంగా పని చేసారన్నారు. ఆధ్యాత్మిక భావాలున్న శ్రీనివాసులు హయాంలో జరిగినన్ని జీర్ణోద్ధారణలు ప్రతిష్టాత్మకమన్నారు.మంత్రి పదవులు అనుభవించికూడా ఈ నియోజకవర్గ నాయకుడు దేవుళ్ళ గురించి పట్టించుకోలేదని కానీ తాము భక్తిశ్రద్దలతో తమకు దేవుడు అవకాశం కల్పించినందుకు సేవలందించామన్నారు.ఈ సమావేశాల్లో చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,సభ్యులు బుల్లెట్ శ్యాం,మున్నారాయల్, రమాప్రభ, కొండూరుసునీత, లక్ష్మీ, పసల సుమతి,పట్టణ పార్టీ అధ్యక్షుడు పగడాల రాజు, ఇఇ నూకారత్నం, డిఇఇ శ్రీనివాసులురెడ్డి,వేదపండితులు అర్ధగిరి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నవ్వులరాజు రాజబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** ప్రముఖ హాస్య నటుడు నవ్వుల రారాజు రాజబాబు 41వ వర్ధంతిని పురస్కరించుకుని గోదావరి గట్టున ఉన్న రాజబాబు విగ్రహానికి పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజబాబు తమ్ముడు బాబి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ 1936 అక్టోబరు 20న రాజబాబు ఉమా మహేశ్వరరావు, రవణమ్మ దంపతులకు మొదటి సంతానంగా నరసాపురంలో జన్మించారని, నటుడిగా 750 చిత్రాల్లో నటించి ఎంతో పేరు ప్రఖ్యాతలు పొందారన్నారు. ప్రజల మనస్సుల్లో హాస్య నటుడిగా చిరస్థాయిగా నిలిచిపోయిన రాజబాబు 1983 ఫిబ్రవరి 14న దివంగతులయ్యారని పేర్కొన్నారు. భౌతికంగా మననుంచి దూరమై 41 సంవత్సరాలైనా సినిమా అనే పదం ఉన్నవంత వరకు ఆయన ఎప్పటికీ చిరంజీవేనని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాబు స్టూడియో అధినేత మునిని వెంకటేశ్వరరావు (బాబులు), రాజబాబు మేనల్లుడు బిఎస్ఎన్ఎల్ వాసు, పట్నాయక్, కట్టా చంద్రరావు, కాశీ లక్ష్మీ నారాయణ (బాబి), గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాపులకు అన్నిపార్టీలు సీట్లు కేటాయించాలి

## -ఓటు బ్యాంకుగా మార్చుకునే పద్ధతి మారాలి

### - అఖిల భారత కాపు జాగృతి జిల్లా అధ్యక్షురాలు కమ్మెల రజనీ శ్రీనివాసరావు

**తెనాలి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన కాపులకు రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని అఖిల భారత కాపు జాగృతి జిల్లా అధ్యక్షురాలు కమ్మెల రజనీ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం తెనాలిలో ఆమె మీడియాతో మాట్లాడారు.. రాష్ట్ర వ్యాప్తంగా కాపులపై దాడులు, అక్రమ కేసులు బనాయించటం తగదన్నారు. కాపులను ఓటు బ్యాంకుగా గత ప్రభుత్వాలు వాడుకున్నాయని, ఇక నుంచి అయినా ఆ పద్ధతి మారాలని అన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఏ కాపు బిడ్డకు కష్టం వచ్చినా కాపు జాగృతి అండగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ వర్గాలను కలుపుకుని వారికి తోడుగా ఉంటామన్నారు.. రాజ్యాధికారం దిశగా కాపులు ముందుకు సాగాలని రజనీ శ్రీనివాసరావు అన్నారు. ఈనెల 16న విజయవాడలో జరిగే కాపు ప్రతినిధుల సభకు జిల్లా నుంచి అత్యధిక సంఖ్యలో హాజరై సభను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో పిరాటి శ్రీలక్ష్మి, చందు కనకమహాలక్ష్మి, ఇక్కుర్తి నీలిమ, దాసరి సరోజ, కమ్మెల నాగదివ్య తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న రజనీ శ్రీనివాసరావు తదితరులు

# ఓటర్ల తుదిజాబితాలో తప్పులున్నాయి

## - రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి లేఖలు

## - శాసన మండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ వెల్లడి



**అమరావతి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** ఓటర్ల తుది జాబితాలో అవకతవకలు జరిగాయంటూ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి 10లేఖలు రాసినట్టు శాసన మండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ తెలిపారు. ఈమేరకు లేఖలను విడుదల చేశారు. జనవరి 22న ఓటర్ల తుదిజాబితా ప్రకటించిన తర్వాత ఫామ్-6,7, 8బై8ఏ లకు సంబంధించి అనేక ఫిర్యాదులు చేయటం జరిగిందన్నారు.. ఆ ఫిర్యాదుల తాలుకూ ఎటువంటి సమాచారం ఎన్నికల సంఘం వెబ్‌పోర్టల్‌లో కన్పించటం లేదన్నారు. పేరు సరిదిద్దటం, ఓట్ల తొలగింపు, చేర్పులు లాంటి ఫిర్యాదులకు సంబంధించిన వివరాలు అప్‌డేట్ చేసేలా సంబంధిత నియోజకవర్గాల ఎన్నికల అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. రాజానగరం అసెంబ్లీ ఓటర్ల లిస్టులోని డబుల్, ట్రిబుల్ ఎంట్రీలను తొలగించాలని, అక్కడి ఈఆర్ఓ, ఏఈఆర్ఓలను ఆదేశించాలని కోరారు. గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గంలో 2,287 మరణించిన వారి ఓట్లు 3,318 డబుల్ ఓటల్లు తొలగించలేదని తెలిపారు.. గన్నవరం టిడిపి ఇన్‌చార్జి యార్లగడ్డ వెంకట్రావు ఆ ఓట్లు తొలగించాలని కృష్ణా జిల్లా కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేశారని, కానీ నేటికీ వాటిని తొలగించలేదన్నారు. ఈ ఓట్లను తొలగించేందుకు జిల్లా కలెక్టర్‌కు, జిల్లా ఎనినకల సంఘం అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. చిలకలూరిపేట అసెంబ్లీలోని 134,143 పోలింగ్ స్టేషన్లలో 97 మంది చనిపోయినవారి ఓట్లు ఇప్పటికీ తొలగించలేదన్నారు.. నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గంలోని పోలింగ్ స్టేషన్ 32లో 39 మంది చనిపోయిన వారి ఓట్లు, రెండు డబుల్ ఎంట్రీలను తొలగించలేదని పేర్కొన్నారు. చిత్తూరుజిల్లా చంద్రగిరి అసెంబ్లీలోని వివిధ పోలింగ్ స్టేషన్లలో వివిధ కారణాలతో 68 ఓట్లు తప్పుగా నమోదు చేయబడ్డాయని తెలిపారు. శృంగవరపుకోట, గంగాధర నెల్లూరు, పలమనేరు, విజయవాడ తూర్పు, విజయనగరం, రాయదుర్గం, సింగనమల అసెంబ్లీ నియోజకవర్గాల్లో చోటుచేసుకున్న అవకతవకలను లేఖల్లో ప్రస్తావించినట్టు షరీఫ్ తెలిపారు.



# అడ్డూ అదుపులేని వైఎస్సార్సీ నేతల ఇసుక దోపిడీ

### - మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు

**అమరావతి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడ్డి పాలనలోవిలేకరులపైదాడులు నిత్యకృత్యమయ్యాయని, విలేకరిపై వైకాపా నేతల దాడి దుర్మార్గం అని టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు, మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు పేర్కొన్నారు. అక్రమ ఇసుక తవ్వకాలను ఫొటోలు తీస్తుంటే దాడులు చేస్తారా? అని ప్రశిననంచారు..ఎన్జీటీ ఆదేశాలు సైతం లెక్కచేయకుండా వైకాపా నేతలు ఇసుక మాఫియాను నడుపుతున్నారని ధ్వజమెతానతరు.. కానీ కలెక్టర్లు మాత్రం అక్రమ మైనింగ్ జరగటంర లేదని ఎన్జీటీకి నివేదిక ఇచ్చేందుకు సిద్ధపడటం సిగ్గుచేటన్నారు. ఎపిలో ఇసుక అక్రమ మైనింగ్ జరుగుతుందని హైకోర్టుకు కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాక నివేదిక ఇవ్వటం వాస్తవం కాదా? అని అన్నారు. దీనికి సిఎం ఏం సమాధానం చెబుతారు? అని ప్రశ్నించారు.. వైకాపా నేతల కనుసన్నల్లోనే రాష్ట్రంలో 500 కి పైగా రీచ్‌ల్లో అక్రమ ఇసుక రవాణా జరుగుతోందన్నారు. 5ఏళ్లలో పేదల పొట్టకొట్టి 50 కోట్ల టన్నులు తవ్వేశారని, జగన్‌రెడ్డి ఇసుక దోపిడీకి 130 మంది భవన నిర్మాణకార్మికులు బలయ్యారని అన్నారు. అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి 48 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఇసుక మాఫియాను ప్రశ్నించిన దళిత యువకుడు వరప్రసాద్‌కు శిరోముండనం చేయటం వాస్తవం కాదా? అని అన్నారు. ఇవన్నీ కలెక్టర్లకు కన్పించటం లేదా అని ఆనంద్‌బాబు ప్రశ్నించారు.. ఇసుకలో దోచుకున్న డబ్బుతో ఎన్నికల్లో గెలవాలని జగన్‌రెడ్డికుట్రలు చేస్తున్నారన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే వైకాపా నేతలు బొక్కిన ఇసుకనంతా కక్కిస్తామన్నారు. సదరు విలేకరిపై దాడిచేసినవారిని పోలీసులు వెంటనే అరెస్టు చేయలన్నారు.

# కేంద్ర మంత్రి గడ్కరితో తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి భేటీ

## తిరుపతిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు



**తిరుపతి సిటీ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** నేడు ఢిల్లీలో తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరితో భేటి అయ్యారు. ఈ సందర్భంగా మొదటగా చెన్నై నుండి అరక్కోణం, పుత్తూరు మీదుగా రహదారి విస్తరణ గురించి విన్నవించిన వెంటనే స్పందించి మంజూరు చేసినందుకు ఆయనకి ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే గత కొద్ది రోజులుగా పెండింగులో ఉన్న తిరుపతి ఇంట్రా మోడల్ బస్ స్టేషన్ పనులను మొదలెట్టే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. నాయుడుపేట సమీపంలో విన్నమల గ్రామం మీదుగా 4 లైన్ల జాతీయ రహదారి 5 వెళ్తుందని ప్రస్తుతం ఇది 6 లైన్ల జాతీయ రహదారిగా అభివృద్ధి చేయబోతున్నారని కిమీ 57 ర్యాంపు 1 వద్ద పరిసర గ్రామాల ప్రజలు జాతీయ రహదారికి ఇరువైపులా రాకపోకలు సాగిస్తున్నారని ఇందులో వంద మందికి పైగా విద్యార్థులు పాఠశాల, హైస్కూల్, జూనియర్ కళాశాలలకు ప్రయాణిస్తున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ సచివాలయం, ఆరోగ్య క్లినిక్, రేషన్ దుకాణం, దేవాలయాలు, ప్రైవేట్ కంపెనీలు వంటి వివిధ గమ్యస్థానాలకు చేరుకోవడానికి జాతీయ రహదారిని సుమారు రెండు వేల మంది ప్రతి నిత్యం దాటుతున్నారని ప్రతి సంవత్సరం అనేక మంది విద్యార్థులు, గ్రామస్తులు రోడ్డుప్రమాదాలలో తమ ప్రాణాలను కోల్పోతున్నారని, రహదారిపై ప్రమాదాల కారణంగా గాయపడ్డ వారు కూడా గణనీయంగా ఉన్నారని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం నాలుగు లైన్ల జాతీయ రహదారిని 6 లైన్ల జాతీయ రహదారిగా అభివృద్ధి పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రమాదాల తీవ్రత మరింత పెరుగుతుందనే ఆందోళన సర్వత్రా నెలకొందని అందువలన ర్యాంప్ 1 వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేసేందుకు వీలైనంత త్వరగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని అభ్యర్థించారు.

# నేడు విజయవాడలో 'విధ్వంసం' పుస్తకావిష్కరణ

**అమరావతి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో జరిగిన విధ్వంసంపై రూ పొందించిన 'విధ్వంసం' పుస్తకా విష్కరణ ఈనెల 15న విజయవాడలో జరుగుతుందని నిర్వాహకులు తెలి పారు.. సాయంత్రం 7 గంటలకు ఎ1 కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే ఈ కార్యక్రమంలో టిడిపి జాతీయ అధ్య క్షుడు చంద్రబాబు నాయుడు పుస్తకా విష్కణ చేస్తారని, తొలి ప్రతి గ్రహీతగా జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ పాల్గొంటారని తెలిపారు..మొత్తం 185 అంశాలతో పుస్తకాన్ని రూపొందించినట్టు పుస్తక రచయిత, సీనియర్ జర్నలిస్టు ఆలపాటి సురేష్ కుమార్ తెలిపారు.

# కోనసీమకే కీర్తికిరీటం కానున్న బస్ కాంప్లెక్స్

## - శంకుస్థాపన చేసిన మంత్రి విశ్వరూప్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** నూతనంగా ఏర్పడిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురంలో కోనసీమకే కీర్తి కిరీటమై జిల్లా ప్రతిష్టను ఇనుమడింపజేసేలా నూతన బస్ కాంప్లెక్స్ టెర్మినల్ను విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ మాదిరిగా అత్యాధునిక వసతులతో నిర్మించనున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణంలో సుమారు రూ.45 కోట్ల అంచనా వ్యయంతో ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో నిర్మించనున్న అత్యాధునిక స్టేషన్ బస్సు కాంప్లెక్స్ టెర్మినలకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, ఏపిఎస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ ద్వారకా తిరుమలరావు, జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.గోపీనాథ్ రెడ్డిలు శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ జిల్లా స్థాయికి తగిన రీతిలో ప్రజానీకం ప్రయాణానికి సౌకర్యవంతంగా ఉండేందుకై అన్ని రకాల మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు తెలిపారు. ఈ అత్యాధునిక బస్‌స్టేషన్ టెర్మినల్ నిర్మాణం కొరకు తొలి దశలో రూ.5కోట్ల నిధులు రాష్ట్ర రవాణా శాఖ ద్వారా కేటాయించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఉన్న కాంప్లెక్స్ భవనాన్ని తొలగించి దాని స్థానే అత్యాధునిక బస్ స్టేషన్ కాంప్లెక్స్ టెర్మినలను 24ప్లాట్ ఫారాలతో పాటుగా మూడు అంతస్తులు ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో టెండర్లు పిలిచి కమర్షియల్ కాంప్లెక్స్ బ్లాకులు నిర్మించడం జరుగుతుందన్నారు. గ్రౌండ్ ఫ్లోర్ బస్ కాంప్లెక్స్ టెర్మినల్ 9 నెలల కాలంలో పూర్తి చేసి అందుబాటులో తేవడం జరుగుతుందన్నారు. మూడు అంతస్తులను ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో ప్లానింగ్‌తో నిర్మించి కమర్షియల్‌గా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఏపీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా ఒకటి రెండు మూడు అంతస్తులను ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో టెండర్లు పిలిచి కమర్షియల్ బ్లాకులను నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు ఇళ్ళ వెంకటేశ్వరరావు, బొమ్మి ఇజ్రాయిల్, ఆర్టీసీ రీజనల్ మేనేజర్ ఆర్‌వి నాగేశ్వరరావు, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ దంగేటి డోలా మణి రుద్ర, పురపాలక సంఘ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, పట్టణ అధ్యక్షులు సంసాని నాని, ఎంపిపి కుడుపూడి భాగ్యలక్ష్మి, జడ్పిటిసి పందిరి శ్రీహరి రామ్‌గోపాల్, వక్ఫ్‌బోర్డ్ షేక్ అబ్దుల్ ఖాదర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాచలంలో గొంతుకోసి ఇద్దరి హత్య

## పెట్రోల్‌పోసి మృతదేహాలు దహనం.. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి




మృతులు జయమ్మ, రాజేశ్వరి

**వెంకటాచలం (నెల్లూరు) పిబ్రవరి 14 ప్రభాతవార్త** సమాజంలో రోజురోజుకు నేర స్వభావం పెరిగిపోతుంది.అందరూ మనవారే అనుకునే రోజులు పోయి ఎవరిని నమ్మాలో,నమ్మకూడదో తెలియని రోజులువాచ్చాయి.గతంతో ఇంటికి తలుపులు గట్టిగా ఉంటే దొంగల నుండి హంతకుల నుండి ప్రాణాలు కాపాడుకోవచ్చుని బావించే రోజులు.అయితే మన చుట్టూ ఉండే ఎవరైనా మన ప్రాణాలు,మానాలు,తీసే రోజులు దాపురించాయి.వెంకటాచలం మండల పరిదిలోని చెముడుగుంట పంచాయతీలోని పవన్‌కాలనీలో జంట హత్యలు చోటుచేసుకున్నాయి.పవన్‌కాలనీకి చెందిన మేకల జయమ్మ (70) గంగవరపు రాజేశ్వరి (65) పవన్‌కాలనీలో నివాసం ఉన్నారు.బుజబుజ నెల్లూరు పెట్రోల్ బంకు ఎదురుగా మండల పరిదిలోని కందలపాడు గ్రామానికి చెందిన కపిర గిరీష్ అనే వ్యక్తి గత కోంత కాలంగా కురగాయలు దుకాణం నిర్వహిస్తున్నాడు.ప్రతి రోజు ఇద్దరు వృద్దులు జయమ్మ,రాజేశ్వరి గిరీష్ వద్ద కూరగాయలు కోనుగోలు చేసి తీసుకుని వెళ్లేవారు.సోమవారం సాయంత్రం కూరగాయలు కోసం అదే దుకాణానికి జంటగా వెళ్లారు.అయితే పొద్దుపోయినా ఇద్దరు ఇంటికి రాలేదు.దీంతో కుటుంబ సభ్యులు చుట్టు ప్రక్కల గాలించిన అచూకి లభ్యం కాలేదు. దీంతో కుటుంబ సభ్యులు వెంకటాచలం పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేశారు.వెంకటాచలం సిఐ అంకమ్మరావు,శిబ్బందితో కలిసి కూరగాయలు దుకాణం వద్ద పరిశీలించగా అంగడికి తాళం వేయడంతో కపిర గిరీష్‌కు పోన్ చేయగా స్విచ్‌అప్‌రావడంతో గిరీష్ మీద అనుమానం వచ్చింది.దీంతో కూరగాయలు అంగడి తాళం పగల కొట్టగా పరిశీలించగా లోపల వెనుక గదిలో రక్తపు మరకలు,జయమ్మ,కళ్లజోడును పోలీసులు గుర్తించారు.వెంటనే జరిగిన సంఘటనపై జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి దృష్టికీ తీసుకోని వెళ్లడంతో నాలుగు ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు చేసి కేసు దర్యాప్తును వేగవతం చేశారు.సిసి,టీవి ఆదారంగా దర్యాప్తు చేయగా కూరగాయలు గదిలో ఇద్దరు వృద్దులను హత్య చేసి వాళ్ళ వద్ద ఉన్న బంగారం తీసుకోని మృత దేహాలను అటోల్లో తీసుకోని వెళ్లుతున్నట్లు సిసి,టివి ఆదారంగా దర్యాప్తు చేశారు.అటోను ముత్తుకూరు సమీపంలోని వల్లూరు వద్ద గుర్తించారు.అటోను పరిశీలించగా అటోలో రక్తపు మరకలు ఉండడంతో హత్య జరిగినట్లు పోలీసులు నిర్దారించుకున్నారు.దీంతో గిరిష్ కోసం పోలీసులు విచారణ చేపట్టగా విజయవాడలో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు అతనిని అదుపులోకి తీసుకోని విచారించగా హత్యకు గల కారణాలు వివరించారు గిరిష్‌కు పోలీసులు వెంట పెట్టుకోని దోంతాలి సమీపంలో అటవీ ప్రాంతములో మృతదేహలను కాల్చిన ప్రదేశంకు చేరుకోని హత్యకుకారణాలు రాబట్టేరు.దీంతో తహశీల్దార్ నెల్లూరు ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు పర్యవేక్షణలో శవ పంచనామ నిర్వహించారు.గిరిష్ ఒక్కటే హత్య చేశాడ,,ఇంక ఎవరైనా ఉన్నారా,,అనే విషయాలు పోలీసులు దర్యాప్తులో తేలనుంది.

# జాతీయస్థాయి ఈతల పోటీల్లో 24 పతకాలు సాధించిన జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్లు

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** గోవా పటోర్థా మార్గో స్విమ్మింగ్ పూల్ కంప్లెక్స్‌లో మాస్టర్స్ గేమ్స్ వారు నిర్వహిమంచిన 6వ జాతీయ ఈతల పోటీల్లో ఆంధ్రప్రదేశ్ ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్ అసోసియేషన్ స్విమ్మర్లు 24 పతకాలు సాధించి తమ అప్రతిహత విజయపరంపరను కొనసాగించారు. గోవాలో 12, 13 తేదీల్లో జరిగిన ఈపోటీల్లో పాల్గొన్న జగ్గయ్యపేట స్విమ్మర్లు 11 మంది 2 స్వర్ణ పతకాలు, 11 రజిత పతకాలు, 11 కాంశ పతకాలను సాధించారు. ఆరుగురు మహిళలు, ఐదుగురు పురుషులు మొత్తం 11 మందితో కూడిన జట్టు కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండు రంగారావు-లక్ష్మీ ఆధ్వర్యంలో ఐఎం, ఫ్రీస్టైల్, బ్యాక్ స్ట్రోక్, బ్రెస్ట్‌స్ట్రోక్, బటర్‌ఫ్లైలలో 400, 200, 100, 50 మీటర్ల విభాగాలలో తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించారు. విజేతల వివరాలను కోచ్ పాండురంగారావు బుధవారం తెలిపారు. దిడ్డి పాండు రంగారావు (65+) ఒక బంగారం, రెండు కాంశ్య పతకాలు, పొట్టాబత్తిన లక్ష్మీ (50+) రెండు రజిత పతకాలు, రాయపూడి నీహారిక (30+) రెండు రజితం, ఒక కాంశ్యం, పి రమాదేవి (45+) ఒక బంగారం, ఒక రజితం, ఒక కాంశ్యం, కూరపాటి సరితాదేవి (40+) ఒక రజితం, ఒక కాంశ్యం, ఏనుగుల సీతరావమ్మ (50+) రెండు కాంశ్యం, తుమ్మడపు నాగమణి (40+), తుమ్మడపు నారాయణ (45+) ఒక రజితం, రెండు కాంశ్యం, యండ్రాతి రామారావు (35+) రెండు రజితం, ఒక కాంశ్యం, గంపల సాంబశివరావు (45+) రెండు రజితం, ఒక కాంశ్యం పతకాలు సాధించినట్లు వివరించారు. కాగా కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు, ఒంగోలు డిఎస్‌పి మోటపోతుల కిషోర్‌బాబు, డ్రీమర్స్ స్విమ్మర్ అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్, టీమ్ మేనేజర్ అన్నంనీడి కళ్యాణ్, సీనియర్ జర్నలిస్ట్ యలదండి శ్రీనివాసరావు తదితరులు వీరిని అభినందించారు.






# మూడో టెస్టుకు టీమిండియా రెడీ!

## కొందరిపై వేటు మరికొందరికి చోటు!

**రాజ్‌కోట్:** ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో టీమిండియా మూడో టెస్టుకు సిద్ధం అవుతోంది. పది రోజుల రెస్ట్ తర్వాత గురువారం నుంచి రాజ్‌కోట్‌లో మూడో టెస్టుప్రారంభం అవుతోంది. వైజాగ్ గెలుపు పట్టునే రాజ్‌కోట్‌లోచూపించాలని భారత్ జట్టుచూస్తుంటే ఆతిథ్యజట్టును ఎలాగైనా ఓడించే లక్ష్యంతో ఇంగ్లండ్ జట్టుప్రాక్టీస్‌లో తలమునకలయింది. చివరి మూడు టెస్టులకు కోహ్లీ, అయ్యర్‌లు దూరం కాగా మూడో టెస్టునుంచి రాహుల్ తప్పుకున్నాడు. దాంతో టీమిండియా యువక్రికెటర్లతోనే బరిలోకి దిగుతోంది. రాహుల్‌స్థానంలో దేవ్‌దత్ పడిక్కల్ వచ్చాడు. రోహిత్‌శర్మ ఒక్కడికే 56 టెస్టులు అనుభవం ఉంటే శుభ్‌మన్‌గిల్ 22 టెస్టులు ఆడాడు. ఇతర బ్యాటర్లు ఎవ్వరూ పది మ్యాచ్‌లుకూడా ఆడలేదు. రాజ్‌కోట్‌పిచ్ పూర్తిగా ఫ్లాట్‌గా ఉన్న నేపథ్యంలోపరుగులు ఎక్కువ ఛాన్స్ ఉంది. మూడోరోజునుంచే టర్నింగ్ వస్తుంది. పేసర్లు రివర్స్‌స్వింగ్‌పై ఆధారపడాలి. రోహిత్, జైస్వాల్‌లు ఓపెనర్లుగా బరిలోకి వస్తుంటే గిల్‌మూడోస్థానంలో బ్యాటింగ్‌కు వస్తాడు. నాలుగోస్థానంలో రజత్‌పటీదార్, ఐదోస్థానంలో సర్ఫరాజ్‌ఖాన్‌లు అరంగేట్రంచేస్తారు. ఆరోస్థానంలో యువ వికెట్‌కీపర్ ధృవ్‌జురేల్ ఆరంగేట్రంచేస్తాడు. తొలిరెండు టెస్టుల్లో కెఎస్‌భరత్ విఫలం కావడంతో ఆతనిపై వేటు పడే ఛాన్స్ లేకపోలేదు. ఏడోస్థానంలో రవీంద్రజడేజా, ఎనిమిదోస్థానంలో అశ్విన్ ఆడతారు. స్పెషలిస్టు స్పిన్నర్‌గా కుల్దీప్‌యాదవ్‌ను ఆడిస్తారా అక్షర్‌పటేల్‌ను కొనసాగిస్తారా అన్నదిచూడాలి. ఆకాశ్‌దీప్‌ను ఆడించాలనుకుంటే సిరాజ్ బెంచ్‌కేపరిమితం అవుతాడు. అదేజరిగితే రాజ్‌కోట్ మ్యాచ్‌లో ముగ్గురు ప్లేయర్లు అంతర్జాతీయ టెస్ట్‌క్రికెట్‌లోకి అరంగేట్రంచేయనున్నారు. భారత తుదిజట్టు అంచనాపరంగాచూస్తే రోహిత్‌శర్మ, యశస్విజైస్వాల్, శుభ్‌మన్‌గిల్, కెఎల్‌రాహుల్; రజత్‌పటీదార్, సర్ఫరాజ్‌ఖాన్, అక్షర్‌పటేల్, కెఎస్‌భరత్; ధ్రువ్‌జురెల్, రవీంద్రజడేజా, కుల్దీప్‌యాదవ్, రవిచంద్రన్ అశ్విన్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్ సిరాజ్, ఆకాశ్‌దీప్‌లు ఉంటారని అంచనా.

# ఐపిఎల్ 2024లో అన్ని మ్యాచ్‌లు భారత్‌లోనే!




**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్‌లీగ్ 17వ ఎడిషన్‌కు సంబంధించి తాజా అప్‌డేట్ వెల్లడి అయింది. కొత్తసీజన్‌లో మ్యాచ్‌లన్నీ భారత్‌లోనే జరుగుతాయని సార్వత్రిక ఎన్నికల తేదీలు ఖరారు అయిన వెంటనే షెడ్యూలు విడుదలవుతుందని ఐపిఎల్‌ఛైర్మన్ అరుణ్‌సింగ్ ధుమాల్ వెల్లడించారన్న ప్రచారం తెరపైకి వచ్చింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కొత్త ఐపిఎల్‌సీజన్‌మ్యాచ్‌లన్నీ ఇతర దేశాల్లోనే నిర్వహిస్తారన్న ప్రచారం ఉన్నవేళ లీగ్‌ఛైర్మన్ హామీ ఇచ్చారన్న వార్తలు క్రికెట్ అభిమానులకు ఎంతో సంతోషం కలిగిస్తోంది. భారత్‌లో ఎన్నికలు మార్చినెలాఖరుకానీ ఏప్రిల్ తొలిభాగంలోకానీ ఉంటాయి. ఈమధ్య తేదీలను ఐపిఎల్ 2024 ప్రారంభ తేదీగా ఫ్యాన్స్ అంచనావేస్తున్నారు. దేశంలో ప్రముఖ వార్తాసంస్థక థనంమేరకు ఐపిఎల్‌మార్చి 26న ప్రారంభం అయి మే26న ముగుస్తుందని తెలుస్తోంది. ఓపక్క టెస్టుసిరీస్ జరుగుతున్నా అన్ని ఐపిఎల్‌ఫ్రాంచైజీలు ఇప్పటికే సన్నాహకాలు ప్రారంభించేసాయి. ట్రైనింగ్ క్యాంప్‌లు నిర్వహించి టెస్టుజట్టులో లేని ఆటగాళ్లతోప్రాక్టీస్ సెషన్స్ కొనసాగిస్తున్నారు. హార్ధిక్ పాండానయ, ఇషాన్‌కిషన్‌లాంటి ఐపిఎల్ స్టార్లుప్రాక్టీస్ సెషన్స్‌లో నిమగ్నమయి ఉన్నారు.



# మూడో టెస్టుకు మార్పులు చేర్పులతో ఇంగ్లండ్ టీమ్!

**రాజ్‌కోట్:** మూడో టెస్టుకు టీమిండియా సిద్ధం అవుతుంటే అందుకు పోటీగా ఇంగ్లండ్ జట్టుకూడా మార్పులు చేర్పులతో సిద్ధం అవుతోంది. గడచిన రెండుటెస్టుల్లోను ఒక్కరోజు ముందు మాత్రమే జట్టునుప్రకటించిన ఇంగ్లండ్ ఈసారి కూడా అదే విధంగా వెల్లడించింది. మూడో టెస్టులో ఇంగ్లండ్‌కీలక మార్పులుచేసింది. ఇదనదరు పేసర్లు ఆండర్సన్, మార్క్‌వుడ్‌లు జట్టులోకి వచ్చారు. తొలిరెండుటెస్టుల్లో ఒక్కపేసర్‌తోనే ఇంగ్లండ్ బరిలోకి దిగిన సంగతి తెలిసిందే. ఉప్పల్‌టెస్టులో మార్క్‌వుడ్, వైజాగ్ టెస్టులో ఆండర్సన్‌ను జట్టులోకి తీసుకున్నారు. ఇపుడు మూడో టెస్టులో షోయబ్‌బషీర్‌స్థానంలో మార్క్‌వుడ్ వచ్చాడు. వీసా సమస్యలున్నా యువ స్పిన్నర్ రెహాన్ అహ్మద్ తనస్థానం నిలుపుకున్నాడు. ఇక టామ్ హార్ట్‌లీతోపాటు జోరూట్ స్పిన్ బౌలర్లుగా వస్తున్నారు. రాజ్‌కోట్ టెస్టుతోనే ఇంగ్లండ్ కెప్టెన్ బెన్‌స్టోక్స్‌కు వందవ టెస్టుమ్యాచ్ అవుతోంది. మూడో టెస్టులో విక్టరీ సాధించి దూసుకెళ్లాలని రెండుజట్లు భావిస్తున్నాయి. ఇంగ్లండ్ తుదిజట్టులో జాక్‌క్రాలే, బెన్‌డకెట్, ఓలీపోప్, జోరూట్, జానీ బెయిర్‌స్టో, బెన్‌స్టోక్స్, పెన్‌ఫోక్స్ రెహాన్‌అహ్మద్, టామ్ హార్ట్‌లీ, మార్క్‌వుడ్, జేమ్స్ ఆండర్సన్‌లున్నారు.

# ముగింపుదశకు చేరిన ఐఎల్‌టి20!

## ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించినమూడు జట్లు



**అబూదాబి:** నెలరోజులుగా యుఎఇ వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ లీగ్ టి20 ముగింపుదశకు చేరింది. దుబాయ్‌కేపిటల్స్, అబూదాబి నైట్‌రైడర్స్‌తో జరిగినమ్యాచ్‌తో లీగ్‌దశ ముగిసింది. ఈ టోర్నీలో ఇంకా మూడు మ్యాచ్‌లు మాత్రమే మిగిలాయి. పాయింట్లపట్టికలో తొలి మూడు స్థానాల్లో ఉన్న ముంబయి ఎమిరేట్స్, గల్ఫ్‌జెయింట్స్, దుబాయ్‌కేపిటల్స్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాయి. నాకౌట్ దశలో భాగంగా ముంబయి ఎమిరేట్స్, గల్ఫ్ జెయింట్స్‌తో తలపడుతున్నది. రెండుజట్లమధ్య విజేత నేరుగా ఫైనల్‌కు అర్హత సాధిస్తే ఓడిన జట్టుతో దుబాయ్‌కేపిటల్స్ జట్టు రెండో క్వాలిఫయర్‌మ్యాచ్ ఆడుతుంది. గత ఏడాదే షురూ అయినీ లీగ్‌లో గల్ఫ్‌జెయింట్స్ జట్టు ఫైనల్‌లో డిసర్ట్ వైపర్స్‌ను ఓడించి ట్రోఫీని సాధించింది. ఈసీజన్‌లో డిసర్ట్ వైఫర్స్ ప్లేఆఫ్స్‌కు క్వాలిఫై కాలేదు. ప్రస్తుతం నాలుగుజట్లుకూడా భారత వ్యాపారాలవే. ముంబయి ఎమిరేట్స్ ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీదికాగా గౌతమ్ ఆదానికి చెందిన గల్ఫ్‌జెయింట్స్, ఢిల్లీకేపిటల్స్‌కు చెందిన దుబాయ్ కేపిటల్స్ జట్లు క్వాలిఫై అయ్యాయి. కొద్దిరోజులక్రితమే దక్షిణాఫ్రికా వేదికగా ఎస్ఎ20 ముగిస్తే మరో మూడురోజుల్లో ఐఎల్‌టి20 ముగుస్తుంది. ఆతర్వాత పాక్ వేదికగా ఫిబ్రవరి 17 నుంచి పాకిస్థాన్‌సూపర్‌లీగ్ ఆరంభించాలతి. మార్చి మాసాంతంలో ఐపిఎల్ ప్రారంభం అవుతుంది.

# వన్డేఫార్మాట్ ఆల్‌రౌండర్‌గా మహ్మద్ నబీ నంబర్‌వన్!

## రికార్డులుప్రకటించిన ఐసిసి

**దుబాయి:** అంతర్జాతీయ క్రికెట్‌మండలి ఐసిసి కొత్తగాప్రకటించిన ర్యాంకుల్లో అఫ్ఘనిస్తాన్



స్టార్ ఆటగాడు మహ్మద్‌నబీ రికార్డు సాధించాడు. సుమారు 1739 రోజులపాటు టాప్ ర్యాంక్‌లో ఉన్న షకిబ్ ఆల్ హసన్‌ను అధిగమించి నబీ టాప్‌లోకి వచ్చాడు. వన్డే ఫార్మాట్‌ఆల్‌రౌండర్ల జాబితాలో నబీ నంబవర్‌వన్‌కు వచ్చాడు. శ్రీలంకతో జరిగిన తొలి వన్డేలో నబీ సెంచరీ సాధించాడు. పెద్ద వయసులో అగ్రస్థానం దక్కించుకున్న ఆటగాడిగాను రికార్డుసాధించాడు. ప్రస్తుతం నబీ 39 ఏళ్ల 43రోజుల వయసులో టాప్ ర్యాంక్‌ను సొంతంచేసుకున్నాడు. అంతకుముందు 2015లో తిలకరత్నె దిల్షాన్ 38 ఏళ్ల ఎనిమిదినెలలుపేరిట ఈరికార్డు ఉంది. గతంలో ఆఫ్ఘన్ ప్లేయర్లురషీద్ ఖాన్, ముజీబ్‌రహ్మాన్‌లుకూడా ఐసిసి ర్యాంకుల్లో అగ్రస్థానం సాధించినవారే. బౌలర్ల పరంగా కేశవ్‌మహరాజ్ 716తో ఆగ్రస్థానంలో ఉన్నాడు. భారత్‌తరపున మహ్మద్‌షిరాజ్ 678, జస్‌ప్రీత్‌బుమ్రా 665, నాలుగైదు స్థానాల్లో ఉన్నారు. వన్డే బ్యాటర్ల విబాగంలో పాకిస్థాన్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజామ్ 824 టాప్‌ర్యాంక్‌లో ఉన్నాడు. శుభ్‌మన్‌గిల్ 801, విరాట్‌కోహ్లీ 768, రోహిత్‌శర్మ 746 పాయింట్లతో వరుసగా తర్వాతస్థానాల్లో నిలిచారు. టెస్టు బ్యాటింగ్ ర్యాంకుల్లో భారత్ నుంచి విరాట్‌కోహ్లీ 760మాత్రమే టాప్ టెన్‌లో ఉన్నాడు. ప్రస్తుతం ఏడోర్యాంకులో నిలిచాడు.

బౌలింగ్ జాబితాలో జస్‌ప్రీత్ బుమ్రా 881, అగ్రస్థానంలో ఉంటేఆల్‌రౌం డర్ల పరంగా భారత స్పిన్ ద్వయం రవీం ద్రజడేజా 416, రవిచంద్రన్ అశ్విన్326 పాయిం ట్లతో తొలిరెండు ర్యాంకుల్లో ఉన్నారు.

# రంజీ ఆడితేనే ఐపిఎల్, జాతీయ జట్టులోకి..

## కొత్తనిబంధన తెస్తున్న బిసిసిఐ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** ఐపిఎల్‌లో రాణించి నేరుగా జాతీయ జట్టులోకి యువ క్రికెటర్లు ఎంపికవుతూ దేశవాళీక్రికెట్‌ను పూర్తిగా విస్మరిస్తున్నారన్న వాదనలతో బిసిసిఐ ప్రక్షాళనకు ఉపక్రమించింది. ఇకనుంచి జాతీయ జట్టులోకి రావాలంటే విధిగా దేశవాళీ రంజీ క్రికెట్ ఆడాల్సిందేనన్న నిబంధనను విధించింది. టీమిండియానుంచి పలు కారణాలవల్ల సిరీస్‌లనుంచి తప్పుకుంటున్న ఆటగాళ్లు తిరిగి జాతీయ జట్టులోకి రావాలన్నా విధిగా దేశవాళీ క్రికెట్ ఆడాలని బిసిసిఐ నిర్ణయించింది. ఐపిఎల్‌లో రాణించి జాతీయ జట్టులోచోటు సాధించిన కొందరు యువ ప్లేయర్లు దేశవాళీక్రికెట్‌ను పక్కనపెడుతున్ననేపథ్యంలో బిసిసిఐ ఈమేరకు నిర్ణయం తీసుకుంది. ఐపిఎల్‌తో పేరుతెచ్చుకనిభారత్ జట్టులో చోటు దక్కించుకుని చెలరేగుతున్న క్రికెటర్లు కూడా ఉన్నారు. జస్‌ప్రీత్‌బుమ్రా, హార్ధిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్ వీరంతా ఈ కోవలోకి వసానతరు. ఇటీవలికాలంలో రింకూసింగ్, దేవదత్ పడిక్కల్ వంటి ప్లేయర్లుసైతం ఐపిఎల్‌నుంచి జాతీయ జట్టుకు ఎంపికయ్యారు. ఇకపై రంజీ టోర్నీలు



ఆడితేనే ఐపిఎల్‌లోకి కూడా ఛాన్స్ ఇస్తారన్న నిబంధన కూడా అమలుకువస్తోంది. ఈ కొత్తనిబంధన అమలుకువస్తే విధిగా ఇక క్రికెటర్లు రంజీ టోర్నీలు ఆడి ఆ తర్వాత ఐపిఎల్‌కువెళ్లాల్సి ఉంటుంది. ఐపిఎల్, టీమిండియా తరపున ఆడుతూ ఖాళీ ఉన్నా దేశవాళీ టోర్నీలు ఆడకుండా ఉన్న క్రికెటర్లపై చర్యలకు బిసిసిఐ సిద్ధం అవుతోంది. జాతీయ జట్టులోని ఆటగాళ్లు, గాయాలబారినపడినవారుమినహా ఇతర ప్లేయర్లుకనీసం ఒక సీజన్‌లో మూడు, నాలుగు మ్యాచ్‌లు ఆడాల్న రూల్ తెస్తోంది. ఈ రూల్‌పాటించకపోతే ఐపిఎల్‌లోకూడా ఆడకుండా చర్యలకు బిసిసిఐ సిద్ధం అవుతోంది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14